RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

LGTV

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,224 | పేజీలు -12 | బుధవారం - 09 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

### తాతా మధు వ్యాఖ్యలపై కేసీఆర్ క్షమాపణ చెప్పి

# ఆయనతో రాజీనామా చేయించాలి

## శాసనసభకు, స్పీకర్ స్థానానికి, రాష్ట్ర ప్రజలకు అవమానం

- ఎమ్మెల్సీ తాతా మధుతో కేసీఆర్ రాజీనామా చేయించి, క్షమాపణ చెప్పాలి
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్
- ఎమ్మెల్సీ వ్యాఖ్యలను ఖండించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, భాజపా, మజ్లిస్, సీపీఐ సభ్యులు
- మండలి నుంచి ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలు సస్పెన్షన్



హైదరాబాద్: రెండో రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి. (మంగళవారం, సెప్టెంబర్ 8వ తేదీ) సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో హోరెత్తించారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష బీఆర్ఎస్- ప్రభుత్వ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రధానంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ అంశంపై సభ హోరెత్తిపోయింది. దీనిలో భాగంగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలపై చర్యలకు సభలో తీర్మానం పెట్టారు. మిగతా 2 లో



## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు
- వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ
- పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం
- మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్

### మహిళల ముందు హరీశ్ రావు

## బట్టలు విప్పుతారా?: సీతక్క ఫైర్



- దళిత వర్గానికి చెందిన స్పీకర్ కు గౌరవం ఇవ్వడం లేదన్న సీతక్క
- సభ్యతను తోసింది ఎవరో విజువల్స్ చూస్తే తెలుస్తుందన్న మంత్రి
- మహిళా పోలీసు అధికారులపై బీఆర్ఎస్ నేతలు దుర్భాషలాడిన దృశ్యాలు రికార్డయ్యాయని వెల్లడి

## ఇరాన్‌తో యుద్ధంలో గెలిస్తే గ్యాలన్ పెట్రోల్ 2 డాలర్లకే: డొనాల్డ్ ట్రంప్



- ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా గెలిస్తే చమురు ధరలు పడిపోతాయన్న ట్రంప్
- గ్యాలన్ పెట్రోల్ ధర 2 డాలర్ల కంటే తక్కువకు వస్తుందని జోస్యం
- ట్రూత్ సోషల్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించిన అధ్యక్షుడు
- ఇరాన్ ఇంధన వనరులపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఇరాన్ హెచ్చరిక



## నా కొడుకుని చూసి చాలా గర్విస్తున్నా: సీఎం విజయ్ తండ్రి చంద్రశేఖర్

మహిళల గౌరవంపై విజయ్ తీసుకున్న నిర్ణయాలు సంతోషాన్ని ఇచ్చాయన్న చంద్రశేఖర్

ప్రత్యర్థి పార్టీల చవకబారు ఆరోపణలను ప్రజలు నమ్మరని వ్యాఖ్య

ప్రతిపక్షాల విమర్శలను విజయ్ తిప్పికొట్టిన తీరు సంతోషాన్ని ఇచ్చిందని వెల్లడి

## 'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'..

### కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంపై కేటీఆర్ ధ్వజం

- కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని విమర్శ
- ప్రభుత్వంపై డైవర్షన్ రాజకీయాల ఆరోపణ
- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్
- దళిత, గిరిజన హామీలు అమలు చేయాలని డిమాండ్



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ఫాంహౌస్‌కు వెళుతున్న మిగతా 2 లో



## వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు..

### రైల్వే మంత్రి కీలక ప్రకటన

- వచ్చే ఏడాది మే, జూన్‌లో బుల్లెట్ రైలు ట్రయల్స్
- 2 నుంచి 4 నెలల తర్వాత అధికారికంగా ప్రారంభం
- తొలి బాడీ ఫ్రేమ్ ఇప్పటికే సిద్ధమైందన్న అశ్వినీ వైష్ణవ్
- సూరత్-వాపి మార్గం డిసెంబరులో పూర్తయ్యే అవకాశం
- గంటన్నరలో ముంబై నుంచి వడోదరకు

## నన్నేమైనా అంటే నిజాలు బయటకు వస్తాయి: విజయసాయిరెడ్డి



- దసరా మరుసటి రోజే కొత్త పార్టీ ప్రకటిస్తానన్న మాజీ ఎంపీ
- టీడీపీ, వైసీపీ కుటుంబ పార్టీలంటూ విజయసాయిరెడ్డి విమర్శ
- నమ్మకద్రోహి అంటే నిజాలు బయటపెడతానంటూ వైసీపీకి హెచ్చరిక
- బొత్స, సత్యకుమార్ ఆరోపణలను తిప్పికొట్టిన సాయిరెడ్డి

### వాట్సప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు..

# పాలనలో బెస్ట్ ప్రాక్టీసెస్ పాటించాలి

## ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేయాలని సీఎం ఆదేశం

- ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఎమ్మార్పీ కంటే ఎక్కువకు మద్యం అమ్మితే కఠిన చర్యలని హెచ్చరిక
- ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచన
- 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- టెక్నాలజీ సాయంతో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



అమరావతి: ప్రభుత్వ, పరిపాలన సేవలను ప్రజలకు మరింత సమర్థంగా అందించడంపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, మిగతా 2 లో

### ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని

# సోషల్ మీడియాలో తిప్పికొట్టాలి

## సోషల్ మీడియాను ఎంతమంది యాక్టివ్ గా వాడుతున్నారు?

- సోషల్ మీడియా వినియోగంపై టీడీపీ నేతలకు నారా లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- ప్రధాని మోదీని, తనను ఉదాహరణగా చూపుతూ నేతలకు దిశానిర్దేశం
- అమరావతి అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశం



అమరావతి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూనికేషన్ మిగతా 2 లో



## ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం..

- ఇండోనేషియాలో అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం బద్దలైన వైనం
- దట్టమైన బూడిద కారణంగా 8 విమానాశ్రయాలు మూసివేత, 2300 ఫ్లైట్లు రద్దు
- విమానాశ్రయాల్లో చిక్కుకున్న సుమారు 2.70 లక్షల మంది ప్రయాణికులు
- సునామీ ప్రమాదం లేదన్న అధికారులు, లెవెల్-3 హెచ్చరికలు జారీ

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



### ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని

# సోషల్ మీడియాలో తిప్పికొట్టాలి

అమరావతి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్' అనే అంశంపై మాట్లాడుతూ, ఆయన నేరుగా సభికులను "మీలో ఎంతమంది సోషల్ మీడియాను చురుకుగా వినియోగిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నతోనే సాంకేతికతను రాజకీయ ప్రచారానికి వాడుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. "సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనిపై చాలా సీరియస్‌గా ఉండాలి" అని లోకేశ్ నేతలకు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన సూచించారు. చిన్న స్థాయి నాయకులైన ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేస్తున్న పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తున్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ప్రధాని మోదీ సైతం తన సందేశాలను సెల్ఫీ వీడియోల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టు శంకుస్థాపన, డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారం వంటి అంశాలపై సెల్ఫీ వీడియోలు తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచానని తెలిపారు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత నేతలపై ఉందని అన్నారు. ప్రతిపక్షాల తీరుపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం పని కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమేనని, వారి దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు తమ నాయకుడు 'జగన్ మావిగన్' అంటే గుడ్డిగా సమర్థిస్తున్నారని, కానీ టీడీపీ అలా కాకుండా వాస్తవాలతో ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

### వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు..

# రైల్వే మంత్రి కీలక ప్రకటన

ఢిల్లీ: భారత్ సొంతంగా అభివృద్ధి చేస్తున్న తొలి బుల్లెట్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. వచ్చే ఏడాది మే లేదా జూన్‌లో ఈ రైలు ట్రయల్ రన్స్ ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరీక్షలు పూర్తైన రెండు నుంచి నాలుగు నెలల్లో వాణిజ్య సేవలు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. వడోదరలో నిర్వహించిన 'నమో ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. దేశీయంగా తయారవుతున్న హైస్పీడ్ రైలు తొలి బాడీ ఫ్రేమ్ ఇటీవలే పూర్తయిందని చెప్పారు. ప్రస్తుతం దానిపై స్క్వీజ్ టెస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మే లేదా జూన్ నాటికి మన సొంత బుల్లెట్ రైలు ట్రయల్స్ కోసం పట్టాలపైకి వస్తుంది. రెండు నుంచి నాలుగు నెలల పరీక్షల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభిస్తారు" అని వైష్ణవ్ చెప్పారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు కారిడార్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. సూరత్-వాపి మార్గం ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే వడోదర నుంచి ముంబైకి ప్రయాణ సమయం కేవలం గంటన్నర మాత్రమే ఉంటుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ బుల్లెట్ రైలు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైల్వే రంగంలో ఆపరేటింగ్, రిజర్వేషన్ వ్యవస్థలతో పాటు నిర్మాణ విధానాలను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 280 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసినట్లు వైష్ణవ్ తెలిపారు. కొత్తగా 36 వేల కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లు వేశామని చెప్పారు. వందే భారత్ సాంకేతికతతో కార్గో రైళ్లను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. చినాబ్ వంతెన, మిజోరాంను జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించే ప్రాజెక్టు వంటి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తయ్యాయని తెలిపారు. కొవిడ్ సవాళ్లు ఉన్నప్పటికీ రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి వేగం పెరిగిందన్నారు.

### 'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'..

# కేటీఆర్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ఫాంహౌస్‌కు వెళుతున్న తమను అరెస్ట్ చేసి బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ నివాస ప్రాంగణం వరకు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. తమ సొంత ఇంటికి తాము వెళుతుంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారో డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శ్రేణుల దాడులను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నేతలను మాత్రమే పోలీసులు లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రజల దృష్టిని ప్రభుత్వ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని అన్నారు. "డైవర్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ తప్ప రేవంత్‌రెడ్డికి మరో విద్య తెలియదు" అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాల సమయాన్ని ప్రజా సమస్యలపై ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలను విమర్శించేందుకు సభను ఉపయోగించుకోవడం సరికాదన్నారు. ఇందుకోసం ఒక రోజు కేటాయించి.. మిగిలిన రోజుల్లో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. దళితులపై ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ కోరారు. దళితబంధు కింద ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి.. కనీసం రూ.12 పైసలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని.. సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి ప్రజలే సమాధానం చెబుతారని కేటీఆర్ అన్నారు.

# నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

ఢిల్లీ: గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు. "ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి. వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

# ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం..



ఢిల్లీ: ఇండోనేషియాలోని సుప్రసిద్ధ అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం బద్దలవడం తెలిసిందే. సుమారు 25 గంటల పాటు నిరంతరాయంగా లావా, బూడిద వెదజల్లడంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఈ విస్ఫోటనం కారణంగా ఆకాశమంతా దట్టమైన బూడిద మేఘాలు అలుముకోవడంతో రవాణా వ్యవస్థ, ముఖ్యంగా విమాన సర్వీసులు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈ అగ్నిపర్వతం 24 గంటల పాటు ఏకధాటిగా లావాను వెలిగక్కింది. ఈ విస్ఫోటానికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆకాశంలో దట్టమైన బూడిద వ్యాపించడంతో ముందుజాగ్రత్త చర్యగా జకార్తాలోని సోకర్నో-హట్టా, హలీమ్ పెర్దనకుసుమ అంతర్జాతీయ విమానాశ్రయాలతో సహా మొత్తం 8 ఎయిర్‌పోర్టులను తాత్కాలికంగా మూసివేశారు. ఈ నిర్ణయంతో సుమారు 2,300 విమాన సర్వీసులు రద్దు లేదా దారి మళ్లించారు. దీనివల్ల దాదాపు 2.70 లక్షల మంది ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే చిక్కుకుపోయారు. ఇండోనేషియా జియోలాజికల్ ఏజెన్సీ లెవెల్-3 (హై అలర్ట్) హెచ్చరికను జారీ చేసింది. స్థానికంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. రాబోయే రోజుల్లో మరిన్ని విస్ఫోటనాలు సంభవించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే, ఈ విస్ఫోటనం వల్ల సునామీ ప్రమాదం ఏమీ లేదని అధికారులు స్పష్టం చేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. 2018లో ఇదే అగ్నిపర్వతం బద్దలైనప్పుడు సంభవించిన సునామీ కారణంగా సుమారు 430 మంది మరణించిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి బూడిద, విష వాయువులు, వేడి రాళ్ల ముప్పు మాత్రమే ఉందని తెలిపారు. పరిస్థితి వేగంగా మారుతున్నందున విమానాశ్రయాల పునఃప్రారంభంపై ఇప్పుడే స్పష్టత ఇవ్వలేమని రవాణా శాఖ మంత్రి దుదీ పుర్వగంధీ పేర్కొన్నారు. ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించారు. పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో ఉండటంతో ఇండోనేషియాలో తరచూ ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తుంటాయి.

# వాట్సప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు.. పాలనలో బెస్ట్ ప్రాక్టీసెస్ పాటించాలి

అమరావతి: ప్రభుత్వ, పరిపాలన సేవలను ప్రజలకు మరింత సమర్థంగా అందించడంపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు పిలుపునిచ్చారు. రెండోరోజు లీడర్‌షిప్ కాన్క్లేవ్‌లో ప్రసంగించిన ఆయన, కొన్ని నియోజకవర్గాలు పౌర సేవల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నాయని, అన్ని నియోజకవర్గాలు ఆ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని, దీనివల్ల ఏటా రూ.1000 కోట్ల ఆదాయం వదులుకుంటున్నామని చంద్రబాబు గుర్తుచేశారు. ఎక్కడైనా ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిపోతే కఠినంగా అడ్డుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసి, నకిలీ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇప్పుడు మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకొచ్చామని, ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో అవకతవకలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు.



ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టండి..

ప్రభుత్వంపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలను వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలను ఆన్‌లైన్‌లోనే అందిస్తున్నామని, క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రమైన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గాల్లోని దీర్ఘకాలిక సమస్యలను సుమోటోగా స్వీకరించి పరిష్కరించాలని, తద్వారా ఎమ్మెల్యేలకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని అన్నారు. ప్రజల సమస్యల పట్ల మానవత్వంతో స్పందిస్తే సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, 2027 మార్చి నాటికి భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. 'సంజీవని' ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామని, గత మూడేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గుర్తుచేశారు. గత సమావేశంలో ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలను సమీక్షించి, 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన 616 అభివృద్ధి పనులను మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

# తాతా మధు వ్యాఖ్యలపై కేసీఆర్ క్షమాపణ చెప్పి ఆయనతో రాజీనామా చేయించాలి

మొదటి పేజి తరువాయి

ఇందుకు సభలో ఆమోదం లభించింది.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై భారాస ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై శాసనసభ మండిపడింది. ఆయన మాటలు సభాపతి స్థానానికే కాక.. మొత్తం అసెంబ్లీకి, నాలుగు కోట్ల మంది ప్రజలకు అవమానకరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది తెలంగాణకు చీకటి రోజని వెల్లడించారు. స్పీకర్ మాతృమూర్తిని అవమానించడం బాధాకరమని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురైన స్పీకర్ ప్రసాద్‌కుమార్ కంటతడి పెట్టారు. అధికారపక్షానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు భాజపా, ఎంఐఎం, సీపీఐ సభ్యులు సైతం భారాస ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ మధు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు దుర్భాషలాడారని తెలుసుకొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా స్పందించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్పీకర్‌కు, శాసనమండలి ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో ఈ అంశంపై శాసనసభలో ప్రత్యేకంగా చర్చించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీతక్కలు మాట్లాడుతూ.. తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయడంతోపాటు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. భారాస దళిత వ్యతిరేక పార్టీ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ధ్వజమెత్తారు. భాజపా, మజ్లిస్ నేతలు సైతం తాతా మధుతో రాజీనామా చేయించాలని కోరారు.



ఇది క్షమించరాని నేరం: సీఎం

స్వతంత్ర భారతంలో ఒక సభాపతికి ఇలాంటి అవమానం ఎప్పుడూ జరగలేదని, ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'ఇలాంటి వ్యాఖ్యలను క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండవు. సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది. సభలో ముఖ్యమంత్రైనా, శాసనసభ్యుడైనా స్పీకర్‌కు ఒకటే. అలాంటి వ్యక్తి మనసు గాయపడేలా భారాస వ్యవహరించింది. ఈ ఘటన గడ్డం ప్రసాద్‌కుమార్ ఒక్కరికే సంబంధించినది కాదు. మొత్తం సభ్య సమాజానికే జరిగిన అవమానంగా భావించాలి. స్పీకర్ పదవి ఒక అత్యున్నత స్థానం. సభాపతిని గౌరవించడం మన సంప్రదాయం. అలాంటి స్థానంలో ఉన్న వ్యక్తిపైనా, ఆయన కుటుంబసభ్యులపైనా సభ్య సమాజం తలదించుకునేలా కొంతమంది మాట్లాడారు. నేను జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా అన్ని సభలనూ చూశాను. కానీ, ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదు. ఇది అనాలోచితంగా జరిగిన చర్య కాదు. కేసీఆర్ తన ఎమ్మెల్యేలను నిన్న పిలిపించుకుని స్పీకర్‌పై పథకం ప్రకారమే ఉసిగొల్పారు. తెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తానని, మూడెకరాల చొప్పున ఇస్తానని, దళితబంధు ఇస్తామని నమ్మించి.. దళిత ఉపముఖ్యమంత్రిని బర్తరఫ్ చేశారు. నేరెళ్లలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న దళితులను లారీలతో తొక్కించి చంపారు. ఒక దళితుడిని కాంగ్రెస్ సీఎల్పీ నాయకుడిని చేస్తే పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించి, ప్రతిపక్ష హోదా నుంచి తొలగించారు. భారాసది దళిత వ్యతిరేక ఆలోచన, వైఖర్లను అందరం ముక్తకంఠంతో ఖండించాలి. ప్రభుత్వం సంయమనం పాటిస్తుంటే చేతకానితనంగా భావిస్తున్నారు. అదిరించి, బెదిరించి వ్యవస్థలను లొంగదీసుకుంటామంటే చూస్తూ ఊరుకోం. తాతా మధు వ్యాఖ్యలపై కేసీఆర్ క్షమాపణ చెప్పి, ఆయనతో రాజీనామా చేయించాలని సభా నాయకుడిగా నేను డిమాండ్ చేస్తున్నా" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ చర్చ సమయంలో భాజపా నేతలు 22ఏపై చర్చించాలని పోడియం వద్దకు వచ్చి నిరసన తెలిపారు. అనంతరం వారు అక్కడే బైఠాయించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అత్యంత అవమానకరంగా స్పీకర్‌నుద్దేశించి మాట్లాడితే.. చర్చకు ఇంతకంటే ప్రాధాన్యమున్న అంశం ఏముంటుందని ప్రశ్నించారు. భారాస వేసిన అపవాదు, దుర్మార్గాలను భాజపా ఎందుకు కాపాడుతోందని నిలదీశారు. భారాస ఎమ్మెల్సీ తాతా మధును భాజపా సమర్థిస్తోందా అని ప్రశ్నించారు. అందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన సమయమని, రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలని సూచించారు.

# నా కొడుకుని చూసి చాలా గర్విస్తున్నా

### సీఎం విజయ్ తండ్రి చంద్రశేఖర్

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ చుట్టూ తిరుగుతున్న రాజకీయ, వ్యక్తిగత వివాదాల వేళ విజయ్ తండ్రి, సీనియర్ దర్శకుడు ఎస్.ఏ. చంద్రశేఖర్ చేసిన తాజా వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఇటీవల జరిగిన పలు రాజకీయ పరిణామాలు, అసెంబ్లీ వ్యాఖ్యల అనంతరం మాట్లాడిన ఆయన... తన కొడుకుని చూసి తాను ఎంతో గర్వపడుతున్నాను అంటూ కుమారుడికి పూర్తి మద్దతుగా సంచలన ప్రకటన చేశారు. గతంలో విజయ్‌తో ఉన్న విభేదాలు, వ్యక్తిగత వివాదాల వల్ల దూరంగా ఉంటున్నారనే ప్రచారానికి చెక్ పెడుతూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆయన విజయ్ వైఖరిని గట్టిగా సమర్థించారు. మహిళల గౌరవం, రాజకీయ మర్యాదలపై సభలో విజయ్ తీసుకున్న స్పష్టమైన నిర్ణయాలు, ప్రతిపక్ష విమర్శలను తిప్పికొట్టిన తీరు పట్ల ఒక తండ్రిగా తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. తమ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న చవకబారు ఆరోపణలను ప్రజలు నమ్మరని, కొడుకు విజయాన్ని, పట్టుదలను చూసి గర్విస్తున్నానని ఎస్.ఏ. చంద్రశేఖర్ స్పష్టం చేశారు. తండ్రి నుంచి వచ్చిన ఈ బహిరంగ మద్దతుతో టీవీకే వర్గాలు, విజయ్ అభిమానుల్లో సరికొత్త ఉత్సాహం నిండింది.

# మహిళల ముందు హరీశ్ రావు బట్టలు విప్పుతారా?

హైదరాబాద్: శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అత్యంత హేయమైన, అనుచిత వ్యాఖ్యలు చేసి, ఇప్పుడు ఏమీ ఎరుగనట్లు తప్పించుకోవాలని చూస్తున్నారని పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ నేతల తీరును ఎండగడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "సభలో దళిత వర్గానికి చెందిన స్పీకర్ స్థానానికి గౌరవం ఇవ్వకపోగా, గతంలో ఎప్పుడో మరణించిన ఆయన మాతృమూర్తిని ఉద్దేశించి అంత నికృష్టమైన భాష మాట్లాడటం ఏ రకమైన సంస్కారం?" అని నిలదీస్తూ కంటతడి పెట్టారు. సీతక్క ఆవేదన చూసి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా సభలోనే కన్నీళ్లు పెట్టుకోవడంతో వాతావరణం అత్యంత గంభీరంగా మారింది. సభలో ప్రతిపక్ష నేతల తీరుపై మండిపడ్డ సీతక్క.. "సబితా ఇంద్రారెడ్డిని నిజంగా తోసింది ఎవరో విజువల్స్ చూస్తే తెలుస్తుంది. మహిళా ఎమ్మెల్యేలను ముందు పెట్టుకుని రావడం ఏంటి? హరీశ్ రావు మహిళల ముందు బట్టలు విప్పుతారా?" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. "మహిళా ప్రజాప్రతినిధులను సురక్షిత ప్రాంతానికి పంపి, ఆ తర్వాత పురుష నేతలు నిరసనకు రావడం పద్ధతి. కానీ మహిళలను అడ్డుగా పెట్టుకుని రాజకీయం చేయడం దారుణం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న మహిళా పోలీస్ అధికారులపై బీఆర్ఎస్ నేతలు చేయిచేసుకుని, దుర్భాషలాడిన దృశ్యాలు రికార్డయ్యాయని, చట్టాన్ని ఉల్లంఘించి పోలీసులను కొట్టిన ఎమ్మెల్యేలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టసభలు దేవాలయం లాంటివని, బీఆర్ఎస్ మహిళా నేతలు ఈ విషయంలో ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. "సొంత చెల్లెలు కవితను పార్టీ నుంచి బహిష్కరించినప్పుడు లేని బాధ, హరీశ్ రావును ఏదైనా అంటే ఎందుకు వస్తోంది?" అని సీతక్క బీఆర్ఎస్ నేతలను సూటిగా ప్రశ్నించారు.

# ఇరాన్‌తో యుద్ధంలో గెలిస్తే గ్యాలన్ పెట్రోల్ 2 డాలర్లకే



ఢిల్లీ: ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో అమెరికా గెలిస్తే చమురు ధరలు భారీగా పడిపోతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్యాసోలిన్ ధర గ్యాలన్‌కు 2 డాలర్ల కంటే తక్కువకు చేరుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇరాన్‌తో యుద్ధంలో మనం గెలిచినప్పుడు, మిగతావన్నీ పడిపోతున్నట్లే చమురు ధరలు కూడా వేగంగా పడిపోతాయి. మొదట గ్యాలన్ ధర మూడు డాలర్లకు, ఆ తర్వాత రెండు డాలర్ల కంటే తక్కువకు చేరుకుంటుంది. ఇదంతా చాలా వేగంగా జరిగిపోతుంది. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని తయారు చేయలేదు. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (ఎంఏజీఏ)!" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలో గ్యాసోలిన్ సగటు ధర గ్యాలన్‌కు సుమారు 4.15 డాలర్లుగా ఉంది. లేబర్ డే సమయంలో ఇది రికార్డు స్థాయి కావడం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్‌కు 97 డాలర్ల వద్ద, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) 92 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ కూడా ఘాటుగా స్పందించింది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబాఫ్ మాట్లాడుతూ.. తమ దేశ ఇంధన వనరులపై దాడి చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ ఆయిల్, గ్యాస్ ఉత్పత్తి వ్యవస్థలు బహిరంగంగానే ఉన్నాయని, అయితే అమెరికా ఆస్తులు కూడా అదే విధమైన బలహీనతను పంచుకుంటాయని ఆయన గుర్తుచేశారు. గతంలో ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ల విషయంలో అమెరికా చేసిన వ్యాఖ్యలను, దానికి తాము ఇచ్చిన సమాధానాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇదిలా ఉంటే.. ఇరాన్‌కు చెందిన నౌకలపై దాడులకు సంబంధించి అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారులు చర్చలు జరుపుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే, ఈ వివాదం ఎప్పుడు ముగుస్తుందో, ప్రపంచ ఇంధన మార్కెట్లపై దాని ప్రభావం కచ్చితంగా ఎలా ఉంటుందో అనే దానిపై ట్రంప్ వ్యాఖ్యలు మినహా స్వతంత్రంగా ఎలాంటి ధ్రువీకరణ లేదు.

# నన్నేమైనా అంటే నిజాలు బయటకు వస్తాయి

అమరావతి: మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. దసరా పండుగ ముగిసిన మరుసటి రోజే తన కొత్త పార్టీని ప్రకటిస్తానని వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలకు ప్రత్యామ్నాయంగా తన పార్టీ నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు రెండూ కుటుంబ పార్టీలేనని విజయసాయిరెడ్డి విమర్శించారు. ఒకరు అధికారం కోల్పోతే మరొకరు అధికారంలో ఉండాలని చూస్తున్నారని, ఈ నేపథ్యంలోనే రాష్ట్రానికి మూడో ప్రత్యామ్నాయం అవసరమని తాను భావిస్తున్నానని అన్నారు. తన వెనుక ఎంతమంది ఉన్నారనేది రాబోయే ఆరు నెలల నుంచి ఏడాదిలోపు అందరికీ తెలుస్తుందని చెప్పారు. తాను అమరావతికి వ్యతిరేకం కాదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై ఆయన పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీలోని కోటరీ మళ్లీ తనను నమ్మకద్రోహి అంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే, తన దగ్గర ఉన్న అనేక నిజాలను బయటపెట్టాల్సి వస్తుందని అన్నారు. తన పార్టీ కేఏ పాల్ పార్టీలా ఉంటుందని మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై సాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. అసలు బొత్స ఎన్ని పార్టీలు మారారో, వైఎస్ మరణం తర్వాత ఎలా మాట్లాడారో గుర్తుచేసుకోవాలని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకుని పార్టీ పెడుతున్నారని మంత్రి సత్యకుమార్ చేసిన ఆరోపణలపై బదులిస్తూ.. "నేను ప్రజాధనం దోచుకుంటే నాపై కేసులు పెట్టి అరెస్టు చేయమనండి" అని సవాల్ విసిరారు. తనకు బీజేపీతో మంచి సంబంధాలు ఉన్నాయని, ఆ విషయం బహుశా మంత్రికి తెలియదేమోనని వ్యాఖ్యానించారు. తన కొత్త పార్టీకి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తాను ఉండబోనని, సమర్థులైన వ్యక్తినే ఆ స్థానంలో నిలబెడతామని విజయసాయిరెడ్డి తెలిపారు. ఆసక్తితో 'రెడ్డి' సామాజిక వర్గం ఆవిర్భావం, రెడ్డి రాజుల పాలనపై 350 పేజీల పుస్తకం రాసినట్లు ఆయన వెల్లడించారు.

# అభివృద్ధితో ఓటు బ్యాంకును పెంచుకుందాం: చంద్రబాబు

అమరావతి: అభివృద్ధితో ఓటు బ్యాంకును పెంచుకుందాం.. ఓటు వేయని వారినీ మార్చుకుందాం అని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. తెదేపా లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో 2వ రోజు సుస్థిర అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన.. రాష్ట్ర స్థూల అభివృద్ధితో నియోజకవర్గాల అభివృద్ధిని అనుసంధానం చేసి ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచాలని సూచించారు. 2026-27లో రాష్ట్ర జీఎస్డీపీ రూ.20.35 లక్షల కోట్లుగా ఉందని, 15-20 రంగాల్లో అభివృద్ధి ద్వారా జీఎస్డీపీని మరింత పెంచాలన్నారు. మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, అన్ని ప్రాజెక్టులు పూర్తయితే 1,250 నుంచి 1,400 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గూగుల్ వంటి డేటా సెంటర్లతో భారీగా ఉద్యోగాలు, లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందని, నీటి లభ్యత సమస్య కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సక్సెస్ స్టోరీలు సృష్టించి ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

# పార్టీ పదవుల్లో ఉన్నవారిని గౌరవించాల్సిందే

అమరావతి: పార్టీ పదవుల్లో ఉన్నవారిని మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా గౌరవించాల్సిందేనని, పార్టీనే సుప్రీం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెదేపా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ స్పష్టంచేశారు. కార్యక్రమంలో పార్టీ సంస్థాగత బలోపేతం, కార్యక్రమాల నిర్వహణపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. పార్టీ ఏదైనా పని చెబితే దానికే మొదటి ప్రాధాన్యమివ్వాలని లోకేశ్ తెలిపారు. "క్వాంటమ్ టవర్స్‌కు సంబంధించిన కార్యక్రమానికి నన్ను ఆహ్వానిస్తే... అదే సమయంలో పార్టీ అప్పగించిన పని ఉండటంతో అదే నాకు ముఖ్యమని చెప్పి, ఆ కార్యక్రమానికి వెళ్లలేదు" అని ఆయన సొంత అనుభవాన్ని వెల్లడించారు. "పార్టీ ఇచ్చిన పనుల్ని తప్పనిసరిగా చేయాల్సిందే. పార్టీ పదవుల్లో ఉన్నవారు.. పార్టీ కార్యక్రమాలకు రావడానికి ఎవరి అనుమతీ అవసరం లేదు" అని స్పష్టం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు బీఫారం ఇవ్వకపోతే... ఇక్కడున్నవారెవరూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కాలేరన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు. "పార్టీని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ఉండదన్న విషయాన్ని ప్రతి క్షణం గుర్తుంచుకోవాలి. నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో నిరంతరం సమీక్షించుకోవాలి" అని కోరారు.

# ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ... డిప్యూటీ సీఎం



హైదరాబాద్: స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ భావజాలం, ఆలోచన స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ఇది స్పీకర్‌కు కాదు సభకు జరిగిన అవమానం అని తెలిపారు. తాతా మధు, నవీన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సభ తీర్మానించిందన్నారు. యావత్ చట్టసభనే బీఆర్ఎస్ సభ్యులు అవమానించారు. సభాపతిని అంటే సభ మట్టుత్తాన్ని అన్నట్లే దళిత వర్గాల్లో పుట్టి ఎదిగి వచ్చిన వ్యక్తి స్పీకర్ గడ్డం ప్రసాద్ అని తెలిపారు. ఫ్యూడల్ విధానం మీద పోరాడిన చరిత్ర ఈ సభకు ఉందన్నారు. ఫ్యూడల్ భావజాలం నుంచి పుట్టిందే బీఆర్ఎస్ అని ప్రస్తుతం ఫాంహౌజ్ కుట్ర నడుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాతా మధు, నవీన్ రెడ్డిలపై చర్యలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భట్టివిక్రమార్క బలపరిచారు. తీర్మానాన్ని మండలి ఛైర్మన్‌కు పంపాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


# స్పీకర్‌పై వ్యాఖ్యలు... కామేపల్లిలో నిరసన సెగ!

**తాతా మధు వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ -- దిష్టిబొమ్మ దగ్ధం**



**కామేపల్లి, సెప్టెంబర్ 8, లోకల్ గైడ్ న్యూస్ :** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై కామేపల్లి మండల కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం కామేపల్లి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం తాతా మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం రాజకీయ అహంకారానికి నిదర్శనమన్నారు. దళిత సమాజానికి చెందిన స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం యావత్ దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు, దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులపై అవమానకర వ్యాఖ్యలు చేసే వారిపై పోలీసులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, కొమ్మినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, కొమ్మినపల్లి సర్పంచ్ అనురాధ, రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర చిన్ని, సర్పంచులు, ఉప సర్పంచులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్, మాజీ మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు రాందాస్ నాయక్, తిరుపతయ్య, ఎడ్లపల్లి శేషగిరిరావు, సుధానపు కోటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న పొరపాట్లకూ నోటీసులపై ఓటర్ల పెదవి విరుపు

- హియరింగ్ కు పిలుస్తున్న బీఎల్వోలు
- గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కరువు
- బి ఎల్ ఓ ల నిర్లక్ష్యంతో ముందుకు సాగని సర్ ప్రక్రియ
- బి ఎల్ వో లు ఓటర్లకు నిర్లక్ష్యమైన సమాధానాలు చెప్తున్నారు
- కొంతమంది బి ఎల్ వో లు కలెక్టర్ గాని సీఎం గాని పీఎం గానీ మమ్మల్ని ఏమీ చేయలేరు అనే సమాధానం కూడా చెబుతున్నారు
- ఎలా సమాధానం చెప్పాలో తెలియక అయోమయం
- జిల్లాలో సోమవారం నాటికి జారీ చేసిన నోటీసులు..
- జిల్లాలో మొత్తం పోలింగ్ కేంద్రాలు 930
- మొత్తం జారీ చేయాల్సిన నోటీసులు2,22,054
- జనరేట్ చేసిన నోటీసులు 2,22,003
- పంపిణీ చేసిన నోటీసులు 1,64,050
- పంపిణీ చేయాల్సిన నోటీసులు 57,953
- హియరింగ్ ప్రక్రియ పూర్తయిన వారు 16,308
- హియరింగ్ గడువు ముగిసిన వారు 88,504

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 8: :** జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియలో ఇటు ఓటర్లకు, అటు బీఎల్ వోలకు విచిత్ర పరిస్థితులు ఎదురవుతున్నా యి. కుటుంబ సభ్యుల మధ్య వయసు తేడాలు, పేర్లలో మార్పులు, కుటుంబ సంబంధాల నమోదు లో తేడాలు, పుట్టిన తేదీల్లో వ్యత్యాసాలు ప్రజలకు కొత్త చిక్కులు తెస్తున్నాయి. భార్యాభర్తల మధ్య వయసు తేడా తొమ్మిది నెలల కంటే తక్కువగా ఉం టే అదనపు పరిశీలన చేయాల్సిన కేసుగా పరిగణి స్తున్నారు. తల్లిదండ్రులు-పిల్లల మధ్య వయస్సు తేడా 15 ఏళ్ల కంటే తక్కువగా లేదా 50 ఏళ్లకుపైగా ఉన్నా సంబంధిత ఆధారాలు సమర్పించాలని సూచిస్తున్నారు. ఒకే రకమైన పేరును తండ్రి పేరు పేర్కొంటే వాటిని సరిచేసుకోవాల్సిందేనని నోటీసు లు జారీ చేస్తున్నారు. ఇలాంటి కారణాలతో నోటీ సులు ఇవ్వడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. తార్కిక వ్యత్యాసాలు ఉంటే అదనపు ధ్రువ పత్రాలు సమర్పించి సరిచేసుకోవాల్సిన బాధ్యత ఓటర్లదేనని అధికారులు పేర్కొంటున్నారు. ఇది మరింత ఆందోళన కలిగిస్తోంది.

కొనసా..గుతున్న నోటీసుల జారీ

జిల్లాలో సర్ నోటీసుల జారీ ప్రక్రియ కొనసాగు తోంది. మొత్తం 2,22,003 మందికి నోటీసులు జారీ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1,64,050 మందికి ఇచ్చారు. ఇంకా 57,953 మందికి నోటీసు లు ఇవ్వాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు కేవలం 16,308 మంది మాత్రమే హియరింగ్కు హాజరై తమ ఆధారాలను చూపించారు. అయితే నోటీసుల డౌన్లోడ్ ప్రింటింగ్ ఆలస్యం కావడం, పంపిణీకిఎక్కువ సమయం తీసుకోవడంతో ప్రక్రియ ముం దుకు సాగడం లేదు. చిన్నచిన్న తప్పులకే నోటీసు లు వస్తుండడంతో ఓటర్లు ఇబ్బంది పడుతున్నారు. అక్షర దోషాలు ఉన్నా అనామలీస్ జాబితాలో చేరాయి. నోటీసులు అందుకున్నవారు తమకు కేటాయించిన రోజున ఏదైనా పని ఉంటే ఆ రోజు వెళ్లలేకపోతున్నారు.

హియరింగ్కు రాకపోతే..

ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 16వ తేదీ వరకు మాత్రమే గడువు మిగిలి ఉంది. ఈ క్రమంలో బీఎ ల్ వోల ద్వారా నోటీసుల జారీలో జాప్యంతోపాటు హియరింగ్ కు ఓటర్లు హాజరుకాకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వస్తోంది. సోమవారం నాటికి 147 మందికి రీషెడ్యూల్ చేశారు. పూర్తి భారం బీఎల్ వోలపైనే ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ సమయంలో బీఎల్ వోలతో పాటు ప్రభుత్వంలోని ఇతర అధికారులు, సిబ్బందిని వినియోగించారు. కానీ నోటీసుల జారీ ప్రక్రియను మాత్రం బీఎల్వోవోలకే వదిలేయడంతో ఆలస్యం అవుతోంది. యాప్లో నోటీసుతో పాటు ఓటరు సమర్పించే పత్రాలు, హియరింగ్కు హాజరైన ఓటరు ఫొటోలను మూడు విడతలుగా బీఎల్ వోలే అప్లోడ్ చేయాల్సి వస్తోంది. పదేపదే నిబంధనలు మారుతుండటం, నోటీసులు వచ్చిన ఓటర్లు ఎన్ని ధ్రువపత్రాలు సమర్పించాలన్న విషయంలో ఓటర్ల తో పాటు బీఎల్వోల్లోనూ గందరగోళం నెలకొంది.

బి ఎల్ ఓ ల నిర్లక్ష్య సమాధానాలు

నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డుల బిఎల్ఓ లు ప్రజలకు కావలసిన సమాధానాన్ని ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సర్ ప్రక్రియ కు రెస్పాండ్ రావడం లేదు. అర్హులైన ఓటర్లను కూడా బిఎల్వోలే తీసేస్తున్నారని అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే నిర్మల్ మున్సిపాలిటీలోని వార్డ్ నెంబర్ 16 బి ఎల్ ఓ ఓటర్లకు నిర్లక్ష్యమైన సమాధానాన్ని చెప్పడమే కాకుండా మీరు ఎవరికైనా కంప్లైంట్ చేసుకోండి కలెక్టర్ కు చెప్పిన కలెక్టర్ కంప్లైంట్ చేసిన మమ్మల్ని వారు ఏమి చేయలేరు మీతో కూడా ఏమి కాదు అనే ఒక నిర్లక్ష్యమైన సమాధానాన్ని చెప్పడం ఈ వార్డు సంబంధించిన బిఎల్ఓ మొదటినుండి కూడా ఓటర్లను పట్టించుకోకపోవడం ఇలాంటి బిఎల్వోలు చేయబట్టి అర్హత కలిగిన ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోయే అవకాశాలు ఉన్నాయి అని ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారు ఎందుకు కొరకు తెలియదు. ఇప్పటికైనా పై అధికారులు ఇలాంటి బిఎల్ఓ లపై చర్యలు తీసుకోవాలి. వాస్తవంగా బిఎల్వోలు ప్రతి ఇంటింటికి తిరిగి సమాచారాన్ని సేకరించాల్సింది పోయి ఒక మసీద్ దగ్గర కూర్చొని వాళ్లు ఆ సమాచారాన్ని తీసుకోవడం ప్రజలే అక్కడికి పోతే వారిపై కసురుకుంటూ నిర్లక్ష్యమైన సమాధానాలు చెప్పడం కలెక్టర్కు కంప్లైంట్ చేసిన సీఎంకు కంప్లైంట్ చేసిన వాళ్లు మమ్మల్ని ఏమీ చేయలేరు అనే ఓటర్లకు చెబుతూ వార్డ్ నెంబర్ 16వ బిఎల్ఓ ఒకరకంగా ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తుంది. నిర్మల్ మున్సిపాలిటీ అని 16వ వార్డుకు సంబంధించిన బిఎల్ఓ ఒక పాత్రికేయుడు చరవాణి ద్వారా నోటీసులు వచ్చాయని సమాచారం తెలుసుకుందామని బిఎల్ఓ కు ఫోన్ చేయగా నిర్లక్ష్యమైన సమాధానం చెప్పడమే కాకుండా మీరు చదువుకున్నారా ఏం చేశారు అని చెప్తేనే సమాధానాన్ని కూడా చెప్పడం అంతేకాకుండా అతనితో కలెక్టర్ మమ్మల్ని మీరు ఏం చేయలేరు కలెక్టర్ గారి పీఎం గారి ఏం చేయలేరని సమాధానం కూడా చెప్పడం జరిగిందని ఆ పాత్రికేయుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత్రికేయుడికి ఈ విధమైన సమాధానం బిఎల్వో చెప్పే సామాన్య జనానికి మరి వారు ఏ విధంగా సర్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు అర్థం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు

సమాధానం ఎలా ఇవ్వాలో తెలియక..

ఎస్వీఆర్ సంబంధించి ఎన్యుమరేషన్ ప్రక్రి యను పకడ్బందీగా చేపట్టిన జిల్లా అధికారులు నోటీసులు జారీ తర్వాత అంతగా పట్టిం చుకోవడం లేదు. చాలామందికి అక్షర దోషాలు, వయసు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాల్లో పొరపాట్లు వంటి చిన్న చిన్న కారణాలతో నోటీసులు జారీ అయి నట్లు తెలుస్తోంది. వాటిని ఎలా సరిచే యాలి, ఏయే పత్రాలు సమర్పించాలన్న దానిపై ఓటర్లకు స్పష్టత లేదు. అధికారులు సైతం అవగాహన కల్పించడం లేదు. ఈ నేపథ్యంలో ఓటర్లు అయోమయానికి గురవు తున్నారు. ప్రధానంగా నోటీసులు ఎందుకు ఇస్తున్నారు. ఓటర్లు ఏం చేయాలి, ఏయే పత్రాలు సమర్పించాలి, విచారణకు ఎక్కడికి హాజ రు కావాలనే విషయం కూడా చాలామందికి తెలి యని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లోని చాలామంది ఓటర్లు మరింత అభద్రతా భావంతో ఉన్నారు. వీరందరికీ అవగాహన కల్పించడంతోపాటు నోటీసులను సకాలంలో అందించి, సరైన ఆధారాలు సమర్పించేలా జిల్లా యంత్రాం గం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరు

# సింగరేణి సహా 3 ఆరోగ్య కేంద్రాలకు ఉన్నతీకరణ డిమాండ్!

**ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి.. మంత్రి దామోదర రాజనరసింహను కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**కారేపల్లి (సింగరేణి ) , సెప్టెంబర్ 8, లోకల్ గైడ్ న్యూస్ :** వైరా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలోని సింగరేణి, ఏన్కూరు, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఉన్నతీకరించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహను ఎమ్మెల్యే కలిశారు. అసెంబ్లీ మంత్రుల గదిలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు అత్యవసర వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఉన్నతీకరించడం ద్వారా వైద్య సిబ్బంది, మెరుగైన మౌలిక వసతులు, అవసరమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతగా భావిస్తూ నియోజకవర్గంలో వైద్య మౌలిక వసతుల బలోపేతానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే సింగరేణి, ఏన్కూరు, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఉన్నతీకరణకు ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడం, గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నాలు ప్రజారోగ్యంపై ఆయనకున్న ప్రత్యేక శ్రద్ధను ప్రతిబింబిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు.

# దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు...

- స్పీకర్ పై వ్యాఖ్యలు బిఆర్ఎస్ అగ్రహారంకారానికి నిదర్శనం..
- ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు ఖండించిన బెల్లంపల్లి కాంగ్రెస్.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలు సరికావని,అవి స్పీకర్ పదవిని అవమానించే విధంగా ఉన్నాయని బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత గౌరవం కలిగిన స్పీకర్ పదవిని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం తగదని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ కార్యాలయం నుండి అంబేద్కర్ కాంటా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు శాసనసభ స్పీకర్ పదవి కేవలం ఒక వ్యక్తికి సంబంధించినది కాదని,మొత్తం శాసనసభకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు సంబంధించిన గౌరవప్రదమైన పదవి అని అన్నారు.అలాంటి పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిగతంగా కించపరిచే రీతిలో వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమని పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలు దళిత స్పీకర్ పట్ల బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం వ్యవహరిస్తున్న తీరు అహంకారానికి నిదర్శనంగా కనిపిస్తోందని ఆరోపించారు.అధికారంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్య విలువలు,రాజ్యాంగం,సామాజిక న్యాయం గురించి మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు ప్రస్తుతం అదే రాజ్యాంగ వ్యవస్థలోని కీలక పదవిలో ఉన్న దళిత నాయకుడిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.రాజకీయంగా విభేదాలు ఉండొచ్చని,విధానాలపై విమర్శలు చేసుకోవచ్చని,అయితే వ్యక్తిగత విమర్శలకు దిగడం,రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదన్నారు. స్పీకర్ నిర్ణయాలపై అభ్యంతరాలు ఉంటే శాసనసభ నిబంధనలకు అనుగుణంగా అభిప్రాయాలను వ్యక్తం చేయాలి తప్ప,వ్యక్తిగత విమర్శలు చేయడం ప్రజాస్వామ్య సంస్కృతికి మంచిది కాదని హితవు పలికారు.బీఆర్ఎస్ నాయకత్వం ఇప్పటికైనా తన వైఖరిని పునఃసమీక్షించుకుని,స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ పదవులకు, ముఖ్యంగా దళిత వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందన్నారు.ప్రజల్లో చైతన్యం పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో కులం,పదవి,వ్యక్తిగత విమర్శలను రాజకీయ అస్త్రాలుగా ఉపయోగించడం తగదని సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం తన నేతలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.స్పీకర్ పదవికి పూర్తి గౌరవం ఇవ్వాలని,ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిష్ఠను దిగజార్చే వ్యాఖ్యలకు స్వస్తి పలకాలని కోరారు.రాజ్యాంగం కల్పించిన సమానత్వం,సామాజిక న్యాయం,ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కాంగ్రెస్ కోరారు.ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత,నాయకులు చిలుముల శంకర్,దేవసాని ఆనంద్,జమ్మికుంట విజయ్,గుజ్జ రవి గెల్లి రాయిలింగు,ఎలుక ఆకాష్,ఖదీర్,ఖలీల్,సత్యవతి,చుంచు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అరెస్టులతో బీఆర్ఎస్‌ను అడ్డుకోలేరు

- అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి జోగు రామన్నరు.
- తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పోలీస్ బందోబస్తు,పోలీస్ ఎస్కాట్లతో అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ దంద్వ వైఫల్యానికి నిదర్శనం
- మాజీ మంత్రి జోగు రామన్న గారిని అక్రమ అరెస్టు. అప్రజ స్వామికం...



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 8 :** ఆదిలాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తూ, ఫోన్లను సీజ్ చేస్తూ పార్టీని బలహీనపరిచేందుకు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ పార్టీ వెనకడుగు వేసేది లేదని మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు. మంగళవారం మాజీ మంత్రి జోగు రామన్నను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించే కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోలేరని ఆయన అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేస్తామని, ఎవరు అడ్డొచ్చినా బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటుందని జోగు రామన్న స్పష్టం చేశారు. అనంతరం పోలీస్ పహారా, ఎస్కార్ట్ మధ్య ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు తీరుపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం తన విధులను నిర్వహించాలని అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఆదిలాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించేందుకు పోలీస్ ఎస్కార్ట్‌తో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని జోగు రామన్న విమర్శించారు. అంబేద్కర్ ఆశయాల సాధన లక్ష్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలను చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలు, ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని జోగు రామన్న స్పష్టం చేశారు.

# నిర్మల్ నియోజకవర్గంలోన్గ్రానూ, నర్సాపూర్-+ (తెలంగాణ పబ్లిక్ స్కూల్) అభివృద్ధికి సమగ్ర శిక్ష పథకం కింద రూ.12.50 కోట్ల నిధులు మంజూరు

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 8 :** నిర్మల్ నియోజకవర్గంలోన్గ్రానూ-+ (తెలంగాణ పబ్లిక్ స్కూల్) అభివృద్ధి మరియు మౌలిక వసతుల కల్పన కోసం సమగ్ర శిక్ష పథకం కింద రూ.12.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. నిర్మల్ నియోజకవర్గంలో విద్యా రంగం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించేందుకు ఈ నిధులు వినియోగించబడనున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి రూ.12.50 కోట్ల నిధులు మంజూరు కావడం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం, ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

# సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై చర్యలు తీసుకోవాలి.

**రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాలి**

**దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్.**



**రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ):** తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై అసభ్యకరమైన పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని రాజేంద్ర నగర్, అత్తాపూర్ సర్కిళ్ల దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని ఉద్దేశించి తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ రాజేంద్రనగర్ ప్రధాన కూడలిలో దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తాత మధు దిష్టిబొమ్మ దహనం చేశారు. ముందుగా తాత మధు దిష్టిబొమ్మకు చెప్పులతో కొట్టి తమ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ వ్యవస్థకు, తెలంగాణ సమాజానికే అవమానకరమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు, భిన్నాభిప్రాయాలకు స్థానం ఉన్నప్పటికీ రాజ్యాంగబద్ధ పదవుల గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యక్తిగత దూషణలకు పాల్పడటాన్ని ఎంతమాత్రం సహించబోమన్నారు. అందువల్ల తాత మధును వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన అనుచిత ప్రవర్తనకు పాల్పడకుండా కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్య వేదిక మాండ్ చేసింది. రాజ్యాంగ పదవుల గౌరవం కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అయితే పదవులు వ్యక్తిగత దూషణలకు వేదికలు కాకూడదన్నారు. రాజ్యాంగ విలువలను అవమానించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు మంగళారం శ్రీనివాస్, నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు పంబల రాజు, పోతురాజు యాదయ్య, సీనియర్ నాయకులు కోరని బాలరాజు, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు అనుముల జాన్ పాల్, ఉప్పర్‌పల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సన్న జగన్, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షులు అదిరాల రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగేపాగ రత్నం, నవయువత యూత్ లీడర్స్ పలుగుచెరువు మహేందర్, ఎమ్మార్పీఎస్ ఉప్పర్‌పల్లి అధ్యక్షులు అరింట్ల విశాల్, నేషనల్ అంబెద్కర్ సేన సర్కిల్ కన్వీనర్ గొడుగు సంజీవ, సిరిగిరి వెంకటేశం, నవజ్యోతి యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు బాంద్ర పద్మారావు, యస్. జగదీశ్వర్, రజక సంఘం యువ నాయకులు సురేష్, ఈశ్వర్, జి. రాకేష్, దళిత సంఘం గడ్డం సామెల్, ఆటో టిల్లు ప్రవీణ్, నర్సింహా, గంగాధర్, గట్టుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పసిడి బాల్యం.. ఆటపాటలతో అభ్యసనం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 8 :** పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ, అభ్యసనాన్ని ఆనందభరితంగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. జిల్లాలో నూతనంగా ప్రారంభించిన 74 ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఆటపాటల ద్వారా విద్యాబోధన అందించేలా వినూత్న అభ్యసన సామగ్రిని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. మంగళవారం మావల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ పాఠశాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇండోర్, అవుట్‌డోర్ ఆట వస్తువులు, డ్యాన్స్, పాటల కోసం మైక్ సెట్లు, ఊయలలతో పాటు చిన్నారులను ఆకట్టుకునేలా రూపొందించిన అభ్యసన సామగ్రిని పరిశీలించారు. వీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ బోధనను మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం చిన్నారులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లను కలెక్టర్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్, జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, పీఎంఓ మానిటరింగ్ అధికారి లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 8:** త్రైమాసిక తనిఖీలో భాగంగా మంగళవారం స్థానిక శాంతినగర్‌లోని ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షిషా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాం వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రా, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి నలంద ప్రియ, నాయబ్ తహసీల్దార్ మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధు అరెస్ట్‌పై గౌసుద్దీన్ ఫైర్.. వెంటనే విడుదల చేయాలి!

**కారేపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకుడు షేక్ గౌసుద్దీన్**



**కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 8,లోకల్ గైడ్ న్యూస్ :** శాసనమండలి సభ్యుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని కారేపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ తీవ్రంగా ఖండించారు. ప్రజలు, రైతుల సమస్యలపై నిరంతరం ప్రశ్నించే నాయకుడిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాతా మధుసూదన్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని గౌసుద్దీన్ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకుల గొంతుకలను అణచివేసే చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ప్రజల, రైతుల సమస్యలపై తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని గౌసుద్దీన్ స్పష్టం చేశారు.

# ఇదేనా ప్రజాస్వామ్యం అంటే
# ఇదెక్కడి రాజనీతి ,నీచమైన నైతిక విలువలు..

**తెలంగాణ శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు**
**ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలి**
**ఫామ్ హౌస్ లో ట్రైనింగ్ బాగానే ఇచ్చారూ కదా కేసీఆర్ సారులి**
**తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి**
**పిఏసిఎస్ చైర్మన్ కొందుర్గు-- చౌదరి గూడ...**




పోలీసును నెట్టేస్తున్న కేటీఆర్
పోలీసు కాలర్ పట్టుకున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

లోకల్ గైడ్ న్యూస్ 08 కొందుర్గ్.. : తెలంగాణ. రాష్ట్ర శాసన సభ వర్షా కాల సమావేశాలలో బిఆర్ఎస్ పార్టీ.ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరును చూసి యావత్ సమాజము చాలా దిగ్భ్రాంతికి గురైంది అట్టు అసెంబ్లీ గేట్ల వద్ద పోలీస్ అధికారులు ప్రత్యక్ష దాడులు అసెంబ్లీ లోపల స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరం అనిపించాయి...... అయితే శాసనసభ,శాసనమండలి లోకి ప్లకార్డుల ప్రదర్శన నినాదాలతో కూడిన చొక్కాలు ధరించకుండా గతంలో నిషేధం విధిస్తూ మీరే కదా చట్టాలు చేసింది మీరు చట్టాలు చేస్తారు కానీ మీరు పాటించరు సాధారణ టీ షర్టులు వేసుకొని వస్తే ఎవరు ఆపరు వాటిపైనిబంధనలకు విరుద్ధంగా నినాదాలు ప్రింట్ చేసుకొని వచ్చి నందుకే ఆపారు యధా రాజా తధా నాయక అన్నట్లు ఉంది మీ వ్యవహారం సభ్య సమాజం సిగ్గుపడేలా అసెంబ్లీ గేటు వద్ద బట్టలు విప్పుకోవడం నీతిమాలిన చర్య మహిళా ప్రజా ప్రతినిధులు మిగతా బిఆర్ఎస్ సభ్యుల తో పాటు ఉన్నందుకే వారికి ఇబ్బంది కలిగింది అయినా దీని పట్ల ప్రభుత్వంఎంక్వయిరీ చేస్తామని మాట ఇవ్వడం జరిగింది రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ సభ్యులపై బిఆర్ఎస్ వైఖరి ఏంటో ప్రజలకి చెప్పాలి సభలో మాట్లాడడానికి ఏమీ లేకనే డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్న బిఆర్ఎస్ స్పార్టీ మిమ్మల్ని అసెంబ్లీకి మండలికి పంపించింది ప్రజల సమస్యల మీద. చర్చించడానికి అంతేగాని గేటు బయట బట్టలు విప్పుకొని పోలీసులతో కొట్లాడడానికి కాదు గతంలో చిన్న కారణానికే కోమటిరెడ్డి వెంకటరెడ్డి,సంపత్ కుమార్ లను బర్తరఫ్ చేశారు మరి స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోలీసులపై దౌర్జన్యానికి దిగటం సమాజంలో మీ వైఖరి చాలా స్పష్టంగా అర్థమైంది స్పీకర్ పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలను బే షరతుగా శ్కమాపన చెప్తూ తన వ్యాఖ్యలను వెనక్కి తిరిగి తీసుకోవాలని ప్రజా స్వామ్యానికి అందరు కట్టుబడి సభా గౌరవ మర్యాదలు కాపాడాలని కొందుర్గ్ పి ఏ సి ఎస్ చైర్మన్ తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారూ..

## 7వ వార్డులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (లోకల్ గైడ్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ పాఠశాల యూనిఫాంలను, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ 7వ వార్డు పరిధిలోని ఎంపీపీస్ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి మధ్యాహ్న భోజనం గురించి తెలుసుకోవడం జరిగింది. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుల్తానాబాద్ టీ ల్ ఫ్ అధ్యక్షురాలు బండ మాధవి,డీర్ సింధుజ,ర్ పి వసుధ, రాజు,గెల్లు వెంకటేష్,అమ్ముల ఉదయ్,దాసరి విజయ్,సి హ్ యాదగిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం...

**1,00,000/- ఎల్ ఓ సి అందచేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్...**
**పాల్గొన్న అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నేత భరత్ రెడ్డి...**



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో నివసిస్తున్న పి సురేష్ కూతురు చిన్నారి నిషిక అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ ఆర్థిక వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో గ్రామంలోని సర్పంచ్ గోపాల్ రెడ్డి భరత్ రెడ్డి సహకారంతో గౌరవ శాద్నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్న ఉదారగుణం చిన్నారికి 100000/- రూపాయల ఎల్ ఓ సి అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్. రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మన నియోజకవర్గంలోని ఏ ఒక్కరు కూడా అనారోగ్యంతో బాధపడకూడదని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఎవరికైనా ఆరోగ్య నిమిత్తం పేద ప్రజలు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎంతోమంది శంకరన్న ఆధ్వర్యంలో ఎల్ ఓ సి లు అందుకున్నారని ఆయన అన్నారు.. ఈ ప్రభుత్వం పేదలకు అందుబాటులో ఉంటుందని, నిత్యం షాద్ నగర్ ప్రజల గురించి పరితపించే మన ఎమ్మెల్యే శంకరన్న మనకు దొరకడం మన అదృష్టం అని ఆయన అన్నారు... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుందని, రాష్ట్రంలోని ప్రతి పేదవారికి మరియు అర్హులందరికీ ప్రజా పాలనలోని పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, సింగిల్విండో వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్ ముదిరాజ్, కేశంపేట అధ్యక్షులు రమేష్, మాజీ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి, అయ్యవారిపల్లె సర్పంచ్ గోపాల్ రెడ్డి, భరత్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, మాధవులు, ప్రసాద్, జంగయ్య, గంగారాం, జంగారి రవి మరియు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.....

## నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 9న కిసాన్ మేళా

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ పథకం కింద రైతుల కోసం కొంగరకలాన్‌లోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ ప్రాంగణంలో కిసాన్ మేళను నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వనజ ఓ పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ కిసాన్ మేళాలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన పంట సాగు పద్ధతులు, అధిక దిగుబడుల సాధన, పంటల వైవిధ్యీకరణ, సుస్థిర వ్యవసాయం, యాంత్రీకరణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ఈ మేళాలో వ్యవసాయ శాఖతో పాటు ఉద్యానవన, పట్టు పరిశ్రమ, మత్స్య, పశుసంవర్ధక తదితర అనుబంధ శాఖలు, వివిధ వ్యవసాయ సంస్థలు/కంపెనీల ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. రైతులకు అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్ల వినియోగం, ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై ప్రత్యక్షంగా సమాచారం అందించనున్నారు. ఈ సందర్భంగా రైతులు--శాస్త్రవేత్తల పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించి, రైతులు తమ పంటలకు సంబంధించిన సమస్యలను నిపుణులతో చర్చించి తగిన సలహాలు పొందే అవకాశం కల్పించనున్నారు. అందుకోసం రైతులు పెద్ద సంఖ్యలో ఈ కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

# సీతక్క చొరవతో లక్నవరం నీళ్లు.. రైతుల పాలాభిషేకం

**రైతుల పంటలను కాపాడేందుకు సాగునీరు విడుదల.. అశోక్ సహకారంతో గోవిందరావుపేటలో అభివృద్ధికి పెద్దపీట**
**కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయి: పాలడుగు వెంకటకృష్ణ**



**గోవిందరావుపేట ములుగు జిల్లా (లోకల్ గైడ్ ) :** గోవిందరావుపేట: రైతుల సమస్యలను తన సమస్యలుగా భావించి తక్షణమే స్పందించే మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతో గోవిందరావుపేట మండలంలోని రైతుల పంటలను కాపాడేందుకు లక్నవరం సరస్సు నుంచి సాగునీటిని విడుదల చేయించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సహకారంతో రైతుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించామని అన్నారు. గత పది రోజులుగా రంగాపురం, శ్రీరాంపతి, నరసింహుల కాలువ, కోట కాలువ పరిధిలోని రైతులు పంటలకు నీరు అందించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారని తెలిపారు. దీనిపై స్పందించిన సీతక్క నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నీటిని విడుదల చేయించారని చెప్పారు. సాగునీటి విడుదలతో పంటలు ఎండిపోకుండా ఉపశమనం లభించడంతో రైతులు, కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్క , ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని స్పందించిన నాయకత్వానికి ఇది రైతుల కృతజ్ఞతకు నిదర్శనమని వెంకటకృష్ణ అన్నారు. గోవిందరావుపేట అభివృద్ధికి రూ. 25 కోట్ల నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో గోవిందరావుపేట మండల అభివృద్ధికి సుమారు రూ. 25 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు వెంకటకృష్ణ తెలిపారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, మౌలిక వసతులు, కమ్యూనిటీ హాళ్లు, గృహ నిర్మాణాలు తదితర పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ంచెప్పారు. చల్వాయి గ్రామంలో వడ్రంగి, గోసంగి సంఘాలకు కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, గోవిందరావుపేట, చల్వాయి, పస్రా ప్రాంతాల్లో వివిధ కుల సంఘాలు, ప్రజలు కోరిన కమ్యూనిటీ హాళ్లకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. రాబోయే రోజుల్లో నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులు చేపడతామని చెప్పారు. పేదల గృహ నిర్మాణాలతో పాటు మసీదుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందన్నారు. కొత్త రేషన్ కార్డులు.. సన్నబియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని వెంకటకృష్ణ తెలిపారు. గోవిందరావుపేట మండలంలో 1,435 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, సన్నబియ్యం వంటి సంక్షేమ ప్రయోజనాలు అం దుతున్నాయని చెప్పారు.రైతులకు రుణమాఫీ.. రైతు భరోసా రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గోవిందరావుపేట మండలంలో దాదాపు 90 శాతం మంది అర్హులైన రైతులకు రుణమాఫీ ప్రయోజనం అందిందని తెలిపారు. సాంకేతిక కారణాలతో మిగిలిన రైతులకు ఎదురైన సమస్యలను కూడా పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేదల సొంతింటి కలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ప్రజలు ఎదురుచూశారని వెంకటకృష్ణ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోవిందరావుపేట మండలంలో 515 ఇళ్లకు మంజూరు చేశామని, రెండో దశలో మరో 300 ఇళ్లను మంజూరు చేసేందుకు మంత్రి సీతక్క నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులతో పాటు పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గోవిందరావుపేట మండలానికి ఏం చేశారు? కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో ఏం చేసిందో ప్రజల కళ్ల ముందే ఉంది. రైతులకు లక్నవరం నీళ్లు తెచ్చాం.. కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం.. రుణమాఫీ అమలు చేశాం.. పేదలకు ఇళ్లు మంజూరు చేశాం.. కమ్యూనిటీ హాళ్లకు నిధులు తీసుకొస్తున్నాం.. గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నాం." మంత్రి సీతక్క ప్రజా నాయకత్వం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ చొరవ, సహకా రంతో గోవిందరావుపేట మండలానికి మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని పాలడుగు వెంకటకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు కనతల నాగేందర్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామ్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు చింత క్రాంతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భైరి అభిలాష్, మాజీ ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, గుండెబోయిన నాగమణి - అనిల్ యాదవ్, కాడబోయిన రవి, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, భూక్య రాజు తో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# దళిత వ్యతిరేకి బీ ఆర్ ఎస్ పార్టీ...అధికారం కోల్పోయామనే అక్కసుతో
# దళితుల పట్ల సంస్కార హీనంగా ప్రవర్తించిన బిఆర్ఎస్ ఎంఎల్సీ తాత మధు.

**గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి.**





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 2 ( లోకల్ గైడ్ ):** శాసనసభ స్పీకర్ పై పరుష పదజాలంతో దూషించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు ని తక్షణమే సస్పెండ్ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్సీ తాత మధు దిష్టిబొమ్మను దగ్ధం చేసి చావు డప్పు కొట్టి నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర దళిత విభాగం పిలుపు మేరకు గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొంకని విజయ్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న కించపరిచే మాటలు మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ కి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నతమైన పవిత్ర పీఠంపై ఆసీనులై ఉన్న దళిత బిడ్డ...గౌరవ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై దొరల గడిల బానిస ఎమ్మెల్సీ తాతా మధు ఇష్టానుసారంగ నోరుపారేసుకోవడం బిఆర్ఎస్ పార్టీ యొక్క దళిత వ్యతిరేక వైఖరికి అహంకారానికి నిదర్శనం...అధికారం కోల్పోయామనే అక్కసుతో ..దళిత నాయకత్వం ఎదుగుతుంటే చూసి ఓర్వలేక రాజ్యాంగ వ్యవస్థలను కించపరిచేలా మాట్లాడటం బిఆర్ఎస్ పార్టీ సంస్కారహీనత కు పరాకాష్ట... స్పీకర్ తల్లిని అవమానించేలా మాట్లాడటం అందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నాం. మనందరం ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా మనం వ్యవహరించాలి. ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలిఇది అత్యంత తీవ్రమైన నేరం. సభా ప్రాంగణంలో సభాపతి పై అంత అభ్యంతరకరమైన భాష. సభాపతి గారిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానిస్తూ మాట్లాడారు. ఇది కేవలం దళితులకు జరిగిన అవమానం కాదు. ఇది అందరికీ జరిగిన అవమానం..ఇది తెలంగాణ చరిత్రలో చీకటి రోజు అని, ఇది కేవలం స్పీకర్ కి కాదు 4 కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి జరిగిన అవమానమని అన్నారు. భారతదేశ చరిత్రలో ఏ చట్టసభల్లోనూ ఇలాంటి దుర్మార్గమైన, హేయమైన సంఘటన జరగలేదని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి సభ్యుడు మాట్లాడాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఇంతటి దుర్మార్గమైన మాటలు ఎవరూ మాట్లాడకూడదు....సభా మర్యాదను కించపరిచిన సభ్యుడిని వెంటనే అనర్హుడిగా ప్రకటించాలని, ప్రతిపక్ష నాయకులు సభకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు...అసెంబ్లీ కి రాకుండా వారిని ప్రోత్సహించిన బిఆర్ఎస్ ప్రతి పక్షనేత కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు.. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు క్యారగారి శ్రీధర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుకొత్త కురుమ శివకుమార్. రాచర్ల వెంకటేశ్వర్లు.మంకాల దాసు.కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గౌస్ పాషా.సింగల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కురుమ మంగమ్మ.కౌన్సిలర్స్ నీలం భాను బాబు.దారు రాఘవేందర్...దొంతరమోని భార్గవి రాజు.రామదాస్ నాయక్.మార్కెట్ డైరక్టర్ మహేష్ గౌడ్ , బుగ్గ రాములు .కోడూరు రమేష్.ఈగల రాములు.ఏర్పుల రాజు,సతీష్,సత్య వాణి.ప్రేమ్...రమాకాంత్ రెడ్డి... రామకృష్ణ, యాదవ్.భానుసుమన్. కిరణ్.నగేష్.అయాన్.ఇమ్రాన్. తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై నోరు పారేసుకుంటే..
# చట్టం ఊరుకోదు!...అజ్మీర నరేష్ కుమార్ డిమాండ్

**అనుచిత వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి కఠిన చర్యలు తీసుకోవాలి**




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 8, లోకల్ గైడ్ న్యూస్ :** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై హైదరాబాద్‌లో చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను తెలంగాణ పోలీస్ శాఖ సుమోటోగా స్వీకరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర నరేష్ కుమార్ డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌పై తీవ్ర పదజాలంతో వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా బాధించిందని ఆయన అన్నారు. వివిధ వార్తా మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమైన వీడియోలు, వ్యాఖ్యలను పోలీసులు పరిశీలించి సుమోటోగా కేసు నమోదు చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరిచేలా వాట్సాప్, సామాజిక మాధ్యమాల ద్వారా అవమానకర పోస్టులు పెట్టడం, ఇతరుల సమక్షంలో అగౌరవపరచడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని నరేష్ కుమార్ తెలిపారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం, పోలీస్ శాఖ తక్షణమే స్పందించాలని అజ్మీర నరేష్ కుమార్ కోరారు.

## "మట్టి వినాయకుడినే పూజిద్దాం.. ప్రకృతిని కాపాడుదాం!"

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 8 ఆమనగల్లు:** రాబోయే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి నియోజకవర్గం, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలు, హానికరమైన రసాయన రంగుల వినియోగం వల్ల చెరువులు, కుంటలు కలుషితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన సంప్రదాయాన్ని, ప్రకృతిని కాపాడుకోవాలంటే స్వచ్ఛమైన మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని సూచించారు. పూర్వం నుంచి మన పూర్వీకులు మట్టి విగ్రహాలనే పూజించేవారని, మట్టి వినాయకులను పూజించి నిమజ్జనం అనంతరం ఆ మట్టి తిరిగి ప్రకృతిలో కలిసేలా చేయడం ద్వారా భక్తితో పాటు పర్యావరణ బాధ్యతను కూడా నిర్వర్తించినవారమవుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆ గణనాథుని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.

# శాసన కర్తలు సమాజానికి ఏ మెసేజ్ ఇస్తున్నారు..

**శాసనసభ గేటు ముందు సంఘటన ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు**
**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి. వేణు గోపాల్**



నారాయణపేట సెప్టెంబర్ 8:చట్టాలు చేసే శాసనస భ్యులే శాంతి భద్రతలు కాపాడే పోలీసులపైనే దాడి కి దిగడం సిగ్గుచేటనీ శాసన కర్తలు సమాజానికిఎలాంటి మెసేజ్ ఇస్తున్నారని నారా యణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బి.వేణుగోపాల్ ఒక ప్రకటనలోప్రశ్నించారు.అందుకు దినపత్రికలలో వచ్చి న ఫోటోలే సాక్ష్యమని తెలిపారు ఒక ఫోటోలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పోలీసును నెట్టేస్తూ, పళ్ళు కొరుకుతూ, పిడికిలి బిగిం చి కొట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టంగా కనిపి స్తోందన్నారు.మరో ఫోటో లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే నవీన్ రెడ్డి విధి నిర్వహణ లో ఉన్న పోలీసు కాలర్ పట్టుకుని లాగుతున్న దృ శ్యం ఉందన్నారు. అంతేకాకుండా స్పీకర్ ని ఉద్దేశించి అనరాని మాట లు మాట్లాడి, సభా మర్యా దను మంటగలిపారనీ విమర్శించారు. జుగుప్సా కలిగించే భాష విధి నిర్వహ ణలో ఉన్న పోలీసు కాలర్ పట్టుకుని, నెట్టేసిన శాసన సభ్యులే రేపు పొద్దున్న ఏదైనా సమస్య వస్తే అదే పోలీసుల దగ్గరకు వెళ్లి "మాకు రక్షణ కల్పించండి అని వెళ్తారు.అప్పుడు ఇదే భాష ఇదే దౌర్జన్యం వారి మీదే వేరే వాళ్ళు ప్రయోగిస్తే పోలీసులు కూడా "మీరు మా కాలర్ పట్టుకున్నారు కదా మేమెందుకు రక్షణ ఇవ్వాలి" అని అంటే ఏ సమాధానం చెబుతారని ప్రశ్నించారు.ఆదర్శంగా నిలవాల్సిన వారే చట్టసభలో ఉండి చట్టాలు చేసేవారే ఇలా పోలీసుల మీద దాడి చేస్తే రేపు సామాన్య ప్రజలు ఏం నేర్చుకుంటారనీ అన్నారు. శాసనసభ్యుడే పోలీసు కాలర్ పడితే రేపు వీధిలో ప్రతి ఒక్కరూ పోలీసు కాల ర్ పట్టుకుంటారు. ఇది మరింత దారుణమైన సంఘటనలకు దారి తీస్తుందనీ ఆందోళన వ్యక్తం చేశారు. శాంతి భద్రతలు పూర్తిగాకుప్పకూలుతాయనీ అన్నారు.అందుకే ఇది ఒక్క పోలీసుపై దాడి కాదు వ్యవస్థపైనే దాడి అన్నారు. ఈ రోజు పోలీసును అవమానిస్తే రేపు ప్రజలకు రక్షణ ఉండదు.చట్టాన్ని కాపాడాల్సిన వారే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే రేపు చట్టం ఎవరినీ కాపాడలే దనీ పేర్కొన్నారు.

ఫోటో రైట్ అప్:7.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి. వేణు గోపాల్

## యువతకు ఉద్యోగ బాట చూపుతున్న ఐక్యత ఫౌండేషన్

**జాబ్ డ్రైవ్!"సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో భారీగా ఉద్యోగ అవకాశాలు**

**లోకల్ గైడ్ఆమనగల్లు సెప్టెంబర్8: :** యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ తదితర కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ ద్వారా 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలు, పురుషులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ముఖ్యంగా మహిళలకు ఎక్కువగా అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలతో పాటు బస్సు సౌకర్యం, భోజన వసతి కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగం కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ విద్యార్హత సర్టిఫికెట్లు, బ్యాంక్ పాస్‌బుక్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, వాటి జిరాక్స్ ప్రతులతో సిద్ధంగా ఉండాలని నిర్వాహకులు సూచించారు. ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ వివరాలను ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూ తేదీ, వేదిక వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. మరిన్ని వివరాలకు 9848244119 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## రైతు వేదికలో సన్న రకాల వరి సాగు నమోదు పత్రాల స్వీకరణ



**మాగనూర్, సెప్టెంబర్ 8:** మాగనూర్ మండల కేంద్రం లోని రైతు వేదికలో మంగ ళవారం జిల్లా వ్యవసాయ అధికారి యం. సక్రియ నాయక్ రైతుల నుండి ప్రభుత్వం నిర్దేశించిన 7 రకాల సన్న రకాల వరి సాగుకు సంబంధించిన నమోదు పత్రాలను స్వీక రించారు. ఈ సందర్భంగా రైతులు సన్న రకాల వరి సాగు నమోదు విషయంలో ఎలాంటి ఆలస్యం చేయ కుండా నిర్దేశిత విధానంలో తమ వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు విత్తనం కొనుగోలు చేసిన బిల్లు, పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతుల ను డీలర్‌కు అందించి, తమ సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. కౌలు రైతులు భూ యజ మానికి సంబంధించిన పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతిని డీలర్‌కు అందించి, సన్న రకాల వరి సాగు వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. సొంత విత్తనాలు లేదా కే.వి.కే ద్వారా పొందిన విత్తనాలు వినియోగించే రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధి కారి ను సంప్రదించి, వెంట నే సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించు కోవాలనీ సూచించారు. డీలర్ ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోతే రైతులు ఆల స్యం చేయకుండా సంబం ధిత వ్యవసాయ అధికారిని సంప్రదించి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ నెల10 తేదీ వరకుసన్న రకాల వరి సాగు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉన్నందున, అర్హత కలిగిన రైతులందరూ చివరి తేదీ కోసం వేచి చూడకుండా వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, ఏ ఈ ఓ పవన్ కుమార్, డీలర్లు రైతులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 8.సన్న రకం వరి సాగు వివరాలు సేకరిస్తున్న అధికారులు

## రాష్ట్రంలో ప్రజా పాలన కాదు..రాక్షస పాలన

**విద్యార్థుల భవిష్యత్తు తో ఆటలు వద్దు**

**కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్**



**నారాయణపేట సెప్టెంబర్ 8:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యా న్ని పూర్తిగా అపహాస్యం చేస్తూ, నిరంకుశ, నిర్బంధ రాక్షస పాలన సాగుతున్నది అని కేంద్ర ప్రభుత్వ న్యాయ వాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో మండిపడ్డా రు. విద్యార్థుల భవిష్యత్తు అగాధంలో పడిందని, ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యా ర్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలియజేయాలని, ప్రభుత్వానికి కనువి ప్పు కలిగేలా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుని,రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర జిల్లా నాయకులను ఎక్కడికక్కడ అరె స్టు చేయడం అత్యంత దుర్మార్గపు చర్య అని తీవ్రం గా ఖండించారు. నిరసన తెలిపే రాజ్యాంగబద్ధమైన హక్కును కాల రాస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్య లపై గళమెత్తితే అణచి వేయడమే లక్ష్యంగా, రాజ్యాంగ విరుద్ధమైన పాల న సాగిస్తున్నారన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడ మే పనిగా కాంగ్రెస్ ప్రభు త్వం పెట్టుకుందన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడు తున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం వెనుక ప్రభుత్వ భయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అక్రమ అరెస్టులకు బీజేపీ భయప డబోదనీ అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం బకాయి పడ్డ 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్య ను తక్షణమే పరిష్కరించ కపోతే, విద్యార్థుల పక్షాన బీజేపీ ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుంద ని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఫోటో రైట్ అప్: 1.రఘువీర్ యాదవ్

## 69 వ రోజు లయన్స్ క్లబ్ 'అన్నదానం'



**నారాయణపేట సెప్టెంబర్ 8:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం 69వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది. లైన్ బాలకి షన్ కుమారుడు జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్ చేశారు. స్థానిక సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు దారులకు అన్నదాన కార్య క్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడు తూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భట్టా డ్ ,శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైట్అప్:2 .అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

## అక్షరాస్యతతోనేసాధికారత

**ప్రతి ఒక్కరూ అక్షరాస్యు లు కావాలి**

**జిల్లా కలెక్టర్ ప్రియాంక.**



**నారాయణపేట సెప్టెంబర్ 8 :** అక్షరాస్యత అనేది కేవ లం చదవడం, రాయడం మాత్రమే కాదని, అది వ్యక్తి జీవితాన్ని మార్చే శక్తి అని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన అక్షరాస్యత ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రారంభించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సత్య నారాయణ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువు మనిషికి జ్ఞానం, ఆత్మవిశ్వా సం, స్వావలంబనను అందిస్తుందని తెలిపారు. నారాయణపేట జిల్లాలో అక్షరాస్యత శాతం 49.93 శాతం మాత్రమే ఉందని, పురుషుల అక్షరాస్యత 60.32 శాతం కాగా, మహి ళల అక్షరాస్యత 39.72 శాతంగా ఉందని కలెక్టర్ తెలిపారు. మహిళల అక్ష రాస్యతలో ఉన్న అంతరా న్ని తగ్గించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నా రు. మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల సహకారంతో మహిళలనుఅక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతు న్నామని తెలిపారు. ప్రస్తు తం అమలులో ఉన్న ఉల్లా స్ కార్యక్రమం ద్వారా నిరక్ష రాస్యులను గుర్తించి, వారికి చదవడం, రాయడం, ప్రాథ మిక గణిత నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తు న్నామని చెప్పారు. గుర్తించి నఅభ్యాసకులందరినీ సెప్టెంబర్‌లో నిర్వహించ నున్న ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి / ఎన్ ఐ వో ఎస్ పరీక్షకు సిద్ధం చేయాలని అధికారు లను ఆదేశించారు. జిల్లా అధికారులు, విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, స్వయం సహాయక సంఘా లు, వాలంటీర్లు, ప్రజలు సమన్వయంతో పనిచేసి అక్షరాస్యత లక్ష్యాలను సాధించాలని సూచించారు. "ప్రతి ఒక్కరు చదువుకోవా ...ప్రతి మహిళ అక్షరాస్యురాలు కావాలి... ప్రతి గ్రామం సంపూర్ణ అక్షరాస్యత వైపు అడుగులు వేయాలి. చదువు ఉంటేనే అభివృద్ధి అక్షరా స్యత ఉంటేనే సాధికారత" అని కలెక్టర్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాను అక్షరాస్యతలో ముందంజ లో నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమిష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవిం దరాజు, డీఆర్డీవో వెంకట్రా ములు, డీపీ ఆర్ వో రషీద్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎం ఈ వో బాలాజీ, ఉల్లాస్ ప్రోగ్రాం జిల్లా కోఆర్డి నేటర్ రఘునాథ్, శివకు మార్, ఏ పీ ఎం నారాయ ణ, వివిధ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: 3.ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్

## మరికల్ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట సెప్టెంబర్ 8 :** మరికల్ తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవా రం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాల య పరిధిలో కొనసాగుతు న్న కార్యకలాపాలపై తహ సిల్దార్ రామ్‌కోటిని వివరా లు అడిగితెలుసుకున్నారు. భూ భారతి కింద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, రెవె న్యూ శాఖకు సంబంధించిన ఇతర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ దర ఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరి ష్కరించాలని అధికారుల ను ఆదేశించారు. భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవం తం చేయాలని సూచించా రు. కొత్తగా నిర్మించిన సమీ కృత మండల కార్యాలయ భవనం పరిసరాల్లో, ముఖ్యంగా ప్రహరీ చుట్టూ అపరిశుభ్రత నెలకొని ఉండ టంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయ పరిసరాలను ఎప్పటికప్పు డు పరిశుభ్రంగా ఉంచుకో వాలని అధికారులను ఆదే శించారుమండలంలో చేప డుతున్న వీ.ఓ. భవన నిర్మా ణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని ఎంపీడీఓ పృథ్వీరాజ్‌కు కలెక్టర్ సూచించారు. నిర్మాణ పను ల పురోగతిని ఎప్పటికప్పు డు పర్యవేక్షించి, నిర్దేశిత సమయంలో పనులు పూర్త య్యేలా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు.

ఫోటో రైట్ అప్: 4.తహశీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్

## రాష్టాన్ని సంక్షోభం లోకి నెట్టిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ ఎస్ పథకాలకు మంగళం పాడారు.**

**రేవంత్ ప్రభుత్వం పతనం కావడం తథ్యం.**

**కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం.**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .**





**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 8:** రాష్టాన్ని సంక్షోభం లోకి నెట్టిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కావడం ఖాయమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాస గృహంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు ఇంతియాజ్ ఇసాక్ తో కలసి విలేకర్ల తో మాట్లాడుతూ 6గ్యారంటీలు ,13డిక్లరేషన్లు, 420హామీలు, నూరు రోజుల్లో ఇస్తామని వెయ్యి రోజులైనా అమలు చేయలేదన్నారు. రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూర్తి హామీలను నమ్మి ప్రజలు నేడు హరిగోస పడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడం వల్ల బీఆర్ఎస్ 8రోజుల నిరసన కార్యక్రమం చేపట్టగా లక్షలాదిగా ప్రజలు రోడ్ల మీదికి వచ్చి ప్రభుత్వంపై తమ నిరసన వ్యక్తం చేశారన్నారు. ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా పోషించడం జరిగిందన్నారు. సంపూర్ణమైన క్యాబినెట్ లేని ప్రభుత్వంగా చరిత్రలో నిలిచింద న్నారు. విద్యాశా ఖ ఘోరంగా విఫలమైందన్నారు. పాలిటెక్ని క్ 97జి.ఓ ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురుకులాలలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆకునూరి మురళి కమిషన్ నివేదిక అమలు చేయలేక బుట్ట దాఖలు చేసిందన్నారు. హోం, మునిసిపల్, విద్యా శాఖలను దగ్గర పెట్టుకొని విపరీతమైన అవినీతి పాల్పడుతున్నాడని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలతో అభివృద్ధి పాతాళం లోకి పోయిందని ఆయన ఎద్దేవా చేశారు . రైతుల సంక్షేమం గాలికి వదిలేయడంతో ఒక్క యూరియా బస్తా కోసం రోడ్లపై పడిగాపులు కాస్తున్నారని ఆయన చెప్పారు. యూరియా యాప్ ద్వారా రైతుల నోట్లో మట్టి కొట్టారని, పెంచుతామన్న రైతు బంధుకు దిక్కులేదని,రైతు భీమాకు మంగళం పాడారని ఆయన ధ్వజమెత్తారు.

హామీలు అడిగితే అక్రమ అరెస్టులా..

హైదరాబాద్ లో బీ ఆర్ ఎస్ నాయకుల అరెస్ట్ కు నిరసనగా వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఈ ధర్నా నుదేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయమని అడుగుతే అరేస్ట్ చేయడం దారుణమన్నారు. మహిళా ఎమ్మెల్యేలను అవమానించిన రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు అక్రమంగా అరెస్టు చేసిన ఎంఎల్ సీ లను భేషరతుగా విడుదల చేయాలన్నారు . అసెంబ్లీ సాక్షిగా నిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ న్నారు. ప్రజాస్వామ్యంలో చీకటిరోజులని మాజీ మంత్రి నిప్పులు చెరిగారు. అక్రమంగా అరెస్టు చేసిన ఎంఎల్ సీ తాత మధు ,నవీన్ రెడ్డిలను బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నాలో బీ ఆర్ ఎస్ నాయకులు ప్లే కార్డులు పట్టుకుని నిరసన తెలుపుతూ ధర్నా చేశారు. ఈ దర్నా లో గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, వాకిటిశ్రీధర్, పలుసరమేష్ గౌడ్, గంధం.పరంజ్యోతి, సుగూర్ రాము, వేణుగోపాల్ త దితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రజాప్రతినిధులపై నిర్బంధమా?

**కాంగ్రెస్ వైఖరిపై భగ్గుమన్న అశ్వారావుపేట**

**సబిత, సునీతలపై దౌర్జన్యం, దూషణలను**

**ఖండిస్తూ బీఆర్ఎస్ మహాధర్నా**

**రింగ్ రోడ్ కూడలిలో ఉద్రిక్తత.. అడ్డుకున్న**

**పోలీసులతో నేతల వాగ్వాదం**

**అంబేద్కర్ సాక్షిగా కాంగ్రెస్ ప్రజావ్యతిరేక**

**పాలనపై నిరసన గళం**






**లోకల్ గైడ్ ?: అశ్వారావుపేట :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ పోకడలు, ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్రలపై బీఆర్ఎస్ శ్రేణులు కన్నెర్రజేశాయి. పార్టీ శాసనసభ్యులతో పాటు సీనియర్ మహిళా ప్రజాప్రతినిధులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని, వారి పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించడాన్ని ఖండిస్తూ అశ్వారావుపేట మండల కేంద్రం నిరసనలతో దద్దరిల్లింది. కాంగ్రెస్ నేతలు మహిళా ఎమ్మెల్యేలపై అసభ్య పదజాలంతో చేసిన దూషణలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. అంబేద్కర్ పాదాల చెంత ఆక్రోశం కాసాని పద్మ, కౌన్సిలర్ ఉదయజ్యోతి నేతృత్వంలో స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న మహిళా నేతలు, కార్యకర్తలు బాబాసాహెబ్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో రాజ్యాంగ హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం యథేచ్ఛగా కాలరాస్తోందని, నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కూడా లాక్కొని పోలీసుల ద్వారా రాజ్యమేలుతోందని నేతలు దుయ్యబట్టారు. చట్టసభల్లో ప్రజల పక్షాన నిలిచే మహిళా నేతలకే భద్రత, గౌరవం లేకపోతే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

?రింగ్ రోడ్ కేంద్రంగా హోరెత్తిన ఆందోళన

అనంతరం అశ్వారావుపేట ప్రధాన రింగ్ రోడ్డు కూడలికి భారీ ర్యాలీగా చేరుకున్న బీఆర్ఎస్ శ్రేణులు రహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్ స్తంభించి ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఆందోళనకారులను బలవంతంగా చెదరగొట్టేందుకు ప్రయత్నించినప్పటికీ, నాయకులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. పోలీసుల వలయాన్ని ఛేదిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తే అరెస్టులతో బెదిరించడం పాలకుల అసహనానికి నిదర్శనమని, రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూక్యా ప్రసాద్, జుజ్జురపు శ్రీరామ్ మూర్తి, వగ్గెల పూజా, సత్యవరపు సంపూర్ణ, గుడవర్తి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు సోడెం భారతి, మిద్దిన వెంకట నరసమ్మ, తోట వెంకటమ్మలతో పాటు కొనసోతు నవీన్, రహీం మునీషా, ఇస్లావత్ లక్ష్మి, ఆరేపల్లి సౌజన్య, మోటూరి మోహన్, ఎస్.కె. రఫీ, శెట్టిపల్లి రఘురాం, బుద్దె పద్మ, జాక్కం బలరాం, జుజ్జురపు రాంబాబు, నార్లపాటి చిన్న అబ్బాయి, గంధం ఆనంద్, బానోత్ ఆదిలక్ష్మి, బానోత్ జ్యోతి, నార్లపాటి అనిల్, కొనసోతు తిరుపతమ్మ, భూక్యా ఉమా, భూక్యా పద్మ, సెగ్గెం రవి, బాలికొండ కిరణ్, అఖిల్, సోమని రమేష్, మందపాటి రవి, రాయల్ భరత్ తదితరులు, పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ఏ ఒక్క ఓటు జాబితాలో మిస్ కావొద్దు

**నోటీసుల జారీ, ధృవీకర ణ, డాక్యుమెంట్ల అప్‌లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ ప్రియాంక.**



**నారాయణపేట సెప్టెంబర్ 8 :** ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి అర్హత కలిగిన ఏ ఒక్క ఓట రు కూడా జాబితాలో మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం ధన్వాడ మండల కేంద్రంలో ని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియపై సంబంధిత ఎన్ని కల అధికారులు, ఏ ఈ ఆర్ వో లు, బీ ఎల్ వో లతో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రతిరోజూ ఎన్ని నోటీసులు జారీ చేస్తున్నా రు, ఎంతమంది నుంచి అవసరమైన డాక్యుమెంట్లు స్వీకరిస్తున్నారు, ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నా యి అనే వివరాలను నిరం తరం పర్యవేక్షించాలని సూచించారు. నోటీసు జారీ చేసిన వెంటనే సంబంధిత ప్రక్రియను పూర్తి చేసి, వివ రాలను యాప్‌లో ఎలాంటి జాప్యం లేకుండా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

అభ్యర్థి తప్పనిసరిగా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేని సందర్భాల్లో నిబంధనల మేరకు క్షేత్ర స్థాయిలోనే ధృవీకరణ ప్రక్రి య చేపట్టాలని తెలిపారు. అవసరమైన ఫోటోలు, ధృవీకరణ వివరాలను సక్రమంగా నమోదు చేయా లని సూచించారు. ప్రతి ఏ ఈ ఆర్ వో కు కేటాయిం చిన పోలింగ్ స్టేషన్ల సంఖ్య, వాటి పరిధిలో ఉన్న పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ఫాలోఅప్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. బీ ఎల్ వో డిక్లరేషన్, ధృవీకరణ ప్రక్రి య సక్రమంగా జరుగుతు న్నదా లేదా పరిశీలించా లని, నిబంధనల ప్రకారం అవసరమైన చోట అభ్యర్థి/ఓటరుతో పాటు సంబంధి త ఇన్‌చార్జి, బీ ఎల్ వో కలిసి గ్రూప్ ఫోటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తు న్నారా అని తనిఖీ చేయాల ని సూచించారు. అవస రమైన 11 రకాల డాక్యు మెంట్లలో నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఒక చెల్లుబాటు అయ్యే డాక్యు మెంట్ సమర్పించినా, దాని ని పరిశీలించి తదుపరి ప్రక్రి య చేపట్టాలని తెలిపారు.

అదేవిధంగా అన్ మ్యాప్డ్ ఓటర్ల వివరాలను ప్రత్యేకం గా పరిశీలించాలని, మ్యాపింగ్ ఎందుకు పూర్తి కాలేదో కారణాలను గుర్తిం చి వెంటనే పరిష్కరిం చాలని ఆదేశించారు. అన్ మ్యాప్డ్ కేసులతో పాటు ఇతర రకాల నోటీసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను కూడా స్పష్టంగా గుర్తించి, వాటిపై నిర్దిష్ట కార్యాచరణ చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కొంత మంది ఓటర్లను నేరుగా అడిగి వారి ఓటరు వివ రాలు సంబంధిత పోలింగ్ స్టేషన్‌కు సక్రమంగా మ్యాపింగ్ అయ్యాయా లేదా జిల్లా కలెక్టర్ తెలుసు కున్నారు. ఓటరు జాబితా పరిశీలనలో వేగం, ఖచ్చిత త్వం, పారదర్శకతకు ప్రాధా న్యత ఇస్తూ, అర్హత కలిగిన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయా లని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.

ఫోటో రైట్ అప్: 5.సర్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

## పదోన్నతి ఉత్సాహంతో పాటు బాధ్యతను పెంచు తుంది

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట సెప్టెంబర్ 8:ప్రజలకు బాధ్యతాయు తంగా సేవలందిస్తే సమా జంలో పోలీసుల పట్ల గౌర వ మర్యాదలు పెరుగుతా యని పదోన్నతి ఉత్సా హంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ధన్వాడ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూన్న సుదర్శన్ రావు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది నారాయణపేట జిల్లాకు పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. మంగళవారంజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నీ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన సుదర్శన్ రావు కు పదో న్నతి పట్టీలను అలంకరించి అభినందనలు తెలియ జేసారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి ఉత్సాహంతో పాటు మరిం త బాధ్యత పెంచుతుందని అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీ సుల పట్ల భరోసా, నమ్మకా న్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిల వాలని ఎస్పీ తెలియ జేశారు.

ఫోటో రైట్ అప్: 6.పదోన్నతి పొందిన కానిస్టేబుల్ ను అభినందించిన ఎస్పి.

## 100 రోజుల హామీలు 1000 రోజులైనా అమలు చేయరా?

**అంబేద్కర్ సాక్షిగా కాంగ్రెస్ మోసాలను ఎండగడతాం**

**ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా?**

**అశ్వారావుపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం.. భారీ ర్యాలీ**



**లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట :** అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 6 గ్యారెంటీలు, 420 హామీలు నెరవేరుస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్, వెయ్యి రోజులు గడుస్తున్నా ప్రజలను నిలువునా వంచిస్తోందని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, 420 మోసాలకు నిరసనగా బీఆర్ఎస్ చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమాల ముగింపు సందర్భంగా మంగళవారం అశ్వారావుపేట మండల కేంద్రంలో గులాబీ శ్రేణులు కదం తొక్కాయి. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన అనంతరం, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో రాక్షస పాలన రైతులు, కౌలు రైతులు, మహిళలు, యువత, వృద్ధులు ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ప్రజలకు దక్కాల్సిన హక్కులను తుంగలో తొక్కి ప్రజాపాలన పేరిట రాక్షస పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. హామీల అమలును ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ సర్కార్ అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మహిళా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ లోపల, బయట దాడులకు తెగబడటం కాంగ్రెస్ దిగజారుడుతనానికి పరాకాష్ట అని, ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అధికారులూ ఖబడ్దార్! కొందరు అధికారులు కాంగ్రెస్ తొత్తుల్లా వ్యవహరిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్నారని మెచ్చా నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, చట్టాన్ని ఉల్లంఘించి అధికార పార్టీ మెప్పు కోసం పనిచేసే అధికారులు భవిష్యత్తులో తీవ్ర మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ?తక్షణమే ఆరు గ్యారెంటీలను, 420 హామీలను బేషరతుగా అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి రాష్ట్రవ్యాప్త మహా ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, రైతు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


## 33 నెలల్లోనే ఉన్న పథకాలను తీసేసింది ఈ కాంగ్రెస్.. గణేష్ యాదవ్..

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 8 :** వెయ్యి రోజుల పాలన పూర్తి అవుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను ఊడగొట్టి, వారు ప్రకటించిన పథకాలను ప్రజలకు అందించకుండా రాజకీయ పబ్బం గడుపుతుందని జైనథ్ మండల నాయకులు గణేష్ యాదవ్ అన్నారు. మంగళవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జోగు రామన్న గారి ఆదేశానుసారం జాగ్రత్త మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జైనథ్ బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 33 నెలలలో వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న ప్రజలకు అందాల్సిన ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అందించడం, లేదని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం,, షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా, రైతులకు అందుబాటులో యూరియా మందులు, ఎరువుల ధరలు కరిగిపోయి కనీసం రైతులకు ఎరువులు కూడా అందించాలని అసమర్ధ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులు ప్రజా సంక్షేమం కోరుకున్న రోజులో మళ్లీ కెసిఆర్ ప్రభుత్వంలోనే సాధ్యమైతాయని ప్రతి ఒక్కరూ కెసిఆర్ ప్రభుత్వం తిరిగి రావాలని కోరుకుంటున్నారు అన్నారు.. ఈ కారేక్రమం లొ నితిన్ రెడ్డి, సోమా రామ్ రెడీ, ఉషన్న, అవినాష్, బొల్లి గంగన్న, పుంద్రు వెంకట్ రెడీ. దుమ్మాలా దేవన్న, చిన్న లాస్మన్న, కొప్పుల దేవన్న, దాన్నేపెల్లి సత్య నారాయణ, మకోడా వెంకన్న, బద్దం లచ్చ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

## కొస్గి పాంచ జన్య సంకల్ప సభ స్థల పరిశీలన



**నారాయణపేట సెప్టెంబర్ 8 :** నారాయణపేట జిల్లా కొస్గిలో ఈ నెల 20 న నిర్వహించనున్న టి ఆర్ ఎస్ పాంచజన్య సంకల్ప సభకు సంబంధించి మంగళవారం తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీ ని వా స్ , రా ష్ట్ర నాయకులు,కోరుట్ల ఇంఛార్జి డాక్టర్రఘు,మక్తల్ ఇంఛార్జి వెంకటన్న,ప్రభాకర్ స్థలాన్ని పరిశీలించారు. నారాయణపేట జిల్లా కొస్గిలో ఈ నెల 20వ తేదీన తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో పాంచ జన్య సంకల్ప సభ నిర్వహించ నున్నట్లు పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సభకు తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరు కాను న్నారన్నారు.సభ ఏర్పా ట్లలో భాగంగా కొస్గిలో సమావేశం నిర్వహించే ప్రదేశాన్ని పార్టీ పరిశీలకులు కోరుట్ల పార్టీ ఇంచార్జి డాక్టర్ రఘు, రాష్ట్ర నాయకులు అర్చన సేనాపతి పరిశీలిం చారు. సభకు సంబంధిం చిన ఏర్పాట్లపై నాయకుల కు పలు సూచనలు చేశా రు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీని వాస్ మాట్లాడుతూ, నారా యణపేట జిల్లాలోని తెలం గాణ రక్షణ సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని వర్గా ల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పాంచ జన్య సంక ల్ప సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ నాయకులు రాజా ప్రభాకర్, జిల్లా యువత అధ్యక్షులు మనోజ్ కుమార్ గౌడ్, కొత్తపల్లి పార్టీ అధ్యక్షులు శివశంకర్, మద్దూర్ మండల పార్టీ అధ్యక్షులు మరికంటి రవికుమార్, ఖాజీపూర్ వెంకటప్ప, పల్లెబండ నర్సిములు, మాధవ్, ప్రసాద్, కమ్మరి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, నారాయణ్ రెడ్డి, లాలప్ప, అశోక్, పాకిరప్ప పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:9.సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 8 :** విమానాశ్రయం నిర్మాణ ప్రక్రియలో భాగంగా అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను అత్యంత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో విమానాశ్రయం నిర్మాణ ప్రక్రియపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎయిర్‌పోర్ట్ నిర్మాణ ప్రక్రియ, విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న బాధితులకు సంబంధించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా రైతులు, గ్రామస్థులతో మాట్లాడి, భూసేకరణకు సంబంధించి రేట్లను ఫైనలైజ్ చేసి తదుపరి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఆయా సర్వే నంబర్లకు సంబంధించిన పెండింగ్ దస్తావేజులను త్వరితగతిన పరిష్కరించి, అవసరమైన అదనపు ఎక్స్టెంప్షన్ ప్రపోజల్స్ ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, సర్వే, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రా, ఎస్.రాజేశ్వర్, డిప్యూటి కలెక్టర్ వంశీ కృష్ణ, ఆర్డీవో జగదీశ్వర్ రావు, భూ సర్వే కొలతల శాఖ ఏడి ప్రభాకర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ నీళ్లు సింగరేణికి మళ్లించాల్సిందే!

### ప్రాజెక్టు కాలువలు వెళ్తున్నా.. స్థానిక భూములకు చుక్క నీరు లేదు: సీపీఎం కారేపల్లి మండల కార్యదర్శి కే. నరేంద్ర




కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 8, లోకల్ గైడ్ న్యూస్ : సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు అందించాల్సిందేనని సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తయినా, రాష్ట్రం ఏర్పడి దశాబ్దాలు గడిచినా ఏజెన్సీ మండలమైన సింగరేణికి శాశ్వత నీటి వనరులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం సీనియర్ నాయకుడు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బచ్చుల నంద 15వ వర్ధంతి సభ పాటిమీదగుంపులో జరిగింది. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం సింగరేణి మండలంలోని మధ్యతరగతి, పేద రైతుల భూములు తీసుకుంటున్నప్పటికీ, అదే కాలువల ద్వారా ఈ ప్రాంత భూములకు సాగునీరు అందకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వర్షపు నీరు, చెరువులు, కుంటలు, బోర్లు, బావులపైనే ఆధారపడి గిరిజన, గిరిజనేతర రైతులు వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి మండలంపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని విమర్శించారు. భూ నిర్వాసితుల చట్టం-2013ను అమలు చేయడంతో పాటు సీతారామ ప్రాజెక్టు నీటిని సింగరేణి మండల రైతుల భూములకు అందించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం, భూ సమస్యలపై బచ్చుల నంద చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని నరేంద్ర కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే బచ్చుల నందకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చుల బుజ్జమ్మ పార్టీ జెండాను ఆవిష్కరించారు. సురభాగ దనమ్మ, బచ్చుల వెంకటేశ్వర్లు, బజ్జల వంశీకృష్ణ, బానోతు లాలు, అంగడి వెంకన్న, బచ్చుల బాబు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎల్ఎస్ఏ అధ్యక్షుడిగా సచిన్ నియామకం

### విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### రాష్ట్ర అధ్యక్షుడు కె. బాలునాయక్



**లోకల్ గైడ్/వికారాబాద్:** : తెలంగాణ లీగల్ స్టూడెంట్ అసోసియేషన్ (టిఎల్ఎస్ఏ) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆదికె సచిన్‌ను నియమించారు. ఈ మేరకు టీఎల్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు కె. బాలునాయక్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ లీగల్ స్టూడెంట్ అసోసియేషన్ సంస్థ అభివృద్ధి, న్యాయ విద్యార్థుల సమస్యల పరిష్కారం, సంస్థ లక్ష్యాల సాధనలో భాగంగా ఆదికె సచిన్‌ను వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదికె సచిన్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కె. బాలునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. టీఎల్ఎస్ఏ సంస్థను జిల్లాలో మరింత బలోపేతం చేసి, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

## విద్యార్థులను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 8 :** నేషన్ విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంతో పాటు సమాజానికి ఉపయోగపడే ఆదర్శ పౌరులుగా మలచడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన గురుపూజోత్సవంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ వంటి మారుమూల, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ ప్రైవేట్ పాఠశాలలు విద్యాభివృద్ధికి విశేష సేవలందిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 59 వేల మంది, ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 49 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు సమాజంలో వస్తున్న మార్పులపై పూర్తి అవగాహన లేకపోవచ్చని, ఆ లోటును ఉపాధ్యాయులు పూడ్చి విద్యార్థులకు విలువలతో కూడిన విద్య, జీవన నైపుణ్యాలను అందించాలని సూచించారు.జిల్లా విద్యా పనితీరు సూచీలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రైవేట్ పాఠశాలలు మౌలిక వసతులు, ఉపాధ్యాయుల శిక్షణ, ల్యాబ్‌లు, విద్యార్థుల వివరాలను యూడైస్ ప్లస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పరస్పరం ఉత్తమ విధానాలను పంచుకోవాలని, సైన్స్ పార్కులు, సైన్స్ ఫెయిర్లు తదితర వనరులను పరస్పరం వినియోగించుకోవాలని సూచించారు. డిజిటల్ ప్యానెల్స్, కంప్యూటర్ విద్యతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టూల్స్‌ను వినియోగించి విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, ఉచ్చారణ నైపుణ్యాలను పెంపొందించాలని అన్నారు. థియరీతో పాటు ప్రాక్టికల్ లెర్నింగ్‌కు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాలను ప్రైవేట్ పాఠశాలల్లోనూ అమలు చేయాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, డ్రగ్స్ నివారణ, మానసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థుల ఆసక్తులను గుర్తించి సరైన కెరీర్ మార్గదర్శనం అందించాలని, వారి ప్రవర్తనలో ప్రతికూల మార్పులు లేదా చెడు అలవాట్లు కనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించి కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ సహకరిస్తాయని తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యను బోధించడమే కాకుండా విద్యార్థులను భవిష్యత్ 'నేషన్ బిల్డర్స్'గా తీర్చిదిద్దే బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. జీవితంలో తాము ఏ స్థాయికి చేరుకున్నా, తమ ఎదుగుదలలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని విద్యార్థులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. డ్రగ్స్ సమస్యపై విద్యార్థులకు అవగాహన కల్పించి, వారు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పెరుగుతున్న సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, సైబర్ నేరాల సమాచారాన్ని వారి ద్వారా తల్లిదండ్రులకు చేరవేయాలని సూచించారు. నేరం జరిగిన తర్వాత స్పందించే పోలీసుల కంటే ముందుగానే విద్యార్థుల్లో సత్ప్రవర్తన, విలువలను పెంపొందించడం ద్వారా నేరాల నివారణకు ఉపాధ్యాయులు కీలకంగా దోహదపడగలరన్నారు.అనంతరం ప్రైవేట్ పాఠశాలల్లో ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను కలెక్టర్, ఎస్పీ ప్రశంసాపత్రాలు, మెమెంటోలతో సత్కరించి శాలువాలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా, జిల్లా విద్యాశాఖ అధికారిణి మాధవి, ట్రాస్మా ప్రతినిధులు పవన్‌రావు, ఆదినాథ్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

వినాయక చవితి ఉత్సవాలకు జిల్లాలో

డి.జె ఏర్పాటుకు అనుమతులు లేవు.

ప్రజలకు,వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా

విగ్రహాలను రోడ్డు కు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలి.

సోషల్ మీడియా పై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు.

వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు https://policeportal.tspolice.gov.in/index.htm నందు వివరాలు పొందుపరచాలి .

ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలి.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



**నల్ల నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుత వాతావరణం భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం కలిగించే లౌడ్ స్పీకర్లు,డి.జె లకు అనుమతి లేదని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. డి.జే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపల వద్ద గాని ఊరేగింపులకు గాని డి.జేలు ఏర్పాటు చేయకూడదని అన్నారు.గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఎవరైనా నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలకు మరియు ఇతర ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగేలా చేయరాదు అన్నారు.మండప నిర్వాహకులు ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డు కు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలనీ సూచించారు.సోషల్ మీడియాలో ఇతర మతాల వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని సోషల్ మీడియా పై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మండప నిర్వాహకులు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు హ్ట్టజూం://జూశీశ్రీఱషవజూశీతీఝశ్రీ.ంజూశీశ్రీఱవ.స్త్రశీఙ.ఱఅ/ఱఅఫవఞ.ష్ట్రఎ నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి చూచనలు పాటిస్తూ సహకరించగలరని కోరారు.

గణేష్ మండప నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు. మండపం ఏర్పాటు చేయు స్థలం వారి యాజమానుల అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివ రాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో మంచి నాణ్యత గల స్టేజ్ , షెడ్ ఏర్పాటు చేయవలెను. గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకుని, మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం సూచనలు చేస్తారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలి. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 112 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు, ఎవ్వరికైనా ఎల ాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 112 కి సమాచారం అందించాలి.

## అశ్వారావుపేటలో ఉద్రిక్తత, ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనానికి కాంగ్రెస్ యత్నం

### స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

### దిష్టిబొమ్మను అడ్డుకున్న పోలీసులు





**లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట :** తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులతో తోపులాట.. కాంగ్రెస్ ఆగ్రహం రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని కించపరిచేలా ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు ఆయన దిష్టిబొమ్మతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తాతా మధు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఆయనను తక్షణమే శాసనమండలి నుంచి సస్పెండ్ చేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా.. ఎలాంటి ముందస్తు అనుమతులు లేవంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి దిష్టిబొమ్మను స్వాధీనం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. రాజ్యాంగ విలువలను కాలరాస్తే ఊరుకోం ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ ముఖ్య నేతలు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతమైన శాసనసభ స్పీకర్ పదవి గౌరవాన్ని దిగజార్చేలా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. రాజకీయ విమర్శల పేరిట రాజ్యాంగబద్ధ పదవులపై బురదజల్లితే సహించేది లేదని హెచ్చరించారు. తాతా మధుపై ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అశ్వారావుపేట మండల అధ్యక్షుడు చెన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రం, నాయకులు తుమ్మ రాంబాబు, నంద్రు రమేష్, జూపల్లి ప్రమోద్, కౌన్సిలర్లు మిండా హరిబాబు, తిరుమలశెట్టి వెంకన్న బాబు, దండబత్తుల ఆదిలక్ష్మి, రాజేశ్వరి, బందారు మహేష్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తాతా మధును భర్తరఫ్ చేయాలి

### అభివృద్ధిని ఓర్వలేకే ఎస్ ఆర్ రెడ్డి ఆందోళన కాంగ్రెస్



**నారాయణపేట సెప్టెంబర్ 8:** దళిత స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ పై అసెంబ్లీ గేటు దగ్గర అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాత మధు ను పదవి నుండి భర్తరఫ్ చేయాలని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తు.దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని మరిచి ఒక దళిత ప్రజా ప్రతినిధిని కించపరిచే విధం గా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమన్నారు. తాతా మధుపై బీఆర్ఎస్ అధిష్ఠానం వెంటనే చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాం డ్ చేశారు.కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన 1000 రోజుల పరిపాలన లో నారాయణపేట నియో జకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి ఆధ్వర్యం లో అనేక సంక్షేమ కార్యక్ర మాలు,వందల కోట్ల రూపా యల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాంగ్రె స్ నాయకులు తెలిపారు. రహదారులు, తాగునీరు, సాగునీరు,ఇందిరమ్మ గృహ నిర్మాణం,విద్య,వైద్యం,మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోం దన్నారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేస్తూ నియోజకవ ర్గాన్ని అభివృద్ధి వైపు తీసు కెళ్తున్న ఎమ్మెల్యే డా.చిట్టెం. పర్ణికా రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కుంభం. శివకుమా ర్ రెడ్డి లు చేస్తున్నా అభివృ ద్ధి పనులను చూసి మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్. రాజేంద ర్ రెడ్డి ఓర్వలేక వరుస ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారని విమ ర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యలను పట్టించుకోని వారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభి వృద్ధిని అడ్డుకునే ప్రయ త్నం చేయడం హాస్యాస్ప దమన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మాజీ చైర్మన్ బండి. వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.సలీం, జిల్లా అధికార ప్రతినిధి వకీల్ సంతోష్, మండల, పట్టణ అధ్యక్షులు కోట్ల. రవీందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ బోయ. శరణప్ప, మున్సి పల్ కౌన్సిలర్లు రాజేష్ ఘాట్, గొల్ల. రవితేజ, కుర్వ మనోజ్, సర్పంచ్ వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు పల్ల. అనిల్, లిఖి రఘుబా బు, శ్యామ్ గోపాల్, కోళ్ల నర్సిములు,నందు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:10.సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు.

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ నాయకులు.



**లోకల్ గైడ్/పెద్దేముల్:** పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీ. మైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మైపాల్ రెడ్డికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




# శాసన సభాపతి పై అసభ్య పదజాలం దుర్మార్గం.

**ఎమ్మెల్సీ తాత మధుపై చర్యలు తీసుకోవాలి.**

**పెద్దేముల్ పోలీసు స్టేషన్లో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు.**




**లోకల్ గైడ్ తాండూర్:** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అసభ్య పదజాలం దుర్మార్గం అని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు,అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధుపై చర్యలు తీసుకోవాలంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు పెద్దేముల్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎల్లారెడ్డి,మల్లేశం, నసీరుద్దీన్, నర్సింలు, రియాజ్, పలువురు మాట్లాడుతూ...రాష్ట్రంలో ఒక అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తిపై ఆయన మాట్లాడిన తీరు సమంజసం కాదన్నారు. అసభ్య పదజాలం ఉపయోగించి స్పీకర్ మనో భావాలను దెబ్బతీసిన తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంతే కాకుండా ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నాయకులు కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గాజీపూర్ శిఖం భూమిని కాపాడాలి.

**ఆక్రమణలపై సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి.**

**అధికారులకు సర్పంచ్ పి. హేమలత లాల్ రెడ్డి వినతి పత్రం అందజేత.**



**లోకల్ గైడ్/తాండూర్:** పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలోని ఊరచెరువు శిఖం భూమిని పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ పి. హేమలత లాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, పలువురు అధికారులను కోరారు. ఈ మేరకు, తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ పరిధిలోని ఊరచెరువు శిఖం భూమినీ గత సర్పంచ్ అన్యాక్రాంతం చేశారని ఆరోపించారు. సుమారు 50 మీటర్ల మేర భూమి కబ్జాకు గురైనట్లు, దాదాపు ఎకరం భూమి విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలని తెలిపారు. శిఖం భూమి వాస్తవ విస్తీర్ణాన్ని అధికారులు సర్వే ద్వారా నిర్ధారించాలని కోరారు. గ్రామంలో గ్రామకంఠం భూమి అందుబాటులో లేని కారణంగా మహిళా స్వయం సహాయక సంఘాల (గ్రాం+) అవసరాల కోసం భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు ప్రభుత్వ భవన నిర్మాణ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. కావున, అధికారులు గాజీపూర్ గ్రామాన్ని సందర్శించి శిఖం భూమిని సర్వే చేయడంతో పాటు ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని గుర్తించి, హద్దులను నిర్ణయించి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ప్రభుత్వ భవన నిర్మాణ పనులు సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఎంపీడీవోలకు కూడా వినతిపత్రం ప్రతులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రకాష్ రెడ్డి, కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల గొంతు నొక్కడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం.

**బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై వేధింపులు ఆపాలి.**

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ యాదవ్.**

**ప్రజా సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత.**




**లోకల్ గైడ్/తాండూర్:** : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష గొంతులను పోలీసు బలంతో అణచివేస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు, పెద్దేముల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థుల సమస్యలు, ఫీజు బకాయిల చెల్లింపు, పెన్షన్ల పెంపు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరారు.గత ఏడు రోజులుగా బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై పోలీసులను ప్రయోగించడం సరికాదన్నారు. అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రజల తరపున ప్రశ్నించడం ప్రతిపక్షం బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు,మండల ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు డివై ప్రసాద్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రంగయ్య, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళ వెంకట్, నాయకులు విట్టల్ సత్తార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక మీ ఆటలు సాగవు.. ప్రజలే బుద్ధి చెప్తారు.

**- మహిళాపై చేయి చేసుకోవడం అమానుషం.**

**- హామీలు, బకాయిలపై ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలి.**

**- తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీశైల్ రెడ్డి.**




**లోకల్ గైడ్/తాండూర్:** తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కౌరవుల పాలనలా మార్చిందని..ఇందుకు ప్రజలే బుద్ధి చెప్తారని తాండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి పంజుగుల శ్రీశైల్ రెడ్డి విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తున్న ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.మంగళవారం తాండూర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైల్ రెడ్డి, పలువురు మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, మహిళా నేతలపై చేయి చేసుకోవడం అమానుషమని అన్నారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను ప్రజలు గుర్తుంచుకోవాలని, వాటి అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తే ఇక సహించేది లేదని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం ప్రజల తరపున పోరాడుతుందని శ్రీశైల్ రెడ్డి తెలిపారు. ఇక మీ ఆటలు సాగవు.. ప్రజలే ప్రభుత్వాన్ని నిలదీసే సమయం వచ్చిందనీ ఖబర్దార్ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, పెద్దేముల్ మండల అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ యాదవ్, మండల్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బషీరాబాద్ మండల అధ్యక్షుడు, తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉమాశంకర్, మహిళా కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు, డీలర్ల విజ్ఞాన యాత్ర

**ఆధునిక సాగు పద్ధతులు, ఆయిల్ పామ్పై ప్రత్యేక అవగాహన**




**లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట: :** స్థానిక వ్యవసాయ కళాశాలలో మంగళవారం విద్యార్థులు, ఎరువులు-పురుగుమందుల డీలర్ల విద్యా పర్యటన సందడిగా సాగింది. స్థానిక వీకేడీవీఎస్ డిగ్రీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం బోటనీ విద్యార్థులు 80 మంది, మహబూబాబాద్ జిల్లాకు చెందిన 40 మంది డెసి డీలర్లు కళాశాలను సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. సాంకేతిక సాగుపై ఆసక్తి సందర్శకులకు కళాశాల పరిశోధనా క్షేత్రాల్లోని వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు విధానాలు, నూతన సాంకేతికతలు, వినూత్న వ్యవసాయ పద్ధతులపై అధ్యాపకులు వివరించారు. పుస్తకాల్లో చదివిన అంశాలను విద్యార్థులు నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టితెలంగాణలో విస్తరిస్తున్న ఆయిల్ పామ్ సాగు, యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడి సాధించే మార్గాలపై 'డెసి' డీలర్లు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. తోటల నిర్వహణ, అంతర పంటల ప్రాధాన్యం, ఆధునిక సూక్ష్మ నీటిపారుదల (డ్రిప్) విధానాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనను అధ్యాపకులు డాక్టర్ పి. నీలిమ, డాక్టర్ రాములు, డాక్టర్ శివ సమన్వయం చేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు. కళాశాల ఏఈఎల్పీ విద్యార్థులు సందర్శకులకు మార్గదర్శనం చేశారు. ఈ క్షేత్ర పర్యటన అటు విద్యార్థులకు, ఇటు వ్యాపారులకు ఎంతగానో ఉపయుక్తంగా నిలిచిందని కళాశాల వర్గాలు తెలిపాయి.

# గణేష్ ఉత్సవాలు శాంతి యుత నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట సెప్టెంబర్ 8 :** వినాయక చవితి ఉత్స వాలను ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావర ణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసులు చర్యలు తీసుకోవాలన ఎస్పీ డాక్టర్ వినీత్అన్నారు.మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉత్సవాలు సజావుగా జరిగేందుకు భద్రత పరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూగణేష్ ఉత్స వాలు 14 నుండి 25 వరకు కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజల భద్రత, రక్షణ ముందు నుంచే పోలీస్ అధికారులు పటిష్టమైన ప్రణాళికతో చర్యలు చేప ట్టాలని ఎస్పీ సూచించారు. ముందుగా మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వాహకు లతో శాంతి సమావేశాలు నిర్వహించాలి. సంబంధిత శాఖల అధికారులతో సమ న్వయ సమావేశాలు ఏర్పా టు చేసి ఉత్సవాల నిర్వ హణకు అవసరమైన చర్యలు తీసుకోవాల న్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు విగ్రహాల ఏర్పాటు వివరాలను తప్పనిసరిగా పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగే విధంగా ప్రధాన రహదారులు, రోడ్లపై మండ పాల ఏర్పాటుకు అనుమ తులు ఇవ్వకూడదు. నిబం ధనలకు విరుద్ధంగా డీజేల కు అనుమతి ఇవ్వకూ డదనీ తెలిపారు. రౌడీషీ టర్లు, కమ్యూనల్ షీటర్ల ను మండలాల




వారిగా బందోవ ర్ చేయాలని, ఇతర సమస్యాత్మక వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాల న్నారు.గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు తగిన భద్రతా చర్యలు చేపట్టేలా అవగాహన కల్పించాలని. గణేష్ విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయాలి. నిమజ్జ నం జరిగే రూట్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయా లన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ ప్రతి రోజు గ్రామా లలో పర్యటించి ఆర్గనైజర్స్ తో మాట్లాడుతూ వారితో వాట్స్ అప్ గ్రూప్ ఏర్పాటు చేసి వారికి సూచనలు చేయాలన్నారు. వీధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరిరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలతో మర్యాదగా ఉండాలని ఎవ రి పైన అనుచితంగా ప్రవ ర్తించరాదు అని తెలిపారు. జిల్లా పరిధిలో సోషల్ మీడియా పై పూర్తి స్థాయి లో నిఘా ఏర్పాటు చేయా లి అని సూచించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా శాంతియు తంగా ఉత్సవాలు జరిగే విధంగా తగిన చర్యలు తీసుకొని శాంతి భద్రతలు పరిరక్షించాలన్నారు.అలాగే ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అల్లర్లు సృష్టించాలని చూస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కోవాలని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు మహేష్, నల్లపు లింగయ్య,సి ఐ శివ శంకర్, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు,ఆర్ ఐ విజయ్ భాస్కర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, పురుషోత్తం, భాగ్యలక్ష్మి రెడ్డి, విజయ్ భాస్కర్, రాజు, అశోక్ బాబు, చంద్ర శేఖర్,నవీద్, గాయత్రి, మహేశ్వరి, కృష్ణ చైతన్య, శ్వేత, శిరీష, బాలరాజు తది తరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:11.సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి

# వరకట్న వేధింపులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురికి 3 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** నల్లగొండ జిల్లా నిడమనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వరకట్న వేధింపులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురు నిందితులకు గౌరవ ప్రత్యేక సెషన్స్ కోర్టు 3 సంవత్సరాల 6 నెలల జైలు శిక్షతో పాటు మొత్తం రూ.6,000/- జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. కేసు వివరాల ప్రకారం.. నిడమనూరు పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 45/2023గా కేసు నమోదు కాగా, తదుపరి ఎస్ సి నెంబర్ 34/2024గా కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో నిందితులుగా కారంపూడి శ్రీను (31), కారంపూడి ఉషారాణి (57), కారంపూడి సత్యనారాయణ (63) ఉన్నారు.ఈ కేసులో గౌరవ ప్రత్యేక సెషన్స్ జడ్జి ఫర్ ఎస్సీ/ఎస్టీ, కమ్ ×× అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, తీర్పు వెలువరించారు.ఐ పి సి సెక్షన్లు 323, 504, 494 కింద నిందితులు 1 నుంచి 3 వరకు నిర్దోషులుగా తేలడంతో వారిని ఆ అభియోగాల నుంచి నిర్దోషులుగా ప్రకట ించారు. అయితే ఐ పి సి సెక్షన్ 498- ఏ మరియు ఎస్ సి/ఎస్ టి (పిఓ ఏ) యాక్ట్ -1989 సెక్షన్ 3(1)(తీ)(o) కింద నిందితులు దోషులుగా నిర్ధారించారు.ఐ పి సి 498- ఏ కింద ఒక్కొక్కరికి 3



సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.1,000/- జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు. అలాగే ఎస్ టి/ఎస్ టి (పి ఓ ఏ) యాక్ట్ కింద ఒక్కొక్కరికి 6 నెలల సాధారణ జైలు శిక్ష, రూ.1,000/- జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు.మొత్తంగా ఒక్కొక్క నిందితుడికి 3 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష, ముగ్గురికి కలిపి రూ.6,000/- జరిమానా విధించారు. అన్ని శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని కోర్టు ఆదేశించింది.ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, నిందితులకు శిక్ష పడే విధంగా సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించడంలో కృషి చేసిన అప్పటి నిడమనూర్ ఎస్ఐ ఎం.శోభన్, మిర్యాలగూడ ఎస్ డి పి వో పి.వెంకటగిరి, అలాగే ప్రాసిక్యూషన్ తరపున సమర్థవంతంగా వాదనలు వినిపించిన ఎస్ సి/ఎస్ టి కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-1 శ ఎస్.శోభారాణి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-1 శ్రీమతి ఆర్.అఖిల,అదేవిధంగా కేసు కోర్టు విచారణకు సంబంధించిన విధుల్లో సమన్వయంతో పనిచేసిన హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.రాఘవరావు, మిర్యాలగూడ ఎస్ డి పి వో జి.రవి, నిడమనూర్ ప్రస్తుత ఎస్ఐ డి.విజయ్ కుమార్, డిసి.ఆర్బీసీఐ శ్రీను నాయక్, సి డి ఓ ఆర్.రవీందర్ రాథోడ్, లైజన్ అధికారులు హెచ్ పి.నరేందర్, పి సి ఎన్.మల్లికార్జున్లను జిల్లా ఎస్పీ గ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్య ప్రమాణాలు మౌలిక వసతులు మెరుగుపరచుకోవాలి

**జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు**






**గండిపేట్ సెప్టెంబర్ 8 లోకల్ గైడ్:** విద్యా ప్రమాణాలు మౌలిక వసతులు మెరుగుపరుచుకోవాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హిమాయత్ సాగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ చేసి , విద్యార్థుల హాజరు రికార్డులను, మధ్యాహ్న భోజన సదుపాయాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ప్రతి ఒక్కరికి చదవడం రాయడం వంటి లక్ష్యాలను వచ్చే విధంగా నేర్పించాలని ఆయన పేర్కొన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ అమలు తీరును సమీక్షించారు. పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ రికార్డులను పరిశీలించడంతోపాటు తరగతి గదులను స్వయంగా పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలు విధానం, విద్యార్థుల అభ్యాసస్థాయి వర్క్ బుక్స్ నోట్ బుక్స్ తదితర వాటిని తనిఖీ చేశారు. విద్యా విద్యా సామర్థ్యాలను స్వయంగా పరీక్షించి యుపిఎస్ హిమాయత్ సాగర్ పాఠశాలలో విద్యార్థులు మమేకమై ఎఫ్ ఎల్ ఎన్ లో నిర్దేశించిన ప్రాథమిక సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన ఫలితాలను మెరుగుపరిచేందుకు తరగతి గదిలో బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం, ఆయా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సి ఆర్ పి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేలో ఇండియా గేమ్ లో స్టేట్ లెవెల్ కి ఎంపికైన విద్యార్థులకు సన్మానం..

**న్యూ మాంక్స్ కుంగ్-ఫూ విద్యార్థినిలకు ప్రభుత్వ పాఠశాల అధ్యాపకుల అభినందనలు**

**ఆటలు, పోటీలు,నిత్య జీవితంలో మన జీవన విధానంలో ఎంతో ఉపకరిస్తాయి....**





**లోకల్ గైడ్ న్యూస్ 08 కొందుర్గ్.. :** ఈ నెల 6 తారీకున కొత్తూరులో మండలంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణంలో జరిగిన న్యూ మాక్స్ కుంఫూ కిలో ఇండియా అనే వేదికపై మంచి ప్రతిబ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులు అస్మిత వుషు లీగ్ 2026-27అర్ అర్ డిస్ట్రిక్ట్ లెవెల్ సెలెక్షన్స్ సీనియర్-55 కేటగిరి లో నహీద్ జహాన్ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.ఇందులో కొందుర్గు జిల్లా పరిషద్ హై స్కూల్ విద్యార్థినిలు జూనియర్ విభాగంలో 45 కేటగిరి లో బ్రౌన్స్ మెడల్ సాధించిన విద్యార్థినీలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వారిని శాలువా పూలమాలలతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో హెచ్ యం గోపినాథ్ నాజారెడ్డి మంజుల మేడం,రజిని మేడం,మునీరా మేడం,దొరబాబు పాల్గొన్నారని మాస్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు...

# కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన ఎక్సైజ్ శాఖ అధికారులు



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 8 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లాకు బదిలీపై పలువురు ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చారని ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు అధికారులు నియమితులయ్యారని ఆయన పేర్కొన్నారు. బదిలీపై వచ్చిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి: బి. శ్రీనివాస్ ఏపీఈఎస్, కామారెడ్డి,కె. పోశెట్టి పీఅండ్ఈఐ, ఎస్హెచ్ఓ కామారెడ్డి,ఎం.డి. అక్బర్ హుస్సేన్ పీఅండ్ఈఐ, సీపీ సలాబత్పూర్ వై. సర్వేశ్వర్ రావు పీఅండ్ఈఐ, ఎస్హెచ్ఓ దోమకొండ జి. లావణ్య సంధ్య పీఅండ్ఈఐ, ఎస్హెచ్ఓ బాన్సువాడ వినోద్ రాథోడ్ పీఅండ్ఈఐ, ఎస్హెచ్ఓ బిచ్కుంద చ. మంగమ్మ పీఅండ్ఈఐ, ఎస్హెచ్ఓ ఎల్లారెడ్డి వి. శ్రీనివాసులుపీఅండ్ఈఐ, డీటీఎఫ్ కామారెడ్డి టి. కిరణ్ పీఅండ్ఈఎస్ఐ, ఎస్హెచ్ఓ కామారెడ్డి కె. విజయ సిద్ధార్థ పీఅండ్ఈఎస్ఐ, ఎస్హెచ్ఓ కామారెడ్డిఎం.డి. షఫియుల్లా ఖాన్ పీఅండ్ఈఎస్ఐ, ఎస్హెచ్ఓ బిచ్కుందజిల్లాలో ఎక్సైజ్ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, చట్టపరమైన నిబంధనలను కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు విధులు నిర్వహించాలని ముకుంద రెడ్డి సూచించారు.

# దొంగతనం కేసులో నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష రూ.500 జరిమానా..



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ . :** నల్లగొండ ×× టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసులో నిందితుడికి 2 సంవత్సరాల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ ××× అదనపు జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, నల్లగొండ న్యాయమూర్తి తీర్పు వెలువరించారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. కేసు వివరాల ప్రకారం.. నల్లగొండ ×× టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన గృహ నిర్మాణ దశలో ఉన్న ఇళ్లలో ఎలక్ట్రిక్ వైర్లు, ఇతర సామాగ్రిని దొంగతనం చేసిన ఘటనపై క్రైమ్ నం.58/2026, యు/ఎస్ 305(ఖ) దీఛీూ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో గుంటి సుని, తండ్రి: యాకోబు, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ఎలక్ట్రీషియన్, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసుకు సంబంధించిన సి సి నెంబర్ 621/2026గా కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసును ఎస్. ఐ .వై. సైదులు, నల్లగొండ ×× టౌన్ పోలీస్ స్టేషన్ దర్యాప్తు చేసి, నిందితుడిపై తగిన ఆధారాలతో ఛార్జిషీట్ను కోర్టులో దాఖలు చేశారు. కోర్టు విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడికి 2 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష , రూ.500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, కోర్టులో కేసు పటిష్టంగా నిలిచే విధంగా కృషి చేసిన దర్యాప్తు అధికారి వై. సైదులు, ఏ పి పి ఎన్. కృష్ణయ్య, డి సి ఆర్ బి సిఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ అధికారి పి. వెంకటేష్, లైజన్ అధికారులు హెచ్.పి. నరేందర్, పి సి ఎన్. మల్లికార్జున్ , సంబంధిత పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు.

# మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి

**పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) సెప్టెంబర్ 08 :** గద్వాల: మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలనే పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం నుంచి చేపట్టనున్న మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గోడపత్రికలు, మట్టి వినాయక విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయ ̂న రంగులతో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, నదుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా యువత పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుని కార్యక్రమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పర్యావరణ శాస్త్రవేత్త విద్యుల్లత, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

**రాజీ మార్గమే.. రాజ మార్గం: ఎస్పీ టి. శ్రీనివాసరావు**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) సెప్టెంబర్ 08 :** గద్వాల: క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని, పెండింగ్ కేసులకు సత్వర పరిష్కారం పొందేందుకు సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో ఇరువర్గాలు పరస్పర అంగీకారంతో రాజీ పడవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనవసర గొడవలకు వెళ్లి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోవద్దని సూచించారు. జిల్లా వ్యాప్తంగా చాలా కాలంగా పెండింగ్లో ఉన్న, రాజీ కుదుర్చుకునేందుకు అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. 'రాజీ మార్గమే.. రాజ మార్గం' అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాజీకి అవకాశం ఉన్న కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ తదితర కేసుల్లో చట్టపరంగా రాజీకి అవకాశం ఉన్న వాటిని లోక్ అదాలత్లో పరిష్కరించుకోవచ్చని ఎస్పీ తెలిపారు.కానిస్టేబుల్ నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు.వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం లభిస్తుందనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం....

**మాజీ మున్సిపల్ చైర్మన్‌బత్తుల సుదర్శన్...**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి పట్టణంలో బిఆర్ఎస్ నాయకులను,కార్యకర్తలను వారి ఇళ్ల వద్దకే వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బత్తుల సుదర్శన్ అన్నారు.మంగళవారం వన్ టౌన్ పోలీసులు సుదర్శన్ తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని,ఎలాంటి నోటీసులు లేకుండా,కారణాలు స్పష్టంగా చెప్పకుండా నాయకులను వారి ఇళ్ల వద్దకు వెళ్ళి పోలీసులు అదుపులోకి తీసుకోవడం అప్రజాస్వామిక చర్య అని,ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా,ప్రజల తరపున గొంతెత్తితే అక్రమ కేసులు పెడతారా అని ఆయన ప్రశ్నించారు.ముందస్తు అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరని,పోలీసులను అడ్డుపెట్టుకుని తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజాక్షేత్రంలో మరింత బలంగా సమాధానం చెబుతాం అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ పోరాటం ఆగదని,ప్రజల హక్కుల,ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని అన్నారు.అప్రజా స్వామిక చర్యలకు పాల్పడితే తమ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అయితే బిఆర్ఎస్ నాయకుల అరెస్టు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారు ఏం తప్పు చేస్తే అరెస్టు చేశారు అంటూ సిఐ ని నిలదీసి తమ నాయకులను విడిపించుకు వెళ్లారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో నాయకులు సత్యనారాయణ,విజయ్,సుందర్ రావు,మధు,రాకేష్,అరుణ్,శివ,చరణ్,రాజులల్,మద్దెల గోపి,ఈ శ్రీనివాస్,కె శ్రీనివాస్,దర్మేందర్,అరుణ్ తదితరులు ఉన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో సమస్యల తిష్ట !

**నాలుగు నెలలైనా యూనిఫామ్ లేదు.. పుస్తకాల కొరత, లో-వోల్టేజీ, అపరిశుభ్రత..**

**మెనూ అమలులోనూ నిర్లక్ష్యం**

**డీవైఎఫ్ఐ నేతలు ఆధర్ల వినయ్‌కుమార్, దిలీప్, అనిల్, నవీన్ డిమాండ్**





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 8, లోకల్ గైడ్ న్యూస్ :** రేలకాయపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల సమస్యలతో సతమతమవుతోంది. పాఠశాల పరిసరాలు పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోవడంతో పశువులు, పందులకు ఆవాసంగా మారాయి. దోమల బెడద కూడా తీవ్రంగా ఉందని డీవైఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల సర్వేలో భాగంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఆశ్రమ పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు పూర్తవుతున్నా విద్యార్థులకు యూనిఫామ్ అందకపోవడం, ఎనిమిదో తరగతి విద్యార్థులకు సోషల్ పాఠ్యపుస్తకం అందకపోవడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా లో-వోల్టేజీ కారణంగా ఫ్యాన్లు, లైట్లు కాలిపోతుండటం, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం, మెనూ సక్రమంగా అమలు కాకపోవడం, టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు ప్రతిరోజూ సరుకులు సరఫరా చేయకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. హాస్టల్ వార్డెన్, హెచ్ఎం బాధ్యతలు ఒకే వ్యక్తి నిర్వహిస్తుండటంతో విద్యార్థులపై సరైన పర్యవేక్షణ లేకపోతోందని ఆరోపించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, సింగరేణి మండల కార్యదర్శి ఆధర్ల వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. వెంటనే విద్యాశాఖ, ఐటీడీఏ అధికారులు పాఠశాలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గిరిజన జనోద్ధరణే లక్ష్యమని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేలకాయపల్లి ఆశ్రమ పాఠశాల దుస్థితిపై దృష్టి సారించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడతామని వినయ్‌కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు దిలీప్, అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లంగాణలో బీఆర్ఎస్ పార్టీ విజయ డంకం మోగించడం ఖాయం

**రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి జోస్యం**





**గండిపేట్, సెప్టెంబర్ 8 లోకల్ గైడ్:** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ విజయ డంకం మోగించడం ఖాయం రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి జోస్యం పలికారు. మంగళవారం నార్సింగి సర్కిల్ గండిపేట డివిజన్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో గత వారం రోజుల నుండి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ బీఆర్ఎస్ చేపడుతున్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా అభివృద్ధి శూన్యమని రేవంత్ సర్కారుపై తీవ్రస్థాయిలో కార్తీక్ రెడ్డి మండిపడ్డారు.కాంగ్రెస్ పాలన మీద ప్రజలకు పెద్ద ఎత్తున వ్యతిరేకత ఉందని అందుకే రేవంత్ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని అసెంబ్లీలో నిలదీసే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ పథకం ప్రకారం దాన్ని అడ్డుకోవడం శోచనీయం అన్నారు.మహిళా శాసన సభ్యురాలను అసెంబ్లీ సాక్షిగా అవమానించడం అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవడం మొదటి సారని ఆ ఘనత రేవంత్ సర్కార్కే దక్కుతుందని అన్నారు.మాజీ మంత్రులు ప్రస్తుత ఎమ్మెల్యేలను అని చూడకుండా పోలీసుల చేత దాడి చేయించడం..... అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇంక నుంచి ఇంద్రారెడ్డి కుటుంబం భయపెట్టే రకం.....కానీ భయపడే రకం కాదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో నార్సింగి సర్కిల్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు ముక్తార్.నిజాముద్దీన్ రవి యాదవ్ పెద్దపులి కిషన్ గణేష్ ముద్రాజ్ గణేష్ శ్రీకాంత్ రెడ్డి వెంకటేష్ మల్లేష్ ఎక్స్ ఎంపిటిసి వెంకటేష్ చిరంజీవి లక్ష్మి జై సీమ జయ నిజాముద్దీన్ విట్టల్ రెడ్డి రాజు క్రాంతి యాదవ్ అనిసా బేగం అరుణ శ్రీదేవి భూదేవి ఈశ్వరి కార్తీక్ వంశీ అభిలాష్ ప్రకాష్ మహేందర్ సంతోష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కేలో ఇండియా గేమ్ లొ స్టేట్ లెవెల్ కి ఎంపికైన విద్యార్థులకు సన్మానం..

**న్యూ మాంక్స్ కుంగ్-పూ విద్యార్థినిలకు ప్రభుత్వ పాఠశాల అధ్యాపకుల అభినందనలు**

**ఆటలు, పోటీలు,నిత్య జీవితంలో మన జీవన విధానంలో ఎంతో ఉపకరిస్తాయి....**





**లోకల్ గైడ్ న్యూస్ 08 కొందుర్గ్.. :** ఈ నెల 6 తారీకున కొత్తూరులో మండలంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణంలో జరిగిన న్యూ మాక్స్ కుంపూ కిలో ఇండియా అనే వేదికపై మంచి ప్రతిబ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులు అస్మిత వృష లీగ్ 2026-27అర్ అర్ డిస్ట్రిక్ట్ లెవెల్ సెలెక్షన్స్ సీనియర్-55 కేటగిరి లొ నహీద్ జహాన్ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.ఇందులో కొందుర్గు జిల్లా పరిషద్ హై స్కూల్ విద్యార్థినిలు జూనియర్ విభాగంలో 45 కేటగిరి లొ బ్రౌన్స్ మెడల్ సాధించిన విద్యార్థినీలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వారిని శాలువా పూలమాలలతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో హెచ్ యం గోపినాథ్ నాజారెడ్డి మంజుల మేడం,రజిని మేడం,మునీరా మేడం,దొరబాబు పాల్గొన్నారని మాస్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు...

## కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై దీ=హా పోరుబాట విజయవంతం

**ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ 1000 రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాం: దాసరి మనోహర్ రెడ్డి**




**పెద్దపల్లి, సెప్టెంబర్ 8:(లోకల్ గైడ్ ) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్నివర్గాలను మోసం చేసిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, దీ=హా నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల అమలు వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు దీ=హా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "పోరుబాట" కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, ప్రతి మహిళకు స్కూటీ, రైతులకు అనేక హామీలు, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి తదితర పథకాల విషయంలో ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందనన్నారు. ఆరు గ్యారంటీలు -- 420 హామీలు ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. వెయ్యి రోజుల పాలనలో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, మౌలిక వసతులు వంటి స్థానిక సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా నిర్వహించిన కార్యక్రమాల్లో మహిళల సమస్యలు, రైతుల సమస్యలు, విద్యార్థులు--యువత సమస్యలు, ఆరు గ్యారంటీల వైఫల్యం, స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య సమస్యలు, ఎన్నికల హామీల అమలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే దీ=హా పోరుబాట ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రజల పక్షాన దీ=హా నిరంతరం పోరాటం చేస్తుందని, హామీల అమలు జరిగే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల హామీలను గుర్తు చేసుకోవాలని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో దీ=హా ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ప్రజా ఉద్యమాలను చేపడతామని మనోహర్ రెడ్డి హెచ్చరించారు. వెయ్యి రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దీ=హా శ్రేణులు ఐక్యంగా పనిచేశాయని, పోరుబాట కార్యక్రమాలను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగుతుందని, దీ=హా ప్రజల పక్షాన ఎప్పటికీ నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.అంబేద్కర్ విగ్రహానికి వినతి కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలనకు 420 హామీల అమలులో జరుగుతున్న జాప్యం, ఆరు గ్యారెంటీల విస్మరణ పై అంబేద్కర్ విగ్రహానికి ఈ సందర్భంగా దాసరి మనవరెడ్డి పత్రం సమర్పించారు.

## మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేసే అధికారం ఎవరిచ్చారు

**మహిళా ఎమ్మెల్యేల పై దాడి అప్రజాస్వామికం**

**మహిళా ఎమ్మెల్యేలకు రక్షణ లేనప్పుడు సామాన్యుల పరిస్థితి ఏంటి**

**వెయ్యి రోజుల ప్రజాపాలనలో ప్రజల అవస్థలు**




**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేసే అధికారం ఎవరిచ్చారుని మాజీ మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకురాలు ప్రశ్నించారు. అసెంబ్లీ వద్ద మహిళ ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేల పై దాడి అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రంలో మహిళా ఎమ్మెల్యేలకు రక్షణ లేనప్పుడు సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వెయ్యి రోజుల ప్రజాపాలనలో ప్రజల అవస్థలు పడుతున్నారని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి, ఇచ్చిన హామీలను అమలు చేయమని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలపై దాడి హేయమైన చర్య అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పీజీ సీటుకై ఈనెల10వరకు వెబ్ ఆప్షన్స్ ....



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్,ఎంఏ పొలిటికల్ సైన్స్,ఎంకాం కోర్సులలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు ఈనెల 8నుండి10వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఎంఏ పొలిటికల్ సైన్స్,ఎంఏ ఇంగ్లీష్,ఎంకాం కోర్సులను సీట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. 2026-27విద్యా సంవత్సరంలో పీజీలో ప్రవేశానికి కాను టీజీ సిపి గెట్-2026 రాసి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులు కాని ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు.14న సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు.రెండేళ్ల క్రితం ప్రారంభమైన పిజి సెంటర్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు.బెల్లంపల్లిలో స్థానికంగా లభిస్తున్న పిజి విద్యా అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.వివరాలకు 9959269975 లో సంప్రదించాలని సూచించారు.

## ఎస్ఐ ఆర్ అభ్యంతరాలకు గడువు అక్టోబర్ 07 వరకు పొడిగింపు..

**- అక్టోబర్ 7 వరకు క్లెయిమ్స్ . అభ్యంతరాల స్వీకరణ.**

**- రివైజ్ షెడ్యూల్ ను పకడ్బందీగా అమలు చేయాలి.**

**- ములుగు జిల్లా కలెక్టర్. బోర్క దే హేమంత్ మహాదేవరావు.**




**ములుగు. జిల్లా లోకల్ గైడ్ :** - భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణలో చేపడుతున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్ 2026) కార్యక్రమాలు షెడ్యూల్ ను సవరించినట్లు ములుగు జిల్లా కలెక్టర్ . బోర్క దే హేమంత్ మహాదేవరావు మంగళవారం తెలిపారు. ప్రజలకు మరింత అవకాశం కల్పించేందుకు క్లెయిమ్స్ అభ్యంతరాలు దాఖలు గడువును సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 7 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఓ టర్ పేరు నమోదు. మార్పులు తొలగింపులు సవరణలు. చిరునామా మార్పు తదితర దరఖాస్తులను నిర్ణీత గడవలోగా సమర్పించాలని సూచించారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న అనామలీస్. నో మ్యాపింగ్ ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హాజరై వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం క్లెయిమ్స్ అభ్యంతరాల స్వీకరణ అక్టోబర్ 7 వరకు నోటీసురాదశ. విచారణలు క్లెయిమ్స్ అభ్యంతరాల పరిష్కారం నవంబర్ 5 వరకు కొనసాగునున్నాయి. తుది ఓ టర్ జాబితాను నవంబర్ 9న ప్రసరించనున్నారు. ములుగు జిల్లాలోని ఈఆర్ఓలు. ఏ ఈ ఆర్ వో లు . సూపర్వైజర్లు బి ఎల్ ఓ లు సవరించిన షెడ్యూల్ ను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు. ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ మంగళవారం ప్రారంభించారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార పంపిణీ ప్రారంభం ఎంతో సంతోషంగా ఉందన్నారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక కృషి ఫలితంగా మంచిర్యాల నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రంలోనే 4వ సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కావడం ఎంతో గర్వించదగిన విషయమని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు,విద్యాభ్యాసంపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందని అన్నారు.విద్యార్థుల సంక్షేమం,విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని మేయర్ అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన,విద్యార్థుల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,హరే కృష్ణ ఫౌండేషన్‌కు,సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు కృషి చేసిన మంచిర్యాల ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తాళ్ళ సంపత్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,అధికారులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులకు గుడ్ న్యూస్...

**- రీఫిల్ బుకింగ్ పై కీలక నిర్ణయం.**

**- గ్రామీణ. పట్టణ ప్రాంతాలకు ఇక ఒకే నిబంధన..**

**- 25 రోజులకే సిలిండర్ బుకింగ్.**






**- ములుగు. ములుగు జిల్లా లోకల్ గైడ్ :** వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇక 25 రోజులకే ఎల్పిజి సిలిండర్ రీఫిల్ బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో 25 రోజుల నిబంధన అవల్లో ఉంది. ఇక పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో 25 రోజుల నిబంధన అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం రంగ చమురు సంస్థలు ఐ ఓ పి ఎల్. బిపిసిఎల్. హెచ్పిసిఎల్ లను ఆదేశించింది. ఈ విధానం వెంటనే అమల్లో రానుంది. కేంద్ర పెట్రోలియం. సహజవాయువు శాఖ సహాయక మంత్రి . సురేష్ గోపి ఈ విషయాన్ని వెల్లడించారు. ఎల్పిజి సరఫరా పరిస్థితి మెరుగుపరచడంతో పాటు రీఫిల్ బకాయిలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో 45 రోజుల నిబంధనలో తొలగించినట్లు తెలిపారు. పశ్చిమాస్యాలో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎల్పిజి సరఫరా పై ఒత్తిడి పెరగడంతో డిమాండ్ ను నియంత్రించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల పరిమితిని కేంద్ర విధించింది. పరిస్థితులు మెరుగుపరచడంతో తాజాగా ఆ పరిమితిని సడలించింది..

## సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ ను విజయవంతం చేద్దాం

**రంగారెడ్డి జిల్లా నుంచి 10 వేల మందిని తరలింపునకు ఏర్పాట్లు.**

**రంగారెడ్డి జిల్లా చైర్మన్ కన్వీనర్లు ఊటు యశ్వంత్ డాక్టర్ రామారావు.**




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రాష్ట్ర టిజీఈజెఏసి పిలుపు మేరకు సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ లో జరిగే ప్రోగ్రాంను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డాక్టర్ రామారావ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, కందుకూరు, రాజేందర్ నగర్ డివిజన్ లలోని కార్యాలయాలకి వెళ్లి ఉద్యోగస్తులతో సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఉద్యోగస్తులు అందరు 10న చలో హైదరాబాద్ కుకార్యక్రమానికి తరలి రావడానికి సిద్ధం గా ఉన్నారని, ఉద్యోగస్తులలో మంచి స్పందన కనపడుతుందన్నారు. రంగారెడ్డి జిల్లా నుంచి 10వేల మందికి పైగా తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తూ జిల్లాలోని ప్రతి డివిజన్ స్థాయిలలో ఉద్యోగస్థులు టీచర్స్, పెన్షనర్స్ తో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెక్రటరీ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, శాంతిశ్రీ, గోపాల్ నాయక్, వెంకటప్ప, నాగార్జున, నూతనకంటి వెంకట్, శ్రీనివాస్, టీచర్స్ యూనియన్ నాయకులు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దానం చేసిన బి ఆర్ ఎస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**బాడిషా ఆదినారాయణ మంగపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు**

**ములుగు జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ ఆదేశాల మేరకు.**




**ములుగు జిల్లా మంగపేట లోకల్ గైడ్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తూ రోడ్లను నిర్బంధిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ఆస్తి నష్టం కలిగించే ప్రవర్తించిన బిఆర్ఎస్ నాయకులు పై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక మంగపేట పోలీస్ స్టేషన్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకుల పై చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్. యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు గద్దల సాయి. నూతల కంటి రాజు. యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిల్పాటి నరేష్ ములుగు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మూగల చంటి. ములుగు జిల్లా యూత్ నాయకులు జంగం భానుచందర్. ఐ ఎన్ టి సి యు మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతి. యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ భూక్య కుమార్. మండల యూత్ నాయకులు బూర్గుల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు ఆగస్టిన్ కు ఘన సన్మానం ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 ( లోకల్ గైడ్ న్యూస్ ):** గద్వాల పట్టణం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న తప్పెట్లమోర్సు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు పి. ఆగస్టిన్ ని మంగళవారం నాడు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టిన్ విద్యా సేవలను అభినందిస్తూ మేడికొండ, చింతలకుంట, తప్పెట్లమోర్సు పాఠశాలల్లో ఆయన మార్గదర్శకత్వంలో విద్యార్థులు రూపొందించిన వినూత్న ఆవిష్కరణలు జాతీయ స్థాయిలో ప్రదర్శింపబడి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు విద్యార్థుల్లో సృజనాత్మకత శాస్త్రీయ ఆలోచనా విధానం, ఆవిష్కరణాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పిస్తున్న ఆగస్టిన్ గారి కృషి అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు విద్యార్థుల ప్రతిభకు, సహ ఉపాధ్యాయుల కృషికి జిల్లా విద్యా ప్రస్థానానికి లభించిన గౌరవం అని అన్నారు కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు ఉపాధ్యాయులు రాజనందం పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




# ఎమ్మెల్సీ తాత మధుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను మాదిగ హక్కుల దండోరా తీవ్రంగా ఖండిస్తుందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతు రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న ఒక దళితుడిని సంస్కార హీనంగా మాట్లాడిన తాత మధుపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలిని,అదేవిధంగా అతన్ని ఎమ్మెల్సీ పదవి నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఒక దళితుడు ఉన్నత స్థాయిలో ఉంటే చూసి ఓర్వలేని అగ్రకుల నాయకులు ఇంత నీచంగా మాట్లాడడం దారుణమని మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి దళిత వ్యతిరేక పార్టీయేనని గతంలో తాటికొండ రాజయ్య,కొప్పుల ఈశ్వర్ లను సైతం అవమానించడమే ఇందుకు నిదర్శనం అని అన్నారు.ఇలాంటి ఎమ్మెల్సీ విధానాల పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి బాధ్యత వహించాలని అంతేకాకుండా అసెంబ్లీ ఎదురుగా జరిగిన నిరసనలో మహిళలు ఉన్నారని కూడా చూడకుండా మాజీ మంత్రి హరీష్ రావు అర్ధనగ్న ప్రదర్శన చేయడం సిగ్గుచేటు అని అన్నారు.పదేళ్ల పాలనలో వారు నేర్చుకున్నది ఏమిటని ఆయన ప్రశ్నించారు.

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ గ్యాంగ్ ప్రతిష్ట సత్కారం.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రెండు సంవత్సరాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ప్రతినిధులు నాంపల్లిలోని గాంధీ భవన్ కార్యాలయంలో ఈరోజు ఖాదీ శాలువాతో సత్కరించి ,పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించి, అభినందించారు.అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ 157 వ జయంతి 2 అక్టోబర్ 2026 రోజు నిర్వహించనున్న గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ కార్యక్రమాలు గాంధీజీ ఆశయాల ప్రచారం ,శాంతి ,అహింస, ఖాది ,గ్రామ స్వరాజ్యం ,పర్యావరణ పరిరక్షణ , సుస్థిరాభివృద్ధికి సంబంధించిన విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాలు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీతో సంయుక్తంగా మరియు అన్ని విధాలుగా సహకరించాలని మహేష్ కుమార్ గౌడ్ ని కోరారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గాంధీజీ ఆశయాలు సమాజానికి నేటికీ అత్యంత అవసరమని పేర్కొంటూ 2 అక్టోబర్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గాంధీజీ చూపిన సత్యం అహింస స్వచ్ఛత స్వావలంబన, గ్రామ అభివృద్ధి మార్గాలను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించినట్లు ప్రతినిధులు తెలిపారు .ఈ సమావేశం సందర్భంగా గాంధీజీ ఆశయాలను యువతకు చేరువ చేయడం ఖాది ప్రోత్సాహం గ్రామీణాభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర సమాజ నిర్మాణం కోసం భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని అంశాలపై కూడా చర్చ జరిగింది . గాంధీజీ ఆశయాలు కేవలం చరిత్రకు సంబంధించినవి కావు నేటి సమాజానికి మార్గదర్శకాలు అని సందేశంతో కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అందరి సహకారం అవసరమని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ప్రతినిధులు గాంధారి ప్రభాకర్, కె శ్రీనివాసరెడ్డి ,కె నాగేశ్వరరావు ,యానాల ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ మెరుగు మధు , వీరుడు దయాకర్ రెడ్డి, కే సుభాష్ చంద్ర పి హరిదీప్ రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షులు కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు

## సాహస కళాకారుడు కృష్ణ నాయక్ కు జాతీయ పురస్కారం

**నెల్లూరులో ఘనంగా సత్కరించిన శ్రీ ఎంబీ రావు ఫౌండేషన్**

**మూఢనమ్మకాలపై పోరాటం, సాహస ప్రదర్శనలకు దక్కిన గుర్తింపు**

**హర్షం వ్యక్తం చేస్తున్న అశ్వారావుపేట ప్రజలు**





**లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సాహస కళాకారుడు భూకావత్ కృష్ణ నాయక్ జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. నెల్లూరులోని 'వి.యస్.ఆర్ కళ్యాణ మండపం'లో శ్రీ ఎంబీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో ఆయనకు ఈ గౌరవం లభించింది. ?ప్రాణాలకు తెగించి చేసే సాహస కళల ద్వారా ప్రజల్లోని మూఢనమ్మకాలను పారద్రోలుతూ, శాస్త్రీయ దృక్పథం, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు కృష్ణ నాయక్ విశేష కృషి చేస్తున్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు పొందిన ఆయన సేవలను కొనియాడుతూ, ఫౌండేషన్ నిర్వాహకులు 'జాతీయ మోటివేషన్ కళాకారుడు' విభాగంలో ప్రశంసా పత్రం, అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. ?ఈ కార్యక్రమంలో శ్రీ ఎంబీ రావు ఫౌండేషన్ ఛైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, ప్రముఖ సినీ గేయ రచయిత సాధనాల వెంకట స్వామినాయుడు, జాతీయ సనాతన ధర్మ సంస్థ ఛైర్మన్ మామిళ్ళ వెంకట లోకనాథ్, ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ కొచ్చెర్లకోట వెంకట సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. మారుమూల గ్రామం నుంచి వచ్చి జాతీయ స్థాయిలో అశ్వారావుపేట కీర్తిని చాటిన కృష్ణ నాయక్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, కళాభిమానులు, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## వికసిత్ భారత్ లో యంగ్ లీడర్స్ కు యువతకు ఆహ్వానం.




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే దిశగా యువత ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు చేయాలని మై భారత్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ అన్వేష్ చింతల కోరారు. సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. ఎంపికైన యువతకు భారత ప్రధానమంత్రి సమక్షంలో తమ ఆలోచనలను, అభిప్రాయాలను వివరించే అవకాశం లభిస్తుందన్నారు. హైదరాబాద్‌లోని పి ఐ బి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. యువత విస్తృతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. యూత్ సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ ఆగస్టు 17 నాటికి 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు కలిగిన యువత ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చనన్నారు . వికసిత్ భారత్ చాలెంజ్ లో డిజిటల్ క్విజ్, వ్యాసరచన, జిల్లా స్థాయి ప్రదర్శనలు, రాష్ట్ర స్థాయి ఎంపిక వంటి దశలు ఉంటాయన్నారు. జాతీయ స్థాయి తుది కార్యక్రమం 2027 జనవరి 10 నుంచి 12 వరకు న్యూఢిల్లీలో నిర్వహించనున్నారు. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ స్నేహల్ బసుత్కర్, రంగారెడ్డి జిల్లాలోని విద్యాసంస్థలు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు, యువజన సంఘాలు తమ పరిధిలోని అర్హులైన యువతను ప్రోత్సహించి కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. అర్హత కలిగిన యువత "ఎఎఎష్టుతీఫ్.స్త్రశీజ.అఅ" (ష్ట్రజూం://తీవట-వతీవఅషెవ-బతీశ్రీ-ఎఔఫ్అశీఅ.అఅఋశ్రీఅఎ/0) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలన పై బిఆర్ అంబేద్కర్ కు బిఆర్ఎస్ వినతిపత్రం సమర్పణ

**మహిళా నాయకుల పై పోలీసుల దౌర్జన్యానికి నిరసన**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ .:** నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నాయకత్వంలో సుమారు 500 మంది పైగా మహిళలు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులులతో కలిసి మర్రిగూడ బైపాస్ రోడ్ లో గల భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, వెయ్యి రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై నెరవేర్చని హామీలపై రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా మహిళా ఎమ్మెల్యేలపై దౌర్జన్యం ప్రతిపక్ష నాయకులపై పోలీస్ దాడుల తో ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నీరు గారు వస్తుందని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ మాట్లాడుతూకేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ వాగ్దానాలపై వారం రోజులుగా ఆందోళన చేసాం అనికెసిఆర్ ప్రభుత్వ పథకాలన్ని ఒక్కొక్కటిగా ఆటకెక్కిస్తున్నారు అని విమర్శించారురైతుభీమా, దళిత బంధు ఆగిపోయింది. మిషన్ భగీరథ, రైతు బంధుకు ఎగనామం పెట్టారనిఫీ రియామ్బెర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నదని తెలిపారు కొత్తగా ఒక్కరికీ ఇవ్వలేదు.పెన్షన్ పెంపు లేదు. ఇచ్చిన హామీలు ఒక్కటి అమలు లేదు.డిక్లరేషన్ పేరుతో సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలతో 16 ప్రకటించారు.నిన్న అసెంబ్లీలో బీఆరెస్ ఎమ్మెల్యేలపై దాడి చేసి అవమానించారు.కేటీఆర్, హరీశ్రావు, జగదీష్ రెడ్డి ఇలా మహిళ ఎమ్మెల్యేలతో సహా అందరిపై దాడి చేసి హింసించారు.వీటిని పక్కన పెట్టి.స్పీకర్ పై తాత మధు కామెంట్ చేసారంటూ డైవర్స్ రాజకీయం చేస్తున్నారు.ఎమ్మెల్సీలు తాత మధు, నవీన్ రెడ్డి లను అక్రమంగా అరెస్ట్ చేశారు.కెసిఆర్ ఫార్మ్హౌస్ మీదకు వెళ్లి చావు దప్పు కొడతారు అంటా... దీనికి పోలీసులను ఇచ్చి సంగనంపుతారా అని ప్రశ్నించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ -వారం రోజుల కార్యక్రమం విజయవంతం చేసినందుకు పార్టీ కార్యకర్తలకు, ప్రజలకి ధన్యవాదములు తెలిపారు తెలంగాణలో కెసిఆర్ ఇచ్చిన పథకాలు మినహా కొత్త పథకాలు లేవు.కాంగ్రెస్ సర్కార్ చేసిందేమి లేక ఎదురుదాడి చేస్తుంది.అసెంబ్లీలో జరిగిన ఘటనపై హై కోర్ట్ కూడా ప్రభుత్వం మీద ఆగ్రహం వ్యక్తం చేసింది.ప్రజలు కూడా బుద్ది చెప్పేందుకు సిద్ధం అవుతున్నారు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ 42 హామీలు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని టిఆర్ఎస్ అడుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు నిలదీస్తున్నారన్నారు తెలంగాణ తెచ్చిన ఘనత కెసిఆర్ దేనని కోమటిరెడ్డి బ్రదర్స్ నాటకాలు ఆడుతున్నారన్నారు. తెలంగాణ తెచ్చినంక కేసీఆర్ దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ గా తీర్చిదిద్దారన్నారు నిన్న అసెంబ్లీ వద్ద అరాచకం సృష్టించారు అని విమర్శించారు.ఇంకా పార్టీ నేతలు చెరుకు సుధాకర్, కంచర్ల కృష్ణారెడ్డి, పల్లె రవికుమార్ గౌడ్, రాంచందర్ నాయక్, కటికం సత్తయ్య గౌడ్, మాలే శరణ్య రెడ్డి, రేగట్టే మల్లికార్జున రెడ్డి మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్,అభిమన్యు శ్రీనివాస్, భువనగిరి దేవేందర్ పల్రెడ్డి రవీందర్ రెడ్డి దేప వెంకట్ రెడ్డి అయితగోని యాదయ్యమారగొని భవాని గణేష్, పెరిక యాదయ్య పేర్ల మల్లీశ్వరి మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్ కుందూరు దీపిక ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్ల దొడ్డి రమేష్ గోపగోని స్వాతి రాజశేఖర్, బడుపుల శంకర్ కందుల లక్ష్మయ్య వనపర్తి నాగేశ్వరరావు ఊట్కూరు సందీప్ రెడ్డి వెంకట్ రెడ్డి తగుళ్ళ శీను సింగం లక్ష్మి, మామిడి పద్మ, యాట జయప్రద రెడ్డి, కోంద్రస్వరూప, కొప్పోలు విమలమ్మ, మర్రి రేణుక, కున్రెడ్డి సరోజ పలువురు పార్టీ నాయకులు సర్పంచులు ఉపసర్పంచులు మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# 1104 సంఘం తోనే కార్మిక సమస్యల పరిష్కారం.

**టి ఈ ఈ 1104 యూనియన్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయి బాబు.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ . :** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నల్గొండ ప్రాంతీయ కార్యవర్గ అధ్యక్షులు జైపాల్ రెడ్డి అధ్యక్షతన మంగళ వారం నల్గొండ లోని రత్నా ఫంక్షన్ హాల్ నందు సన్మాన అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన టి ఈ ఈ 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయి బాబు ని మరియు నూతనంగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన, నల్గొండ జిల్లా కార్యదర్శి నిమ్మ చెట్ల వెంకటయ్య ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ సర్కిల్ ఎస్ ఈ, శ్రా. ఏ.శ్రీనివాసులు విశిష్ట అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు ,సలహాదారులు ఆర్. జనార్ధన్ రెడ్డి , డి ఈ లు గణేష్ , బాల్య మరియు యూనియన్ ఎస్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు ఏ.వేణు , కార్యనిర్వాహ అధ్యక్షులు ఎన్.వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో రాజు శ్రీనివాసులు మాట్లాడుతూ.. సన్మాన గ్రహీతలను అభినందిస్తూ, నిబద్ధతకు నిదర్శనంగా ముందుకు సాగుతున్న అతి కొద్ది సంఘాలలో 1104 సంఘం ప్రథమ వరసలో ఉంటుందని కొనియాడారు. సన్మాన గ్రహీత, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయి బాబు ప్రధాన ఉపన్యాసకుడిగా మాట్లాడుతూ ఇటీవల విద్యుత్ రంగంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు మరియు యాజమాన్యాలతో జరిగిన సంయుక్త సమావేశ అంశాలను సవివరంగా వివరిస్తూ.. కేంద్ర ప్రభుత్వ విద్యుత్ ప్రవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలలో 1104 యూనియన్ గా మన వంతు పాత్రను తెలంగాణ రాష్ట్రం నుండి సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో బలమైన ఉద్యమాలను కూడా నిర్మించవలసి ఉంటుందని సంస్థ సంరక్షణ కొరకు అందరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా ప్రసంగిస్తూ.. యాజమాన్యం మరియు ప్రభుత్వాలు సమస్యల పరిష్కారంలో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఈ తరుణంలో ఐక్య ఉద్యమాలే ఫలితాన్నిస్తాయి అనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగంలో అతిపెద్ద కార్మిక సంఘం అయినప్పటికీ పరిస్థితుల ప్రాతిపదికన యూనియన్ ప్రయోజనాల కంటే ఉద్యోగుల ప్రయోజనాలే మిన్న అనే లక్ష్యంతో సంస్థలో ఉన్న మెజారిటీ కార్మిక సంఘాలను మరియు అసోసియేషన్ లను ఒకే వేదికపై తీసుకువచ్చేదానిలో 1104 యూనియన్ ప్రముఖ పాత్ర వహించి టి జి పి ఈ జెఎసి ఏర్పాట్లు కీలకంగా వ్యవహరించి అత్యంత ఓర్పు మరియు నేర్పుతో ముందుకు సాగుతూ గడిచిన నాలుగైదు నెలలుగా గాందేయ మార్గంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, వినియోగదారులకు, వ్యాపారస్తులకు, రైతులకు, పారిశ్రామికవేత్తలకు ఎటువంటి ఆటంకం కలిగించవద్దు అనే సదుద్దేశంతో అత్యంత బాధ్యతాయుతంగా ముందుకు సాగినప్పటికీ యాజమాన్యం ప్రభుత్వ ఆలోచనలలో మార్పు రాకపోవడంతో వారి నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టడానికే గత నెల 19వ తారీఖున టి జి పి ఈ జే ఏ సి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించమని తెలిపారు.ఈ ధర్నా అనంతరం గత నెల 29వ తారీఖున జరిగిన సంయుక్త సమావేశంలో 14 సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని ఈ చర్చలలో లివేతన సవరణ కమిటీ ని తక్షణం నియమించాలని, వై టి పి ఎస్ నందు కోల్ ప్లాంట్ మరియు యాష్ ప్లాంట్లను ప్రైవేటీకరించాలని చూస్తున్న ఆలోచనలను ఉపసంహరించుకోవాలని, ఆర్టిజన్ కార్మికులకు ఏ పీ ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలు పరచాలని, 1999 నుండి 2004 సంవత్సరం వరకు విద్యుత్ రంగంలో జాయిన్ అయిన ఉద్యోగుల ఈపీఎఫ్ ఖాతాలను జిపిఎఫ్ ఖాతాలుగా మార్చాలని, నాలుగు కంపెనీలలో ఖాళీగా ఉన్న క్షేత్రస్థాయి పోస్టుల సాంక్షన్ చేసి ఉద్యోగులపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించాలని, అన్మాండ్, పీస్ రేట్ వర్కర్లు మరియు అర్హత కలిగిన కాంట్రాక్టు కార్మికులకు ఆర్టిజన్లుగా గుర్తించాలని తదితర డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించిన పిదప 15 రోజుల కాలవ్యవధిని యాజమాన్యాలు అడిగాయని వారి నుండి సానుకూల స్పందన రాకుంటే జేఏసీ తీసుకునే నిర్ణయానికి మనమంతా కట్టుబడి ఉండాలని తెలిపారు. యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి, ప్రభుత్వాల మొండి వైఖరిని పరిశీలన చేస్తే ఉద్యమం తప్పదు అనే భావన ఏర్పడుతుందని, అటువంటి పరిస్థితులు ఏర్పడితే అందరికంటే ముందు వరుసలో 1104 సంఘంగా మనమే ఉండాలని పిలుపునిచ్చారు.విద్యుత్ ఉద్యోగులు మరియు ఆర్టిజన్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు 1104 సంఘంపై విశ్వాసంతో ముందుకు సాగాలని సుదీర్ఘ చరిత్ర, నిబద్ధత, అంకిత భావం కలిగిన 1104 సంఘం బలంగా ఉంటేనే సమస్యల పరిష్కారాలు సజావుగా జరుగుతాయని యూనియన్ ఇచ్చే పిలుపును ప్రతి ఒక్కరూ తూచా తప్పక పాటించాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, మిర్యాలగూడ, దేవరకొండ ప్రాంతాల నుండి రాష్ట్ర , కంపెనీ నాయకత్వాలలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు మరియు రీజనల్, డివిజనల్ స్థాయి నాయకులు, ఉద్యోగ, ఆర్టిజన్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోదావరి, సాగర్ జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలి**

**జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహంపై నిరంతరం అప్రమత్తం గా ఉండాలి**

**పల్లెగూడెం ఎన్ఎస్పి కాలువ పునరుద్ధరణ పనులు, వి.వి. పాలెం డీప్‌కట్ వద్ద జలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**





**ఖమ్మం, సెప్టెంబరు - 08: లోకల్ గైడ్:** సాగర్, గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతతో కాపాడుకోవాలని, రైతులు నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెం ఎన్ఎస్పీ కాల్వ లింకు కెనాల్ పునరుద్ధరణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగర్ జలాల ప్రవాహాన్ని పరిశీలించి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువుకు నీటి సరఫరా జరిగే కాలువ, తూము మరమ్మత్తు పనుల పై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలువ పరిస్థితి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువు వరకు ఉన్న దూరం, నీటి సాఫీగా ప్రవహించేందుకు అనువైన పరిస్థితులు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరితగతిన కాలువ, తూము పునరుద్ధరణ పనులను పూర్తిచేయాలని, త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలం పరిధిలో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పై ఆరా తీశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఏ ఒక్కరు మిస్ కాకుండా ప్రతి ఒక్కరిని హియరింగ్ కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు సైతం చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద జలాల పరిస్థితిని పరిశీలించారు. అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గోదావరి, సాగర్ నుంచి తరలిస్తున్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని, త్రాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రాధాన్యత క్రమంలో నీటిని వినియోగించాలని అన్నారు. వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.నీటి ప్రవాహాల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా కాలువలు, రెగ్యులేటర్లు, అవుట్‌లెట్లను నిరంతరం తనిఖీ చేయాలని, నీటి లభ్యతను బట్టి చెరువులను నింపేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇరిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్, వైరా ఈఈ బాబురావు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, తహసీల్దార్లు వినయేందర్ రెడ్డి, అరుణ, ఇరిగేషన్ ఏఈ విక్రమ్ తో పాటు పలువురు మున్సిపల్, ఇరిగేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును వెంటనే భర్త రఫ్ చేయాలి.

**కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** అసెంబ్లీలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును వెంటనే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల అనిల్ డిమాండ్ చేశారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండలోని క్లాక్ టవర్స్ సెంటర్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ తాతా మధు, టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ దేవాలయం లాంటి అసెంబ్లీలో స్పీకర్ పై టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం సూచనేమన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తాత మధుపై కఠిన చర్యలు తీసుకొని అతని వెంటనే భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత బిఆర్ఎస్ నేతలు మతిస్థిమితం కోల్పోయి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.ప్రజావిశ్వాసం కోల్పోయిన బిఆర్ఎస్ నేతలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ధ్వజంత్తారు. బీఆర్ఎస్ నేతలకు రాజకీయ విలువలు ఉంటే వెంటనే ఆ పార్టీ అగ్రనేతలు ఎమ్మెల్సీ తాత మధును ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక చిట్టి, జిల్లా కార్యదర్శి చింతమల్ల లింగమయ్య, సీనియర్ నాయకులు చింతమల్ల వెంకటయ్య జిల్లా నాయకులు సంద బాలస్వామి, ఎన్నమల్ల ప్రభాకర్ , బత్తుల సైదులు, అనుములపూరి నాగరాజు, తల్లమల్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## సెప్టెంబర్ 10న వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహణ .. జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి

**ఖమ్మం, సెప్టెంబర్ 08: లోకల్ గైడ్:** సెప్టెంబర్ 10న ఉదయం 9 గంటలకు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వీరనారీ చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం



**ములుగు జిల్లా తాడువాయి లోకల్ గైడ్ :** తాడువాయి మండల కేంద్రంలో ఇంద్రనగర్ పాఠశాలల్లో తాడువాయి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన తాడ్వాయి మండల తహసిల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ .. మంచి పౌర సమాజాము నిర్మాణం అవ్వాలంటే అందుకు ఉపాధ్యాయులే కారణమని, ఉపాధ్యాయుల ద్వారానే మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో తేజ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధన వల్లే తాను ఉన్నత స్థానానికి ఎదిగానని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మండల విద్యాధికారి గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలం లోని ఉపాధ్యాయులు అందరు ఒక కుటుంబం అని వారిని సన్మానించడం చాలా సంతోషమని, ఉపాధ్యాయులు గా పునరాంకితం కావాలని పేర్కొన్నారు..తరువాత అవార్డ్స్ ప్రధానోత్సవం జరిగింది అవార్డ్స్ విజేత లు తొలిమ్ దేవదాస్ జిహెచ్ఎం సాలం కృష్ణయ్య, చంద్రమౌళి, సంపత్,జయపాల్, మమత, సంతోష్,సుహాసిని, హనుమంతు,సమ్మయ్య, సమ్మిరెడ్డి,మహమోద్, భాగ్యలక్ష్మి,రమణ,శిరీష, సురేష్, వనిత,రవికుమార్ సిఆర్పి లకు అవార్డ్స్ ప్రదానం చేశారు.అనంతరం ఎంఈఓ గడ్డి శ్రీనివాస్, యూనియన్ బాధ్యులు ఎమ్మార్వో ను ఎంపీడీవో లను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం దేవదాస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు రేణుక నందకిషోర్ అన్ని ఉపాధ్యాయ సంఘాల మండల బాధ్యులు రేగా నరేంద్ర కుమార్, భుజంగారావు అల్లం భాస్కర్, రాజు, రాజకుమార్, వెంకట్ ఉపాధ్యాయులు శంకర్ ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు

## వరి మందు అడుగుతే పత్తి మందు ఇచ్చారు..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** వరి పంటకు వినియోగించేందుకు పురుగుల మందు అడగగా దుకాణదారుడు పత్తి పంటకు ఉపయోగించే మందును ఇచ్చారని,దానిని వరి పంటకు వినియోగించడంతో పంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయామని ఆరోపిస్తు బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామానికి చెందిన తంగేళ్లపల్లి కిష్టయ్య కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.బాధిత కుటుంబం దుకాణం ఎదుట నిరసన చేపట్టి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది.కిష్టయ్య తెలిపిన వివరాల ప్రకారం తన 2ఎకరాల వరి పంటలో తెగుళ్ల నివారణ కోసం మందు అవసరం కావడంతో స్థానిక అంబేద్కర్ కాంటా చౌరస్తా వద్ద గల హనుమాన్ ఆగ్రోస్ ఫర్టిలైజర్స్ వ్యవసాయ మందుల దుకాణానికి వెళ్లి వరికి ఉపయోగించే మందు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.అయితే దుకాణదారుడు మరో రకం మందును అందించారని,అది వరి పంటకు అనుకూలమైందేనని భావించి పొలంలో వినియోగించినట్లు పేర్కొన్నారు.అనంతరం పంటలో మార్పులు చోటుచేసుకుని తీవ్రంగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు జరిగిన నష్టంపై దుకాణదారుడిని వివరణ కోరినా సరైన స్పందన లేకపోవడంతో కుటుంబ సభ్యులతో కలిసి దుకాణం ఎదుట నిరసన చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు.నకిలీ,తప్పు మందుల విక్రయాలు,రైతులకు సరైన సూచనలు ఇవ్వకపోవడం వల్ల అన్నదాతలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించాలి ఈ ఘటనపై వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి పంట నష్టాన్ని పరిశీలించాలని బాధిత కుటుంబం కోరింది.సంబంధిత మందు నమూనాలను పరీక్షించి,దుకాణం లైసెన్స్,మందుల విక్రయ రికార్డులను తనిఖీ చేయాలని డిమాండ్ చేసారు.అధికారులు సమగ్ర విచారణ జరిపి తమకు జరిగిన పంట నష్టానికి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కిష్టయ్య కుటుంబ సభ్యులు కోరుతున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు దుకాణాలపై తరచు తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## దివ్యాంగులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానస



**ఖమ్మం:లోకల్ గైడ్:** : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో లిప్రభుత్వ దివ్యాంగ బాలుర వసతి గృహంలోలి దివ్యాంగుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి లిపి. దేవి మానసలి పాల్గొని దివ్యాంగులకు అందుబాటులో ఉన్న చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాల గురించి వివరించారు.ఈ సందర్భంగా పి. దేవి మానస మాట్లాడుతూ దివ్యాంగులు స్వావలంబన సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లిదివ్యాంగజన్ కౌశల్ వికాస్లి పథకం ద్వారా నైపుణ్యాభివృద్ధి అవకాశాలను, లిదివ్యాంగజన్ రోజ్గార్ సేతులి ద్వారా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే లిదివ్యాంగుల హక్కుల చట్టం, 2016లి ద్వారా దివ్యాంగులకు కల్పించిన హక్కులు, రక్షణలు, సమాన అవకాశాల గురించి వివరించారు.దివ్యాంగుల విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక భద్రతకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులైన దివ్యాంగులు తమ హక్కులను తెలుసుకొని సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, అర్హులైన వారికి లిఉచిత న్యాయ సహాయం మరియు న్యాయ సలహాలి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిజిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి ఎ. ప్రమీల, డీఎల్ఎస్ఏ ప్యానెల్ న్యాయవాదులు, సంబంధిత శాఖ సిబ్బంది మరియు దివ్యాంగులులి పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి ని చేయడమే మన ఏకైక లక్ష్యం

### డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి



**లోకల్ గైడ్/ సంగారెడ్డి :** సంగారెడ్డి లో జరిగిన తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ సంఘటన్ సృజన్ అభియాన్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి, హాజరైన ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ లింగం నాయక్ రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి గా చేయడమే ఏకైక లక్ష్యం గా ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సంగారెడ్డి డిసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డి పట్టణం లో జరిగిన ఆదివాసి కాంగ్రెస్ జిల్లా కమిటీ ఎన్నికకోసం ఏర్పాటుచేసిన సంఘటన్ సృజన్ కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందునుండి దేశ ప్రజలకు సేవ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు నిచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమానికి హాజరైన ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ లింగం నాయక్ మాట్లాడుతూ ఆదివాసీలు, యానాదిలు, చెంచులు మొదటినుండి కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతీ గిరిజనుడి కి గుర్తింపు ఇచ్చేందుకు సంఘటన్ సృజన్ అభియాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు జిల్లా కమిటీ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్,జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ నాయక్, ఇంచార్జ్ కిషన్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళతో.. మహిళల ఆరోగ్యానికి భరోసా

**ముందస్తు పరీక్షలతో మహమ్మారిని ముందే గుర్తింపు**

**మంగళ, గురువారాల్లో ప్రత్యేక వైద్య సేవలు.. వేలాది మంది మహిళలకు అండగా ప్రభుత్వ వైద్యం**

**ముందస్తు పరీక్ష.. ముందస్తు గుర్తింపు.. సకాలంలో చికిత్స.. ఆరోగ్యకరమైన జీవనకాలానికి ఇదే మార్గం**

**మహిళలు ... మీ ఆరోగ్యం కోసం రెండు రోజులు.. మర్చిపోవద్దు**

**260 మందిలో వివిధ రకాల క్యాన్సర్ గుర్తింపు..**

**చికిత్స, రిఫరల్, ఫాలోఅప్‌తో నిరంతర పర్యవేక్షణ**

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ నిరంతర పర్యవేక్షణలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు**

**ఖమ్మం, సెప్టెంబర్-08: లోకల్ గైడ్:** మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, పిల్లల సంరక్షణ, ఇంటి బాధ్యతల్లో నిత్యం నిమగ్నమయ్యే మహిళలు చాలా సార్లు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం మరిచిపోతుంటారు. చిన్నపాటి ఆరోగ్య సమస్యను కూడా నిర్లక్ష్యం చేస్తూ.. తీవ్రమైన సమస్యగా మారిన తర్వాత ఆసుపత్రిని ఆశ్రయించే పరిస్థితులు కనిపిస్తుంటాయి. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలో గుర్తిస్తే సకాలంలో చికిత్స అందించే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమం ఖమ్మం జిల్లాలో మహిళల ఆరోగ్యానికి ఒక రక్షణ కవచంలా నిలుస్తున్నది.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పర్యవేక్షణలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సర్వజన ప్రభుత్వ వైద్య విభాగం సమర్థవంతంగా అమలు చేస్తున్నది. జిల్లాలోని సర్వజన ఆసుపత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి మంగళవారం, గురువారం నిపుణులైన మహిళా వైద్యులచే మహిళలకు ప్రత్యేకంగా ఉచితంగా ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. ఓపీ నమోదు నుంచి స్క్రీనింగ్, పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, అవసరమైన ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫరల్, చికిత్స అనంతరం ఫాలో అప్ వరకు సేవలను అనుసంధానం చేస్తున్నారు.ఇంటి దగ్గర్లోనే.. సమగ్ర ఆరోగ్య పరీక్షలు:మహిళలు తమ ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ వైద్య కేంద్రాల్లోనే ఆరోగ్య మహిళ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఓపీ నమోదు, ఆన్‌లైన్ డేటా నమోదు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరాన్ని బట్టి వివిధ రకాల అధునాతన పరీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా 35 సంవత్సరాలు పైబడిన మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.మామోగ్రామ్, పాప్‌స్మియర్, రక్త పరీక్షలు, ఉదర భాగం అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే, ఈసీజీ వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. రొమ్ములో గడ్డలు వంటి అనుమానాస్పద లక్షణాలను గుర్తించడంతో పాటు అవసరమైన వారికి ఎఫ్ఎన్ఏసీ, కాల్పోస్కోపీ, సర్వైకల్, ఎండోమెట్రియల్ బయాప్సీ వంటి తదుపరి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కుటుంబ నియంత్రణ సేవలు, శస్త్రచికిత్స ఓపీ సేవలు, తదితర సేవలు కూడా అందిస్తున్నారు.

లక్షణాలు వచ్చే వరకు ఎందుకు ఆగాలి:

మామోగ్రామ్, పాప్‌స్మియర్, అల్ట్రాసౌండ్ వంటి పరీక్షల్లో ఏదైనా అనుమానాస్పద ఫలితం వస్తే అక్కడితో వదిలేయకుండా తదుపరి పరీక్షలకు పంపిస్తున్నారు. అవసరమైన చోట బయాప్సీ, ఎఫ్ఎన్ఏసీ,




కాల్పోస్కోపీ వంటి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తున్నారు. నిర్ధారణ అయిన కేసులకు అవసరమైన చికిత్స కోసం హైదరాబాద్‌తో పాటు ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తున్నారు.

49 వేలకు పైగా ఓపీ సేవలు:

ఖమ్మం సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్ నిరంతర పర్యవేక్షణ చేస్తూ వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందుకు ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా అందుతున్న సేవల గణాంకాలే నిదర్శనం. 2023 మార్చి 8 నుంచి 2026 ఆగస్టు 31 వరకు 49,202 ఓపీ సేవలు నమోదయ్యాయి. ఈ కాలంలో 4,900 పాప్‌స్మియర్ పరీక్షలు నిర్వహించగా, 264 కేసుల్లో అసాధారణ ఫలితాలు గుర్తించారు. అలాగే 6,102 మామోగ్రామ్ పరీక్షలు నిర్వహించగా, 973 కేసుల్లో అసాధారణ ఫలితాలు నమోదయ్యాయి.ఉదర భాగానికి సంబంధించిన సమస్యలను గుర్తించేందుకు 9,149 అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించారు. వీటిలో 2,872 కేసుల్లో అసాధారణ ఫలితాలు గుర్తించబడ్డాయి. అనుమానాస్పద ఫలితాలను నిర్లక్ష్యం చేయకుండా తదుపరి వైద్య పరీక్షలకు అనుసంధానం చేయడం ద్వారా వ్యాధిని ముందుగానే గుర్తించే ప్రయత్నం కొనసాగుతోంది.

పరీక్షలతో ఆగలేదు.. నిర్ధారణ వరకు తీసుకెళ్లారు:

ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రత్యేకత కేవలం స్క్రీనింగ్ నిర్వహించడంలోనే లేదు. పరీక్షల్లో అనుమానాస్పద ఫలితాలు వచ్చిన మహిళలను తదుపరి స్థాయి పరీక్షలు, వైద్య సేవలకు అనుసంధానం చేస్తున్నారు. ఎఫ్ఎన్ఏసీ, కాల్పోస్కోపీ, బయాప్సీ వంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాల్పోస్కోపీ ద్వారా 245 మందికి సేవలు అందించగా, క్రయోథెరపీ సేవలు 22 మందికి అందించారు. ఇలా ఒక మహిళ ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి పరీక్షలు నిర్వహించడం, అనుమానిత కేసును గుర్తించడం, వ్యాధిని నిర్ధారించడం, అవసరమైతే ఉన్నత వైద్య కేంద్రానికి పంపించడం, చికిత్స అనంతరం పర్యవేక్షించడం వరకు ఒక సమగ్ర వైద్య వ్యవస్థగా కార్యక్రమం కొనసాగుతున్నది.

260 మందిలో క్యాన్సర్ గుర్తింపు:

ముందస్తు స్క్రీనింగ్ ఎంత కీలకమో ఖమ్మం జిల్లాలో నమోదైన ఫలితాలు తెలియజేస్తున్నాయి. 2023 మార్చి 8 నుంచి ఇప్పటివరకు ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మొత్తం 260 మందిలో వివిధ రకాల క్యాన్సర్ లేదా క్యాన్సర్‌కు సంబంధించిన వ్యాధులు గుర్తించారు. వీరిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 95 మంది, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా 165 మంది గుర్తించబడ్డారు.థైరాయిడ్‌కు సంబంధించిన కేసుల్లో 19 మందిలో క్యాన్సర్ గుర్తించగా, ఫోలిక్యులర్ నియోప్లాజం, పాపిల్లరీ కార్సినోమా వంటి కేసులు కూడా గుర్తించారు. అండాశయ మాలిగ్నెన్సీ, ఇంగ్వైనల్ లింఫ్ నోడ్, సాఫ్ట్ టిష్యూ సార్కోమా, మెటాస్టాసిస్, సర్వైకల్ లింఫ్ నోడ్, వెర్రుకస్ లోయర్ లిప్ వంటి అరుదైన కేసులను కూడా వైద్య బృందాలు గుర్తించాయి. ఎడమ అడ్నెక్సల్ ప్రాంతంలో 7.9 సెంటీమీటర్ల x 6 సెంటీమీటర్ల పరిమాణంలో గాయం గుర్తించిన కేసును కూడా తదుపరి వైద్య సేవలకు అనుసంధానం చేశారు.

ఒక్కో కేసుపై ప్రత్యేక శ్రద్ధ:

క్యాన్సర్ నిర్ధారణతో వైద్య సేవలు ముగియడం లేదు. గుర్తించిన ప్రతి కేసును అవసరమైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తున్నారు. హైదరాబాద్ లో మెరుగైన చికిత్స అవసరమైన వారికి అక్కడి వైద్యసేవలను పొందేలా మార్గనిర్దేశం చేస్తున్నారు. చికిత్స అనంతరం తిరిగి ఫాలో అప్ చేయడం ద్వారా బాధితుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.పొరుగు జిల్లాల నుంచి వచ్చినా.. సేవల్లో వెనుకడుగు లేదు:ఖమ్మం ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి మరో నిదర్శనం చుట్టు పక్కల ప్రాంతాలు, పొరుగు జిల్లాల నుంచి కూడా మహిళలు వైద్యం కోసం రావడం. రోగుల సంఖ్య పెరగడంతో పని భారం పెరుగుతున్నప్పటికీ వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్న వనరులతో సేవలను కొనసాగిస్తున్నారు..

కలెక్టర్ పర్యవేక్షణలో.. మరింత చేరువగా ప్రభుత్వ వైద్యం:

జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ పర్యవేక్షణలో జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించడంపై ప్రత్యేక దృష్టి కొనసాగుతున్నది. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో స్క్రీనింగ్ సేవలు సక్రమంగా అందేలా చూడటంతో పాటు, గుర్తించిన కేసులకు తదుపరి వైద్య సేవలు అందడం, అవసరమైన వారికి ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫరల్, చికిత్స అనంతరం ఫాలోఅప్ వంటి అంశాలపై వైద్య విభాగంతో సమన్వయం చేస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ఆరోగ్య అవగాహన పెంపొందించడం కూడా కార్యక్రమంలో ముఖ్య భాగంగా కొనసాగుతోంది.

మీ ఆరోగ్యం కోసం రెండు రోజులు.. మర్చిపోవద్దు:

మహిళలు తమ ఆరోగ్య సమస్యలను దాచుకోవడం లేదా నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రికి వచ్చే పరిస్థితి మారాలి. ఆరోగ్య సమస్య ఉన్నా లేకపోయినా, ముఖ్యంగా 35 సంవత్సరాలు పైబడిన మహిళలు ముందస్తు స్క్రీనింగ్ చేయించుకోవడం అవసరం.ప్రతి మంగళవారం, గురువారం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆరోగ్య మహిళ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. పరీక్షల కోసం కేటాయించే కొద్ది సమయం భవిష్యత్తులో ఎదురయ్యే పెద్ద ఆరోగ్య సమస్యను ముందుగానే గుర్తించేందుకు ఎంతో విలువైనదిగా మారవచ్చు.

ఆరోగ్య మహిళ.. ప్రతి మహిళకు ఒక అవకాశం:

కుటుంబం కోసం ఎన్నో త్యాగాలు చేసే మహిళ.. తన ఆరోగ్యం కోసం కూడా కొంత సమయం కేటాయించాలి. "నాకు ఏమీ లేదు" అని భావించడం కంటే "ఒక్కసారి పరీక్ష చేయించుకుందాం" అనే ఆలోచన ఎంతో ముఖ్యం. ఒక సాధారణ పరీక్షలోనే దాగి ఉన్న వ్యాధి బయటపడే అవకాశం ఉంది. ముందే గుర్తిస్తే సకాలంలో చికిత్స పొందే అవకాశం కూడా ఉంటుంది.

అందుకే ప్రతి మహిళకు ఒక విజ్ఞప్తి --- ఆరోగ్యాన్ని వాయిదా వేయకండి.. పరీక్షలను నిర్లక్ష్యం చేయకండి. ప్రతి మంగళవారం, గురువారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి. మీ ఆరోగ్యం కోసం మీరు వేసే ఒక్క అడుగు.. మీ కుటుంబ భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తుంది.

## ఆరదర్శక ఓటర్ జాబితా జాబితా రూపొందించడమే ఎన్నికల సంఘం ముఖ్య ఉద్దేశం

**సర్ నల్లగొండ జిల్లా ఓటర్ జాబితా పరిశీలకు రాలు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఏ. దేవసేన**

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** పారదర్శక ఓటరు జాబితా రూపొందించడమే ఎన్నికల సంఘం ముఖ్య ఉద్దేశమని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు మరియు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన అన్నారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), ఓటరు జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధుల తో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు.సర్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ పై ముందుగా ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితా పరిశీలకు రాలకు వివరిస్తూ నల్గొండ జిల్లాలో జిల్లా యంత్రాంగం, సర్ ప్రక్రియను సవ్యంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నారని ,ఎలాంటి ఇబ్బంది లేదని, సర్ లో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ మొదలుకొని కిందిస్థాయి బిఎల్ఓ వరకు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. అయితే మ్యాపింగ్ కానీ, పేర్లు, చిరునామా,తదితర విషయాలలో తేడాలున్న ఓటర్లకు జారీచేసిన నోటీసుల విషయంలో బిఎల్ఓ లకు సరైన అవగాహన లేనందువల్లా ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నోటీసులకు సమర్పించే ధ్రువపత్రాలు అలాగే ఓటర్లకు ఉన్న అపోహలను తొలగించడం, తదితర విషయాల్లో వార్తాపత్రికలు, స్థానిక ఛానల్స్ ద్వారా అవగాహన కల్పిస్తే బాగుంటుందని, 80 సంవత్సరాలకు పైబడి నోటీసు అందుకున్న ఓటర్లకు వారి ఇంటి దగ్గరే విచారణ నిర్వహిస్తే బాగుంటుందని ,రెండు ఓట్లు ఉన్న వారిని తొలగించి ఒకే చోట ఓటు హక్కు కల్పించాలని, ఓటరు జాబితా పరిశీలకు రాలి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఓటరు జాబితా పరిశీలకురాలు దేవసేన మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాను పూర్తి పారదర్శకంగా తయారు చేయాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశమని, ఇందులో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండాలని, అలాగే అర్హత లేని వారు జాబితాలో ఉండకూడదని, ఈ విషయంలో అధికారులతో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కలిసి పని చేస్తే సాధ్యమవుతుందని అన్నారు. నోటీసులు అందుకున్న



ఓటర్లు వారికి సంబంధించిన దృవపత్రాలను బిఎల్ఓ లకు సమర్పించే విషయంలో బిఎల్ఓ, బిఎల్ఏ ఇద్దరు కలిసి నోటీసు జారీ చేసిన వారి వద్దకు వెళ్లి ఎలాంటి ధ్రువపపత్రాలు కావాలో ముందే తెలియజేయాలని, మ్యాపింగ్ కాని , జాబితాలో పేరు ఉండి చిరునామా దొరకనీ , సరైన ధృవపత్రాలు లేని వారి విషయంలో పేరు పేరును జాగ్రత్తగా పరిశీలించి వారితో సంబంధం ఏర్పరచుకొని వారి సమస్యను పరిష్కరించేలా ఈఆర్వో,ఏ ఈ ఆర్ ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు .నోటీసులకు జారీ చేసిన వారి కి నిర్వహించే హియరింగ్ కేంద్రాల వద్ద బిఎల్వోలు, అలాగే రాజకీయ పార్టీల తరపున వారి ప్రతినిధులు ఉంటే అర్హులైన ఏ ఒక్కరి పేరు జాబితా నుండి తొలగిపోవడానికి అవకాశం లేదని చెప్పారు. ఈఆర్వో, ఏఈఆర్వోలు ప్రతి బిఎల్ ఓ తో వారి పరిధిలో జారీ చేసిన నోటీసులు ,అందుకున్న వారి వివరాలు, అలాగే నోటీసులకు సమాధానం ఇస్తూ ధ్రువపత్రాలు సమర్పించిన వారు, నోటీసులకు సమాధానం లేని రాని వారి విషయంలో తీసుకుంటున్న చర్యలు, నోటీస్ అందుకున్న ఓటర్లు ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పిస్తున్నారు అన్న విషయాలపై క్షుణ్ణంగా సమీక్షించాలన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైతే ఒకటికి రెండుసార్లు అవగాహన కల్పించాలని ,బిఎల్ఓ స్థాయిలో ఎవరు నిర్లక్ష్యంగా ఉండవద్దని, అలా ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఒక ఓటర్ కు రెండు చోట్ల ఓటు హక్కు లేకుండా నోటీసు జారీ చేసి ఒక చోటే ఓటు హక్కు ఉండేలా చూడాలని, సర్ ప్రక్రియలు ఎక్కడైనా సమస్యలు ఉంటే అలాంటి వాటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి కూడా తీసుకువెళ్లి పరిష్కరించాలని చెప్పారు. ఎన్నికల జాబితా తయారీ అనుమానాస్పద కార్యక్రమం కాదని,పూర్తి పారదర్శకంగా, అందరికీ తెలియజేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, సర్ ప్రక్రియ పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుందన్నారు . జాబితా తయారీలో ఈ ఆర్వోలు, ఏ ఈ ఆర్ వో లు పూర్తి జాగ్రత్తగా ఉండాలని, అలాగే పార్టీల ప్రతినిధుకలిసి పని చేస్తే తప్పులు లేని జాబితా తయారవుతుందని చెప్పారు .జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు, నియోజకవర్గాలు, ఈఆర్వోలు,ఏ ఈ ఆర్ ఓ లు, బిఎల్ఓ,బి ఎల్ ఏ నియామకం, సర్ లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని వివరాలన్నింటినీ వివరించారు. జిల్లాలో రేషనలైజేషన్ తర్వాత 1861 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రానికి బిఎల్ఓ ను నియమించడం జరిగిందని, అలాగే 5889 మంది బిఎల్ఎలు ఉన్నారని ,15,16,253 మంది ఓటర్లు ఉండగా, 13 లక్షల, పదహారువేల, 860 మంది ఓటర్ల మ్యాపింగ్ జరిగిందని, 13,57,618 ఎన్యుమరేషన్ ఫామ్స్ ను డిజిటలైజేషన్ చేశామని, జిల్లాలో మహిళా పురుష ఓటర్ల నిష్పత్తి 1017 గా ఉందని,762 మంది సీనియర్ సిటిజన్లు, 28,718 దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, మ్యాపింగ్ కానీ, ఓటరు జాబితాలో చిరునామా, వయసు తదితర విషయాలలో తేడాలున్న 2,28,939 మంది ఓటర్లను గుర్తించి వారికి నోటీసులు జారీ చేశామని, విచారణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. నోటీసుల జారీ , హియరింగ్ పై ఈనెల 5,6 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,దేవరకొండ సబ్ కలెక్టర్, ఐఏఎస్ అధికారి కరోలిన్ చింగ్ థియాన్ మావి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఈఆర్వోలు,ఏ ఈ ఆర్ ఓ లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎం ఐ ఎం గౌస్ మోహియుద్దీన్, బిజెపి నుండి పి. లింగస్వామి, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, కాంగ్రెస్ నుండి ఎండి ముంతాజ్ అలీ, సిపిఎం నుండి సైదులు, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి రవి, బీఎస్పీ నుండి రవిశంకర్, ఈ సమావేశానికి హాజరయ్యారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

**అంబేద్కర్ కు బి ఆర్ ఎస్ వినతి**

**ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలి**

**నారాయణపేట సెప్టెంబర్ 8 :** రాష్ట్రంలో ప్రజాస్వామ్యా న్ని, రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని రాజ్యాంగాన్ని పరిరక్షించాల ని మంగళవారం నారాయ ణపేట లో అంబేద్కర్ విగ్రహానికి బి ఆర్ ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షు లు విజయ్ సాగర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభు త్వం పూర్తిగా విఫలమైం నది,ప్రజలకు ఇచ్చిన వంద రోజుల హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికి వెయ్యి రోజులు పూర్తి కావస్తున్నా అనేక హామీలను నేటికీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమ లు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలపై ప్రజలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించే గొంతులను అణచివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో పాలన ఒకవైపు, శాంతిభద్రతల పరిరక్షణ మరోవైపు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవు తున్నదని ముఖ్యంగా ప్రజలు, రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరపున ప్రభుత్వాన్ని



ప్రశ్నించడం బిఆర్ఎస్ పార్టీ బాధ్యత అని, కానీ ప్రజా సమస్యలను లేవనెత్తు తున్న ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై పోలీసు కేసు లు, అరెస్టులు, నిర్బంధాల తో ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రజల సమస్య లను ప్రశ్నించే హక్కు కూడా నేడు లేకుండా పోయింద న్నారు. ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించి సీఎం పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మూడే ళ్లు అవుతున్నా నారాయ ణపేట లో ఒక్క అభివృద్ధి పని జరిగింది లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేపూరి రాములు చెన్నారెడ్డి ప్రతాపరెడ్డి కన్నా జగదీష్ శరణపల్లి రాములు రాంరెడ్డి గురులింగప్ప చిన్నయ్య గుండోళ్ళ మొగులప్ప హనుమంతు మైనార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:12.అంబేద్కర్ కు వినతి పత్రం ఇస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు

RNI NO. APRIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## 31 వార్డు కౌన్సిలర్ సతీష్ రెడ్డి ని సన్మానించిన జగ్గారెడ్డి, నిర్మల

**స్వచ్ఛ వాయు సర్వేక్షణ-2026 రాష్ట్ర స్థాయి అవార్డు కు ఎంపికైన సంగారెడ్డి మున్సిపాలిటీ 31 వ వార్డు**



**లోకల్ గైడ్/ సంగారెడ్డి:** స్వచ్ఛ వాయు సర్వేక్షణ--2026లో రాష్ట్ర స్థాయిలో సంగారెడ్డి మున్సిపాలిటీకి గుర్తింపు లభించడంతోపాటు, 31వ వార్డుకు రూ.10 లక్షల రూపాయల రివార్డు లభించిన సందర్భంగా వార్డు కౌన్సిలర్ జగ్గని సతీష్ రెడ్డి ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి లు సన్మానించారు. సంగారెడ్డి మున్సిపాలిటీలోని 31వ వార్డు కు సంబంధించి 100 శాతం డోర్ టు డోర్ కలెక్షన్, 60 శాతం సోర్స్ సెగ్రిగేషన్, వార్డుల్లో గ్రీన్ డెవలప్మెంట్ , ప్రతి వీధిని డ్రైనేజ్ క్లీనింగ్ చేపట్టడం వంటి అంశాలకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డు తో పాటు వార్డు అభివృద్ధికి రూ.10 లక్షల రివార్డు సైతం లభించినట్లు సతీష్ తెలిపారు. అవార్డు సాధించేందుకు సహకరించిన మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్, కమిషనర్లో పాటు ఇతర అధికారులకు , 31 వ వార్డు ప్రజలకు ఈ సందర్భంగా జగ్గారెడ్డి, నిర్మల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నాయకులు జార్జి,కూన సంతోష్, కిరణ్ గౌడ్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## తల్లాడలో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలి..**

**తాతా మధు దిష్టిబొమ్మ దగ్ధం..**

**కాంగ్రెస్ పార్టీ ర్యాలీలో సందడి చేసిన తెదేపా జెండాలు..**



**తల్లాడ, సెప్టెంబర్,8: లోకల్ గైడ్:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా-మధును తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గారి ఆదేశాల మేరకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నుండి వివిధ గ్రామాల నుండి వచ్చిన సుమారు 700 పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి సత్తా చాటారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలు నడుమ కాంగ్రెస్ జిందాబాద్.. తాతా మధును సస్పెండ్ చేయాలి.. రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ హోరెత్తిన నినాదాలు చేశారు. అక్కడనుండి తల్లాడ పట్టణం చుట్టూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఎదురుగా తాత మధు దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దగ్ధం చేశారు. అనంతరం కాంగ్రెస్ తల్లాడ మండల ఇంచార్జ్ మూడుముంతల గంగరాజు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో గౌరవప్రదంగా ఉండే స్పీకర్ గడ్డం ప్రసాద్ పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. తక్షణమే ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ జెండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవాదయ పరిధిలోకి అంజనాపురం భక్తాంజనేయ స్వామి దేవస్థానం..

**దేవాదయ ధర్మాదయ ఖమ్మం డివిజన్ పరిశీలకులు ఆర్. సమత..**




**తల్లాడ : లోకల్ గైడ్:** మండలంలోని అంజనాపురం (రేచర్ల) గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానంను ప్రభుత్వ దేవాదయ ధర్మాదయ శాఖలోకి స్వాధీనం చేసుకున్నట్లు దేవాదయ ధర్మాదాయ శాఖ ఖమ్మం డివిజన్ పరిశీలకులు ఆర్. సమత తెలిపారు. బుధవారం అంజనాపురంలో దేవాలయ పాలకవర్గం సభ్యుల సమక్షంలో ఈ విషయాన్ని ప్రకటించారు. గ్రామస్తులు దేవాలయాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ప్రజావాణి ద్వారా వినతులు అందటంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇకనుండి దేవాలయంతో పాటు చుట్టుపక్కల భూములు ప్రభుత్వ దేవాలయ పరిధిలోకి వస్తాయని పేర్కొన్నారు. దీనికి గ్రామస్తులందరూ ఆమోద యోగ్యం తెలపడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొమ్మినేని ప్రభాకర్, కేతినేని చలపతి, నల్లగొర్ల కృష్ణయ్య, గురజాల వెంకటయ్య, పాముల కృష్ణారావు, చందా వెంకటేశ్వర్లు, అనుమోలు కోటేశ్వరరావు, కిన్నెర వెంకటేశ్వర్లు, గురజాల సుబ్బారావు, కొండా లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

## కంటి వైద్య రివ్యూ శిబిరానికి అనూహ్య స్పందన.

**కంటి పరీక్షలకు క్యూ కట్టిన వృద్ధులు.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2, 2026 న మునుగోడు నియోజకవర్గ ప్రజలకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్లకు ఎంపికై ఆపరేషన్లు చేయించుకున్న వారికి మంగళవారం, మరోమారు పరీక్షించడానికి మునుగోడు లోని గౌరవ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రివ్యూ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ రివ్యూ వైద్య శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న కొత్తవారికి కూడా కంటి పరీక్షలు నిర్వహించారు గతంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 95 మందికి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేసిన కండ్ల పనితీరును పరిశీలించారు.. ఇదే వైద్య శిబిరంలో మరో 195 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 52 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో 51 మందిని వెంటనే కంటి శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. 127 మంది కళ్ళజోళ్ళు వాడాలని సూచించారు... ఈ 127 మందికి వచ్చేవారం కళ్ళజోళ్ల పంపిణీ జరుగుతుంది.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పిద్దాం

**కలెక్టర్ ప్రతీక్ జైన్**



**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 10వ తేదీన ఉదయం 10:30 గంటలకు సంగారెడ్డి కలెక్టరేట్ సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఉద్యమించిన గొప్ప వీరనారి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించాలని కలెక్టర్ కోరారు.

## హైదరాబాద్‌లో పీడీఐ టెక్నాలజీస్ సీటీఓ రఘు బొంగుల పర్యటన....

**ఏఐ వ్యూహం వెల్లడి....**



**మాదాపూర్ లోకల్ గైడ్:** నాలుగు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా రిటైల్, పెట్రోలియం రంగాలకు టెక్నాలజీ పరిష్కారాలు అందిస్తున్న పీడీఐ టెక్నాలజీస్‌లి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ రఘు బొంగుల సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు మాదాపూర్, జూబ్లీ ఎన్‌క్లేవ్‌లోని లిఎస్‌వీజీ బిల్డింగ్‌లిలో ఉన్న హైదరాబాద్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భారత ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, ఏఐ ఆధారిత పరివర్తన వ్యూహాన్ని వెల్లడించారు. ఉత్పాదకత పెంపు, వేగవంతమైన అభివృద్ధి, ఉత్పత్తుల నాణ్యత, కస్టమర్ కేంద్రిత సేవలపై దృష్టి పెట్టాలని, ఏఐ, నూతన సాంకేతికతలను ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో సమగ్రంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు కార్యాలయాల్లో కలిపి దాదాపు 600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, భారత్ పీడీఐకి ముఖ్యమైన ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగిందని వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజినీరింగ్, హైదరాబాద్ సెంటర్ హెడ్ రవి మొచర్ల తెలిపారు. భారత బృందాలను మరింత విస్తరించి, గ్లోబల్ ఉత్పత్తుల్లో భాగస్వామ్యం పెంచుతామని ఆయన పేర్కొన్నారు.

# తాత మధు వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం



**ములుగు జిల్లా గోవిందరావుపేట( లోకల్ గైడ్ ) :** గోవిందరావుపేట: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో తాత మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ.. దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని మండిపడ్డారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావులతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభ పరిసరాల్లో హంగామా చేయడం, పోడియంను చుట్టుముట్టి ఫర్నిచర్‌కు నష్టం కలిగించే విధంగా వ్యవహరించడం అత్యంత శోచనీయమన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వేదికను రాజకీయ లబ్ధి కోసం వేదికగా మార్చడం తగదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే అసెంబ్లీకి వచ్చి దమ్ముంటే చర్చిద్దామని సవాల్ చేస్తున్నా.. బీఆర్ఎస్ నాయకులు మాత్రం అసెంబ్లీకి వచ్చి చర్చించకుండా బయట రోడ్లపై హంగామా చేయడం ఎందుకని ప్రశ్నించారు."మీ పదేళ్ల పాలనలో ఏం చేశారు? కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? ప్రజల ముందే అసెంబ్లీలో చర్చిద్దాం. మీ దగ్గర ఆధారాలు ఉంటే అసెంబ్లీలో మాట్లాడి నిరూపించండి. బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్ష సభ్యులకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం లేకుండా చేసిన వారు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రతిపక్షాలకు ప్రజా సమస్యలను లేవనెత్తే అవకాశం కల్పిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగుతోందని తెలిపారు.అసెంబ్లీలో చర్చించి తమ ఆరోపణలను నిరూపించుకునే ధైర్యం లేకనే బీఆర్ఎస్ నాయకులు రోడ్లపై ర్యాలీలు, నిరసనలు, రాజకీయ హంగామా చేస్తున్నారని విమర్శించారు. వారి వ్యవహారశైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, మహిళలు, పేదలు, యువత సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు ,, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని పాలడుగు వెంకటకృష్ణ అన్నారు."వ్యక్తిగత దూషణలు, రాజ్యాంగ పదవుల అవమానాలు మానుకుని ప్రజా సమస్యలపై చర్చకు రావాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చకు సిద్ధంగా ఉన్నారు. దమ్ముంటే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీకి వచ్చి చర్చించాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు కనతల నాగేందర్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామ్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు చింత క్రాంతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భైరి అభిలాష్, మాజీ ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, గుండెబోయిన నాగమణి - అనిల్ యాదవ్, కాడబోయిన రవి, జిల్లా కార్యదర్శి సూరపనేని జగ్గారావు రెడ్డి, జంపాల చంద్రశేఖర్, భూక్య రాజు గార్లతో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు..

## సబితా ఇంద్రారెడ్డి పై జరిగిన సంఘటనకు నిరసనగా అట్టుడికిన మహేశ్వరం నియోజకవర్గం.

**మహిళా ప్రజాప్రతినిధిపై అనుచిత ఘటనను తీవ్రంగా ఖండించిన నాయకులు, కార్యకర్తలు.**

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.**





**మహేశ్వరం, ( లోకల్ గైడ్ ):** మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి పై జరిగిన సంఘటనకు నియంత పాలనకు అద్దం పడుతుందని మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ఎ పార్టీ కార్యదర్శి మూర్కుంట్ల అరవింద్ శర్మ, ఉపాధ్యక్షులు లక్ష్మి నరసింహారెడ్డిలు విమర్శించారు. మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై అసెంబ్లీ వద్ద జరిగిన ఘటన నిరసనగా మంగళవారం బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తీవ్రస్థాయిలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి పై జరిగిన ఘటనను వారు తీవ్రంగా ఖండించారు. ప్రజలకు సేవలందిస్తున్న మహిళా ప్రజాప్రతినిధి పట్ల ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు. ప్రజా జీవితంలో ఉన్న మహిళల గౌరవానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హైకోర్టు వారు కఠినంగా వ్యవహరించాలని కోరారు.ఇది కేవలం ఒక నాయకురాలికి జరిగిన అవమానం కాదు. సబితా ఇంద్రారెడ్డిపై అసెంబ్లీ సాక్షిగా జరిగిన ఘటనను ప్రతి మహిళా గౌరవానికి సంబంధించిన అంశంగా చూస్తున్నామని. ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాలు సహజం. కానీ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరఫున ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన నిరసనతో సబితా ఇంద్రారెడ్డి కి మద్దతుగా పార్టీ శ్రేణులు ఒక్కతాటిపైకి వచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.మహిళ ఎమ్మెల్యేల గౌరవం, ప్రజాస్వామ్య విలువలు, ప్రజాప్రతినిధుల పట్ల మర్యాద ఉండాలాన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు , వివిధ మండలాలు డివిజన్ల అధ్యక్షులు ఆంగోత్ రాజు నాయక్, అర్కల కామేష్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, జల్లెల్ల లక్ష్మియ్య , పెండ్యాల నగేష్ (హౌస్ అరెస్ట్), పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్లు మంచే పాండు యాదవ్, చెంద్రశేఖ, సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య , అంబయ్య యాదవ్, పి.సుధాకర్ రెడ్డి, డి.వెంకటేశ్వర రెడ్డి, మునగపాటి నవీన్, సయ్యద్ అదిల్ అలీ, కాడమోని ప్రభాకర్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఛైర్మన్లు, మహిళా నాయకురాల్లు సుశీల రెడ్డి, లలితా జగన్, గీత రవికుమార్, మునగపాటి స్వప్న నవీన్, పంతంగి మాధవి, వంగేటి లక్ష్మి, దీపికా శేఖర్ రెడ్డి, స్వప్న జంగారెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, సునీత పటేల్, ధనలక్ష్మి రాజు, రేఖ లక్ష్మణ్, పద్మా అంజయ్య, అనిత అనిల్ కుమార్ యాదవ్, రేఖా రమేష్, సునీత బాలరాజ్, జెన్నపల్లి పద్మ, సభావత్ మంజుల, జటోత్ సుజాత, కత్రావత్ భామిని, డి కృష్ణవేణి, కాడమోని స్వాతి ప్రభాకర్, అవులకాడి, సున్నం స్వప్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## దళిత శాసనసభ్యులు స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ పై తాత మధు చేసిన అసభ్య కర అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ భారీ నిరశన ర్యాలీ నిర్వహించిన......



రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ - సత్తుపల్లి : లోకల్ గైడ్:పట్టణం, క్యాంప్ కార్యాలయం నుండి సత్తుపల్లి మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి సత్తుపల్లి ఎన్టీఆర్ బస్టాండ్ రింగ్ సెంటర్ లో ఎమ్మెల్సీ తాత మధు, కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చెసిన......సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ శ్రేణులు. దళితుల ను చిన్న చూపు చూస్తూ వారిని బహిరంగా, హేళన చేస్తూ, అవమాన పరుస్తూ, అసభ్య కరం గా దుసిస్తూ, దళిత జాతిని అవమాన పరిచి,మాట్లాడిన తాత మధు ను వెంటనే ఎమ్మెల్సీనుండి భర్తరఫ్ చెయ్యాలి అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గారు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన..... కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు,బీసీ సంఘాలు, ఎన్ ఎస్ యువిద్యార్థులు, నాయకులు:: కెసిఆర్ తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలి అని డిమాండ్ చేసిన.....డాక్టర్ మట్టా దయానంద్ ఒక దళిత మాజీ అయి ఉండి సాటి దళిత స్పీకర్ గారిని అవమాన పరిచి, భూతులు మాట్లాడితే టిఆర్ఎస్పార్టీ కి మద్దతూ తెలుపుతూ ర్యాలీ చేసిన మాజీ ఎమ్మెల్యే విజ్ఞతకు వదిలేస్తున్నాము అని అడిగిన... డాక్టర్ మట్టా దయానంద్ ఆనాడు మీరు తెలుగుదేశం పార్టీ లో ఉండి పార్టీ ని అనరాని మాటలు మాట్లాడి, పార్టీ అంటే, కెసిఆర్ అంటే ఒక మోసపూరిత పార్టీ, మనుషులు అని చెప్పిన మీరు 3 సార్లు తెలుగుదేశం పార్టీ లో గెలిచి, అన్ని పదవులు అనుభవించి, మీరు తెలుగుదేశం పార్టీ ని, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను మోసం చేసి అదే పార్టీ లో చేరటం విడ్డురం అని తెలిపిన ........ డాక్టర్ మట్టా దయానంద్ ఆనాడు టిఆర్ఎస్పార్టీ మేము అందరం వున్నాము.. మేము టిఆర్ఎస్ కోసం కష్ట పడ్డాము, ఏనాడూ పార్టీ కి మోసం చెయ్యలేదు....కానీ మమ్మల్ని మోసం చేసింది పార్టీ, కెసిఆర్, కేటీఆర్..... గుర్తింపు లేని పార్టీ లో నుండి తిరిగి మరల కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు మద్దతూ, ఆసిస్సులు తో వచ్చాము, గెలిచాము.....డాక్టర్ మట్టా దయానంద్

## ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- ఏసీపీ శ్రీకాంత్ గౌడ్**





**మహేశ్వరం, ( లోకల్ గైడ్ ):** ప్రమాదరహిత వాతవరణంలో ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆర్ జీఐఏ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ సూచించారు. మంగళవారం పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ ప్రభుత్వ విభాగాలతోపాటు గణేష్ మండపాల నిర్వహకులతోపాటు స్థానిక నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మండపాల నిర్వహకులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మండపాల పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి భద్రతలను పర్యవేక్షించాలన్నారు. ఉత్సవాలు భక్తి పారవశ్యంలో నిర్వహించాలని, మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొంటు ప్రశాంత వాతవరణానికి భంగం కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాల వారికి అందించే విధంగా నిర్వహకులు జాగ్రత్తలు తీసుకోవాలని పహాడిషరీఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. నవరాత్రి వేడుకల్లో అశ్లీలతకు తావులేకుండా మండపాల వద్ద భక్తిరసమైన భజన, పాటలను భక్తులకు వినిపించాలన్నారు. అసభ్యకరమైన డ్యాన్సులు కార్యక్రమాలు ఏర్పాటు చేసి స్థానికంగా ఇబ్బందికరమైన చేష్టలు చేయవద్దని సూచించారు. జల్పల్లి పెద్ద చెరువులో నిమజ్జన ఏర్పాట్లను పూర్తి చేసి గణేష్ నవరాత్రి మూడో రోజు నుండే అందుబాటులోకి తీసుకువస్తామని జల్పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్రామ్ తెలిపారు. స్థానికంగా సీసీ కెమెరాలతోపాటు దేలైట్స్ ఏర్పాటు చేసి హైడ్రాలిక్ క్రేన్లను వినియోగిస్తామని తెలిపారు. నవరాత్రులు ముగిసే వరకు క్రేన్లు అందుబాటులో ఉంటాయని డీసీ వెంకట్రామ్ తెలిపారు. మండపాల వద్ద ప్రమాదాల నివారణ కోసం నాణ్యమైన వైర్లతోపాటు మంటలువ్యాప్తి చెందకుండా ఎలక్ట్రికల్ పరికరాలను వినియోగించాలని ఏడీ శంకర్ తెలిపారు. మండపాల వద్ద కాత్కలికంగా ఏర్పాటు చేసే స్విచ్ బోర్డుల వద్ద ఐరెన్, ఇతర ప్రమాద రహిత బోర్డులను వినియోగించాలని సూచించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసే దివ్వేల వద్ద తగిన జాగ్రతలు తీసుకుని అయిల్ లికేజీలు లేకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్వర్క్స్. అగ్నిమాపకశాఖ అధికారులతోపాటు ఎస్సైలు లక్ష్మయ్య, దయాకర్రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంపై యువతకు అవగాహన అవసరం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్08(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ, ప్రజాస్వామ్యంపై యువత అవగాహన కలిగి ఉండాలని కాంగ్రెస్ యువ నాయకుడు విష్ణు రెడ్డి అన్నారు. బొల్లికుంట లోని వాగ్దేవి కళాశాలలో నిర్వహించిన వాగ్దేవి మోడల్ తెలంగాణ స్టేట్ మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి కాంగ్రెస్ యువ నాయకుడు విష్ణు రెడ్డి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మోడల్ యునైటెడ్ నేషన్స్, మాక్ అసెంబ్లీ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతోపాటు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ప్రజా సమస్యలపై అధ్యయనం చేసి, వాటిపై బాధ్యతాయుతంగా చర్చించడం, భిన్నాభిప్రాయాలను గౌరవించడం వంటి అంశాలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే సమాజంలోని సమస్యలపై అవగాహన పెంచుకుని, వాటి పరిష్కారానికి ఆలోచించే దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, యువతకు అవకాశాలు వంటి అంశాలపై యువత చైతన్యంతో ఉండాలని అన్నారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ మద్ది మహేందర్ రెడ్డి సెక్రటరీగా ఏకగ్రీవ ఎన్నిక..




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 8 ( లోకల్ గైడ్ ) :** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా ఏర్పడిన సివిల్ ఫోర్స్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం ఎస్. హెచ్.ఓ మద్ది మహేందర్ రెడ్డి సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిజాయితీగల పోలీస్ అధికారిగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో విశేష కృషి చేస్తున్న ఆయనకు ఈ పదవి దక్కడం పట్ల పోలీస్ శాఖలో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, పోలీస్ ఆఫీసర్ల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఇబ్రహీంపట్నం ప్రజలు కూడ సీఐ మద్ది మహేందర్ రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# గణేష్ మండపం నిర్వాహకులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

ప్రతి గణేష్ మండలి నిర్వాహకులు జాగ్రత్తలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలి
పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను తప్పకుండా పొందుపరచాలి.
గణపతి మండపాల వద్ద లాటరీ లు నిర్వహించవద్దు.

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 8 :** గణపతి మండపాల నిర్వాహకులు పోలీసులు సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అన్నారు. మంగళవారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ పోలీసు శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అనేది కేవలం మండపం నిర్వహణ, నిమర్జనం తేదీ, సమయం, ప్రయాణించే దారి, ప్రదేశం, నిర్వాహకుల వివరాలు, వాలంటీర్ల వివరాలు, మండపముకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణపతి విగ్రహాలను మండపాలలో ఏర్పాటు చేయుటకు ముందస్తు సమాచారం ఇవ్వడం కోసమే అని, మండప నిర్వాహకులు వివరాలను ఆన్లైన్ నందు సమర్పించాలని అన్నారు. అందుకొరకు ష్ట్రజూ://జూశీశ్రీఱష్వ-జూశీశ్రీఱష్ఱశ్రీ.ంజూశీశ్రీఱష్వ.స్త్రశీజ.ఱఅ అనే ంఱవ నందు వివరాలు పొందు పరచాలని సూచించారు. గత సంవత్సరం నమోదు చేసిన వివరాలు ఉన్నట్లయితే వాటి ద్వారా ఈ సంవత్సరం సైతం వివరాలను అదే నెంబర్తో అదే సమాచారాన్ని తిరిగి సమర్పించవచ్చు. మండప నిర్వాహకులు గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్యంగా సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదు అని, ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్కు గాని, పోలీసు వారికి లేదా డయల్ 100/112 కు సమాచారం అందించలని సూచించారు. ఈ పండుగను గణేష్ నిమజ్జన ఉత్సవాలను అందరు ఆనందోత్స వాల మధ్య శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో గణపతి మండపాల వద్ద లాటరీ నిర్వహించవద్దని, అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు చేసుకోబడతాయని తెలియజేశారు.

## సెప్టెంబర్ 10 చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు శ్రీధర్ల ధర్మేంద్ర పిలుపు.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 08 (లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రిటైర్డ్ ఎంప్లాయ్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీధర్ల ధర్మేంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ పిఆర్టియు భవన్ లో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీధర్ల ధర్మేంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రిటైర్డ్ ఎంప్లాయిస్ బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలని సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫార్,కోశాధికారి సూర కుమార స్వామి,మేకిరి దామోదర్,ఇంద్ర సేనా రెడ్డి,విశ్వనాథం,క్షీర సాగర శ్యాం, బత్తినీ సారయ్య, ములుగు గణపతి, మంగు శ్రీనివాస్, పెద్ది అంజనేయులు, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సపోర్టివ్ సూపర్ విజన్ చేయండి- టీచర్లకు తోడుగా ఉండి పాఠశాలల విద్యాభివృద్ధికి తోడ్పడండి

జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం పిలుపు

ప్రైమరీ మరియు యుపిఎస్ పాఠశాలల ప్యానల్ ఇన్స్పెక్షన్ టీంలని జిల్లాస్థాయిలో ఏర్పాటు

పానల్ సభ్యులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి జి సదానందం



**ఖమ్మం, సెప్టెంబర్ ,8, లోకల్ గైడ్:** మధ్యాహ్నం సైన్స్ మ్యూజియం ఖమ్మం నందు జిల్లా అక్కడ మీకు మానిటరింగ్ అధికారి అధ్యక్షతన ప్రైమరీ మరియు యుపిఎస్ పాఠశాలల ప్యానల్ ఇన్స్పెక్షన్ టీంల కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ జి సదానందం , మాట్లాడుతూ పానల్ సభ్యులు టీచర్ సపోర్టివ్ గైడెన్స్ చేయాలని, టీచర్స్ కి కావలసినటువంటి సపోర్టుని అందజేస్తూ స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పాటు చేసి పాఠశాలను అభివృద్ధి చేయటంలో ప్యానల్ ఇన్స్పెక్షన్ టీంలు పనిచేయాలి అని తెలియజేశారు జిల్లాస్థాయిలో మొత్తం తొమ్మిది ఇన్స్పెక్షన్ ప్యానల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది , ప్రతి ప్యానెల్ లో ఒక ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు టీం లీడర్ గాను ఇద్దరు ప్రాథమిక పాఠశాల టీచర్స్ సభ్యులుగాను ఉంటారు మీరందర్నీ కోఆర్డినేట్ చేయడానికి జిల్లా స్థాయిలో నలుగురు సభ్యులతోని ఖీూచీ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగినది. క్షేత్రస్థాయిలో ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షక టీములు పంపే రిపోర్టులను మరియు రోజువారి జరిగే విద్యా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఎల్ అండ్ సెల్ లోగోని కలిగిన టీచర్లను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ జే సదానందం గారు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డిఎస్ఓ మరియు సైన్స్ మ్యూజియం సభ్యులు వెంకటేశ్వర్లు, ఆదిత్య కుమార్, నవీన్ కుమార్, శ్యామ్లాల్, ప్రవీణ్, శ్రావణ్, సేవియా తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా మాదిగ మహిళా కమిటీ ఎన్నిక....





శేరిలింగంపల్లి లోకల్ గైడ్ : మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగ మహిళా సమైక్య సమావేశం జరిగింది. ఎంఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ మహిళా కోర్ కమిటీ చైర్మన్ చౌటపల్లి విజయ, ఎంఎంఎం జాతీయ అధ్యక్షురాలు జెపి లతా మాదిగ, ఎంఎంఎం రాష్ట్ర అధ్యక్షురాలు రజియా హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నూతన మహిళా కమిటీని ఏకగ్రీవంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గా ఎం. వరలక్ష్మి, శేరిలింగంపల్లి మండల అధ్యక్షురాలు గా బాబితా, కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు గా కళ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...

## కెసిఆర్ పై అనుచిత వ్యాకలను ఖండిస్తున్నాం....

షాద్ నగర్ ఎమ్మెల్యే పై మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు...




**మాదాపూర్ లోకల్ గైడ్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని మాదాపూర్ ఎస్ ఎచ్ ఓ కే వీ సుబ్బారావు కు మాదాపూర్ డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మాదాపూర్ డివిజన్కు చెందిన ఉద్యమ నాయకులు సహదేవ్, కృష్ణ మాదిగ, లక్ష్మణ్, శ్రీనివాస్, అభినంద్, నరేంద్ర, నీలేష్, అఖిల్, చందూ తదితరులు పోలీసులను కలిసి ఫిర్యాదు అందజేశారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# 100 రోజుల్లో ఆమలు చేస్తాం అని 1000 రోజులు దాటినా రూపం దాల్చాని 6 గ్యారంటీలు

1000 రోజల పాలనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

1000 రెట్లు వెనక్కు

మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్....వెల్లడి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్08 (లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సబ్బండ వర్గాలు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే సహించ లేని రేవంత్ సర్కార్ అక్రమ నిర్బంధాలు, అరెస్టులకు పాల్పడుతున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో 420 హామీలను నిరసిస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్,మహిళా ఎమ్మెల్యేలపై దాడికి నిరసనగా రాస్తారోకో, దిష్టిబొమ్మ దానం చేశారు 1000 రోజల పాలనలో రేవంత్ సర్కార్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని 1000 రెట్లు కిందకు దించారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజులో ఆమలు చేస్తాం అని 1000 రోజులు దాటినా రూపం దాల్చాని 6 గ్యారంటీలు 420 హామీలు. 6 గ్యారంటీలు 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుంటే ప్రజల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ పోరుబాటకు బయలుదేరింది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు 2 తేదీ నుంచి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ నిరసన తెలుపుతున్నాం. విద్యార్థులు నుంచి మొదలు వృద్ధుల వరకు రేవంత్ రెడ్డి పాలనను అసహ్యించుకుంటున్నారు.విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, యువత ఉద్యోగలు, కార్మికులకు ఉపాధి అవకాశాలలో, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ లను ఇవ్వడం లో రేవంత్ సర్కార్ విఫలమైంది. స్వాతంత్య్ర దేశంలో కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఘాయిత్యాలకు అంతులేకుండా పోతుంది.నిన్న సాక్షాతూ అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేలు మాజీ హోం మంత్రి సబితక్క సునితక్క పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులు వ్యవహరించిన తీరు సమాజానికి సిగ్గు చేటు. నిన్న అసెంబ్లీలో సీనియర్ నాయకులు కడియం శ్రీహరి ఉపన్యాసం హాస్యాస్పదంగా ఉంది. కెసిఆర్ దళితులు పట్టించుకోలేదు అంటా అయ్యా శ్రీహరి మీరు ఓడిపోయి మూలన కుర్చుంటే గల్లీ లో ఉన్న మిమ్మల్ని ఢిల్లీలో కుర్చోబెట్టింది కెసిఆర్. దళిత నాయకులైన మిమ్మల్ని ఉప ముఖ్యమంత్రిని చేసింది కెసిఆర్ కాదా. సాటి దళితుడని చూడకుండా లేని పోని అభాండాలు వేసి రాజన్నను కించపరిచే తన డిప్యూటీ సీఎం పదవి ఎసరు పెట్టిన కన్నింగ్ కడియం. ఆనాడు మీ గురువు చంద్రబాబు దగ్గర మీరు మొకరిల్లీ దళిత ఉద్యమాన్ని నీరు గార్చింది మీరు కాదా. దళితుల ప్రేమతో కెసిఆర్ దళిత బంధు ఇచ్చిండు .కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉన్న 12 లక్షల దళిత బంధు పై నిన్న అసెంబ్లీలో మీరు ప్రస్తావిస్తారు అనుకుంటే దళితులను ధనవంతులు చేసిన కేసిఆర్ ని విమర్శించారు.

# ఏపీలో వర్ష సూచన.. పలు జిల్లాల్లో పిడుగులు



ఏపీలో పలు జిల్లాలకు వర్ష సూచన జారీ అయింది. తెలంగాణ నుంచి రాయలసీమ, తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతుండగా.. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న కోస్తాంధ్రపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీని ప్రభావంతో బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్లో మరోసారి వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. తెలంగాణ నుంచి రాయలసీమ, తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని తెలిపింది. దీనికి తోడు పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న కోస్తాంధ్రపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉన్నట్లు పేర్కొంది. ఈ వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలు జిల్లాల్లో పిడుగులతో వర్షాలు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్లూరి సీతారామరాజు, పోలవరం, అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆకస్మిక వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా పిడుగులు పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఆకస్మికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రయాణికులు కూడా జాగ్రత్తగా ఉండాలని కోరారు. మంగళవారం పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం మరోవైపు మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో అత్యధికంగా 52.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఏలూరు జిల్లా పెరికగూడెంలో 31.3 మిల్లీమీటర్లు, పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడులో 27.6 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు, గుంటూరు జిల్లా పంద్రపాడులో 24 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైనట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

# స్పీకర్ ను అవమానించిన మాట్లాడినతాతా మధును బర్తరఫ్ చేయాలి.

వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ధ ర్నా..



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 8:** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం రాత్రి అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని కించపరిచేలా మాట్లాడటం తాతా మధు అహంకారానికి పరాకాష్ట అని, దళితులను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ధ్వజమెత్తారు. తాతా మధును తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేసి, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ వారు చేశారు. స్పీకర్పై ఇష్టానుసారంగా మాట్లాడే హక్కు ఎవరికీ లేదని, అధికార అహంకారంతో నోరు పారేసుకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.తాతా మధు వ్యాఖ్యలను సమర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు దళిత సమాజానికి, సభ్య సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి హాజరుకాని ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్పై కూడా శాసనసభ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. తాతా మధుపై చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి బీఆర్ఎస్కు ప్రజాక్షేత్రంలో తగిన సమాధానం చెబుతామని కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు . ఎమ్మెల్యే మేఘారెడ్డి ,జుల్లా అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశాల మెరకు ధర్నా చేసిన్నట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పారు. ఈకాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, జర్నల్ సెక్రెటరీ, అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్. వనపర్తి పట్టణ అధ్యక్షులు కదిరి రాములు, మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పర్యటన వేళ తుపాకీ కలకలం. అధికారినంటూ ఎంట్రీకి యత్నం.. ఇద్దరు అరెస్ట్



ముంబై: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముంబై పర్యటనకు ముందు బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ (దీఖజ)లో భద్రతా కలకలం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ పాల్గొననున్న కార్యక్రమం జరిగే ప్రాంతంలో ఇద్దరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరు తాను ప్రధానమంత్రి కార్యాలయం (ూవీూ) అధికారినని చెప్పుకున్నట్లు సమాచారం. వారి వద్ద నకిలీ ూవీూ గుర్తింపు కార్డు, తుపాకీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ముంబై: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముంబై పర్యటనకు ముందు బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ (దీఖజ)లో భద్రతా కలకలం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ పాల్గొననున్న కార్యక్రమం జరిగే ప్రాంతంలో ఇద్దరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరు తాను ప్రధానమంత్రి కార్యాలయం (ూవీూ) అధికారినని చెప్పుకున్నట్లు సమాచారం. అతని వద్ద నకిలీ ూవీూ గుర్తింపు కార్డు, తుపాకీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అధికారిక వివరాల ప్రకారం, ముంబైలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ (చీవీూజజ) ప్రాంగణంలో ఈ ఇద్దరిని గుర్తించారు. నకిలీ గుర్తింపు కార్డుతో ఉన్న వ్యక్తిని 24 ఏళ్ల రోహన్ పరేఖ్గా గుర్తించారు. అతనితో పాటు ఉన్న అంగరక్షకుడి వద్ద తుపాకీ ఉన్నట్లు పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. భద్రతా సిబ్బంది తనిఖీల్లో గుర్తింపు కార్డు అనుమానాస్పదంగా కనిపించడంతో పరిశీలించగా అది నకిలీదని తేలింది. నకిలీ ూవీూ గుర్తింపు కార్డును ఎలా సంపాదించాడు? తాను ూవీూ అధికారినని ఎందుకు చెప్పుకున్నాడు? తుపాకీతో ఉన్న బాడీగార్డుతో కలిసి ప్రధాని కార్యక్రమం జరిగే ప్రదేశంలోకి ఎందుకు రావడానికి ప్రయత్నించారు? అనే అంశాలపై ముంబై క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేస్తోంది. అయితే, ప్రస్తుతానికి ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకునే ఉద్దేశంతో వారు అక్కడికి వచ్చినట్లు ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ సెప్టెంబర్ 8న సాయంత్రం 5:45 గంటల సమయంలో ముంబైలో గ్లోబల్ ఫిన్టెక్ ఫెస్ట్ (+ఖీఖీ) 2026ను ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 8 నుంచి 11 వరకు జరిగే ఈ ఏడో ఎడిషన్లో ఫైనాన్స్ భవిష్యత్తు, ఏజెంటిక్ ూ×, టోకెనైజేషన్, క్వాంటమ్ టెక్నాలజీ, డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సమ్మిళితంపై చర్చలు జరగనున్నాయి. అంతకుముందు ప్రధాని గుజరాత్లోని వడోదరలో రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, జాతికి అంకిత కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇందులో రూ.20,700 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన వెస్ట్రన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లోని 326 రూట్ కిలోమీటర్ల మూడు కీలక విభాగాలు ఉన్నాయి.ప్రధాని ముంబై పర్యటనకు ముందు నకిలీ ూవీూ గుర్తింపు కార్డు, తుపాకీతో ఇద్దరు వ్యక్తులు పట్టుబడటం భద్రతా వ్యవస్థను అప్రమత్తం చేసింది. ఈ ఘటన వెనుక అసలు ఉద్దేశం ఏంటన్నది క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తులో తేలాల్సి ఉంది.